AKANDA BHOOMI RNI : APTEL/2022/84042

# అఖండ భూమి

ఎడిటర్ : యం. ఈశ్వరయ్య — సంచలన దినపత్రిక

సంపుటి : 03 సంచిక : 217 ఛీఫ్ ఎడిటర్ : ఈశ్వరయ్య పేజిలు : 08, బుధవారం 17-09-2025 సెల్ : 9440912389, 9490315559 వెల రూ. 2 రూ/

Published From kurnool : Circulated at Srikakulam,VishakaPatanam,Vijayanagaram, East Godavari, West Godavari, Krishna, Guntur, Prakasam, Nellore, Chittoor, Kurnool,




వీల్ చైర్‌లోనే పార్లమెంటుకు వెళ్తా..



రైతుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం..

## నెతన్యాహూ జాగ్రత్త.. అది మా మిత్ర దేశం: ట్రంప్ వార్నింగ్

ఇజ్రాయెల్ ఆచితూచి వ్యవహరించాలి

ఖతార్ ఎమిర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్-థానీని అద్భుతమైన వ్యక్తి



గత వారం గాజాలో కాల్పుల విరమణ కోసం అమెరికా చేసిన ప్రతిపాదనలపై చర్చించేందుకు దోహా లో సమావేశమైన హమాస్ నేతలపై 'సమ్మిట్ ఆఫ్ ఫైర్' పేరుతో ఇజ్రాయెల్ విరుచుకుపడిన విషయం తెలిసిందే.దీనిపై తాజాగా అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ స్పందించారు. ఖతార్ తమకు చాలా మిగతా 2లో

## మన హక్కులు కాపాడుకోవాల్సిందే. పోరాడండి.. లేదంటే చనిపోతారు.

బ్రిటన్‌లో భారీ స్థాయిలో యాంటీ ఇమిగ్రేషన్ ర్యాలీ జరిగింది. లక్షల మంది పైగా ప్రజలు రోడ్లపైకి వచ్చి ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు.



లండన్: బ్రిటన్‌లో భారీ స్థాయిలో యాంటీ ఇమిగ్రేషన్ ర్యాలీ జరిగింది. లక్షల మంది పైగా ప్రజలు రోడ్లపైకి వచ్చి ఈ ప్రదర్శనలో పాల్గొన్నారు. మిగతా 2లో

## వైద్య రంగంపై కూటమి సర్కార్ నిర్లక్ష్యం

### ఏడాదిన్నర కాలంలో 15 గుండె మార్పిడులు

విద్య, వైద్యానికి మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారని వైఎస్సార్‌సీపీ నేత, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు.

పేద విద్యార్థులకు మేలు చేసేందుకే వైఎస్ జగన్ 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు తీసుకువచ్చారన్నారు

వాటిని ప్రైవేటీకరించాలని కూటమి ప్రభుత్వం చూస్తోందని మండిపడ్డారు.



విద్య, వైద్యానికి మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రత్యేక ప్రాధాన్యత ఇచ్చారని మిగతా 2లో

## ఏనుగుల సంచారం పట్ల అప్రమంతంగా ఉండాలి

### 'వాటి కదలికలను నిశితంగా గమనించండి'

ప్రజలను రక్షించే క్రమంలో ఏనుగు దాడి చేయడంతో గాయపడిన అటవీశాఖ ఉద్యోగులకు తక్షణం తగు వైద్య సాయం అందించాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ అటవీశాఖ ఉన్నతాధికారులను అదేశించారు.

ఏనుగు దాడిలో తీవ్రంగా గాయపడిన ఎఫ్ఎస్ఓ సుకుమార్, ఏనుగుల ట్రాకర్ హరిబాబులకు మెరుగైన చికిత్స అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు.



ప్రజలను రక్షించే క్రమంలో ఏనుగు దాడి చేయడంతో గాయపడిన అటవీశాఖ ఉద్యోగులకు మిగతా 2లో

## కాంగ్రెస్ పార్టీ పాకిస్థాన్ కు వంతపాడింది



- కాంగ్రెస్ పార్టీపై తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డ ప్రధాని మోదీ
- జాతీయ ప్రయోజనాలను పణంగా పెట్టి పాకిస్థాన్‌కు మద్దతిచ్చిందన్న ప్రధాని
- ఉగ్రవాదంపై పోరాటాన్ని కాంగ్రెస్ బలహీనపరిచిందని ఆరోపణ

కాంగ్రెస్ పార్టీపై ప్రధానమంత్రి నరేంద్ర మోదీ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. మిగతా 2లో

## వందే భారత్ రైలు' బండి' జిల్లాలో నిలిచింది.

మంచిర్యాలలో "వందే భారత్" రైలును ప్రారంభించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ మంచిర్యాల నుండి "వందే భారత్" హోల్టింగ్ సౌకర్యం అందుబాటులోకి వచ్చిన సందర్భంగా మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా వచ్చారు.

ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు రాష్ట్ర మంత్రి జి.వివేక్, స్థానిక ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్సీ అంజిరెడ్డి పాల్గొని.. జెండా ఊపి వందే భారత్ రైలును ప్రారంభించారు.



మంచిర్యాల నుండి "వందే భారత్" హోల్టింగ్ సౌకర్యం అందుబాటులోకి వచ్చిన సందర్భంగా మంచిర్యాల రైల్వే స్టేషన్‌లో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కేంద్ర మంత్రి బండి సంజయ్ ముఖ్య అతిథిగా వచ్చారు.ఈ కార్యక్రమంలో ఆయనతోపాటు రాష్ట్ర మంత్రి జి.వివేక్, స్థానిక ఎంపీ వంశీకృష్ణ, ఎమ్మెల్సీ అంజిరెడ్డి పాల్గొని.. మిగతా 2లో

## బకాయిల విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉంది

### కాలేజీలు బంద్.. సీఎం రేవంత్ రియాక్షన్

### విధ్యార్థుల భవిష్యత్ దృష్ట్యా కాలేజీలు సమ్మె విరమించాలి

### తెరపైకి కేసీఆర్ విజిలెన్స్ కమిషన్ రిపోర్ట్

### ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీల తనిఖీలు తూతూమంత్రంగానే జరుగుతున్నాయి

ప్రభుత్వం ఫీజు రియంబర్స్‌మెంట్ నగదు చెల్లించకపోవడంతో.. ఇంజినీరింగ్, ఫార్మసీ కాలేజీల యాజమాన్యంబంద్‌కు పిలుపునిచ్చాయి.ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సమావేశం ఏర్పాటు చేశారు.

ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతోపాటు ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.

కాలేజ్ ఫెడరేషన్ ప్రతినిధులతో మంత్రులు భట్టి, శ్రీధర్ బాబులు చర్చలు జరిపారు

ఈ చర్చలకు సంబంధించిన వివరాలను ఈ సందర్భంగా సీఎం దృష్టికి వారు తీసుకు వెళ్లారు.

దాదాపు రూ. 8 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం విడుదల చేయాల్సి ఉందన్నారు.

తక్షణమే ఈ బకాయి నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు.

అలా కాకుంటే.. విద్యా రంగం తీవ్రంగా దెబ్బ తింటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారు

కళాశాలల నిర్వహణ క్లిష్టంగా మారిందని ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు.



ప్రభుత్వం ఫీజు రియంబర్స్‌మెంట్ నగదు చెల్లించక పోవడంతో.. ఇంజినీరింగ్, ఫార్మసీ కాలేజీల యాజమాన్యం బంద్‌కు పిలుపునిచ్చాయి .ఈ నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సమావేశానికి డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబుతోపాటు ఇతర ఉన్నతాధికారులు హాజరయ్యారు.మరోవైపు.. కాలేజీ ఫెడరేషన్ ప్రతినిధులతో మంత్రులు భట్టి, శ్రీధర్ బాబులు చర్చలు జరిపారు. మిగతా 2లో

## హైదరాబాద్‌లో చాలా ప్రాంతాల్లో నాలాలు కబ్జా అయ్యాయి



- మాసబ్‌ట్యాంక్ మంగర్ బస్తీ నాలాలో భారీ వర్షానికి వచ్చిన వరద నీటిలో మామ అల్లుళ్లు రాము, అర్జున్ అనే ఇద్దరు వ్యక్తులు గల్లంతయ్యారు. ఆదివారం రాత్రి 8 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది.
- మంగర్ బస్తీలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ హైదరాబాద్ కలెక్టర్ హరిచందన పర్యటించారు
- అఫ్జల్ సాగర్‌లో రాత్రి మంచం తీసుకురావడానికి వెళ్లి ప్రమాదంలో చిక్కుకొని ఇద్దరు వ్యక్తులు గల్లంతు అయ్యారని చెప్పుకొచ్చారు.

మాసబ్‌ట్యాంక్ మంగర్ బస్తీ నాలాలో భారీ వర్షానికి వచ్చిన వరద నీటిలో మామ అల్లుళ్లు రాము, అర్జున్ అనే ఇద్దరు వ్యక్తులు మిగతా 2లో

## జగన్ కోరికకు అనుగుణంగా ఇక్కడ విధివిధానాలు లేవు




- ఏపీ అసెంబ్లీ సమావేశాల సందర్భంగా జగన్‌పై కీలక వ్యాఖ్యలు చేసిన డిప్యూటీ స్పీకర్ రఘురామ
- జగన్‌కు ప్రతిపక్ష హోదా కల్పించడానికి అవసరమైన నిబంధనలు లేవన్న రఘురామ
- జగన్ ఇప్పటివరకు కేవలం 37 రోజులు మాత్రమే సభకు హాజరుకాలేదన్న రఘురామ

## యూరియా వాడకం తగ్గించే రైతులకు ప్రోత్సాహకాలు

### డబుల్ ఇంజిన్ సర్కార్.. డబుల్ డిజిట్ గ్రోత్.. ఇదే లక్ష్యం

### అనేక సంస్కరణలు తెచ్చాం

### ఆదాయం.. సంపద సృష్టిద్దాం

ఏపీ బ్రాండ్‌ను తిరిగి తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు.

సూపర్ హామీలు ఇచ్చి సూపర్ 12 అమలు చేశామని గుర్తు చేశారు.

ఏపీ సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు.

వచ్చే ఏడాది నుంచి యూరియా వాడకం తగ్గించే రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు.

తగ్గించే ప్రతి కట్టకు రూ.800 నేరుగా రైతుకు అందిస్తామని చెప్పారు.

రైతు నష్టపోకూడదు, ప్రజారోగ్యం బాగుండాలని పేర్కొన్నారు

అభివృద్ధి సంక్షేమ పథకాలకు సమ ప్రాధాన్యం ఇచ్చి అన్ని పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నట్టు మంత్రి సత్య ప్రసాద్ స్పష్టం చేశారు

జిల్లాల్లో కలెక్టర్లు ప్రభుత్వానికి ప్రతినిధులని ప్రజలకు సంబంధించిన అన్ని సమస్యలను పబ్లిక్ గ్రీవియెన్స్ రిడ్రస్సల్ సిస్టం ద్వారా సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

కొత్త విషయాలను సరి కొత్తగా ఆలోచించే ఎనర్జీ జీల్ ఉన్న సీఎం నారా చంద్రబాబు నాయుడు ఆలోచనలకు అనుగుణంగా జిల్లా కలెక్టర్లు క్షేత్ర స్థాయిలో పనిచేస్తూ ప్రభుత్వానికి మంచి పేరు తీసుకురావాలి

అమరావతి: ఏపీ సీఎం చంద్రబాబు కీలక ప్రకటన చేశారు. వచ్చే ఏడాది నుంచి యూరియా వాడకం తగ్గించే రైతులకు ప్రోత్సాహకాలు అందిస్తామన్నారు. తగ్గించే ప్రతి కట్టకు రూ.800 నేరుగా రైతుకు మిగతా 2లో



## చరిత్ర చెరిపేస్తే చెరగదు



- ఐదు మెడికల్ కాలేజీలపై మాజీ మంత్రి విడదల రజని ట్వీట్
- రెండు సంవత్సరాల క్రితం కాలేజీలు ప్రారంభమయ్యాయని వెల్లడి
- ఇది జగన్ తీసుకున్న చారిత్రక నిర్ణయమన్న మాజీ మంత్రి
- వైసీపీ హయాంలో రాష్ట్రంలో ప్రారంభించిన ఐదు ప్రభుత్వ మెడికల్ కాలేజీల అంశంపై మాజీ మంత్రి విడదల రజని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. మిగతా 2లో

అఖండ భూమి

బుధవారం 17-09-2025

## నెతన్యాహూ జాగ్రత్త.. అది మా మిత్ర దేశం: ట్రంప్ వార్నింగ్

ముఖ్యమైన మిత్ర దేశమని.. దానిపై ఏదైనా నిర్ణయం తీసుకోవాలనుకున్నప్పుడు ఇజ్రాయెల్ ఆచితూచి వ్యవహరించాలని ఆ దేశ ప్రధాని నెతన్యాహును హెచ్చరించారు. ఖతార్ ఎమిర్ షేక్ తమీమ్ బిన్ హమద్ అల్-థానీని అద్భుతమైన వ్యక్తిగా ట్రంప్ అభివర్ణించారు. ఇజ్రాయెల్ హమాస్‌పై ఎటువంటి చర్యలు తీసుకున్నప్పటికీ ఖతార్ జోలికి మాత్రం వెళ్లొద్దని అన్నారు.కాల్పుల విరమణకు సంబంధించి యూఎస్ ప్రతిపాదన మేరకు ఇటీవల దోహాలో ఖతార్ అధికారులు, హమాస్ నేతలు భేటీ అయ్యారు. వీరి మధ్య చర్చలు జరుగుతుండగానే ఇజ్రాయెల్ వైమానిక దాడులకు పాల్పడింది. ఈ దాడుల్లో వారెవరూ ప్రాణాలు కోల్పోలేదు. అయితే, ఈ దాడులను ఖతార్ తీవ్రంగా పరిగణించింది. మధ్యవర్తిత్వ సూత్రంపై జరిగిన దాడిగా అభివర్ణించింది. కాగా భారత్‌తో సహా పలు దేశాలు ఈ దాడులను ఖండించాయి. మరోవైపు-అమెరికా విదేశాంగ మంత్రి మార్కో రూబియో ఆదివారం ఇజ్రాయెల్‌కు చేరుకున్నారు. గాజా సమస్యకు పరిష్కారం ఏమిటనేది ఇజ్రాయెల్ అధికారుల్ని అడిగేందుకు ఆయన అక్కడికి వెళ్లినట్లు సమాచారం.మాత్రం తాము చేసిన దాడులను సమర్థించుకున్నారు. అక్టోబర్ 7న ఇజ్రాయెల్‌పై హమాస్ చేసిన దాడులను.. అమెరికా లో జరిగిన 9/11 దాడులతో పోల్చారు. ఆయన ఓ వీడియోలో మాట్లాడారు. హమాస్‌తో యుద్ధానికి దారితీసిన అక్టోబరు 7 నాటి దాడులను ఆయన ప్రస్తావించారు. వీటిని అమెరికాలో జరిగిన 9/11 దాడులతో పోల్చుతూ.. నాడు యూఎస్ ఎలా స్పందించిందో ప్రస్తుతం తాము అలాగే చేశామన్నారు. దాడులకు కారణమైన ఉగ్రవాదులు ఏ దేశంలో ఉన్నా వెంటాడి హతమారుస్తామని నాడు అమెరికా ఏ విధంగా చెప్పిందో.. ప్రస్తుతం తాము కూడా అదే చేశామని అన్నారు.

## మన హక్కులు కాపాడుకోవాల్సిందే. పోరాడండి.. లేదంటే చనిపోతారు.

ఈ నేపథ్యంలో టెస్లా సీఈవో, ప్రపంచ బిలియనీర్ ఎలాన్ మస్క్ సంచలన వ్యాఖ్యలు చేశారు. వలసలతో బ్రిటన్ నాశనం అవుతోంది అంటూ కామెంట్స్ చేశారు. దీంతో, ఆయన వ్యాఖ్యలపై చర్చ మొదలైంది.బ్రిటన్‌లో యాంటీ ఇమిగ్రేషన్ ర్యాలీ ఎలాన్ మస్క్ స్పందించారు. ఈ సందర్భంగా వీడియోలో మాట్లాడుతూ.. 'భారీగా, అనియంత్రితంగా వస్తున్న వలసలతో బ్రిటన్ నాశనమవుతోంది. వలసల కారణంగా హింస పెరిగిపోతోంది. ఇది ఇలాగే కొనసాగితే హింస ప్రజలందరి వద్దకు వస్తుంది. ఇ?ప్పటికైనా ప్రతిఘటించాల్సిందే.. పోరాడాల్సిందే. మన హక్కులు కాపాడుకోవాల్సిందే. పోరాడండి.. లేదంటే చనిపోతారు.. అని వారికి మద్దతు ఇచ్చారు. చివరగా.. బ్రిటన్‌లో ప్రభుత్వ మార్పు జరగాలని నేను అనుకుంటున్నాను' అని కామెంట్స్ చేశారు.ఇదిలా ఉండగా.. సెంట్రల్ లండన్‌లో జరిగిన ఈ ర్యాలీ యూకే చరిత్రలోనే అతి పెద్దది. ఈ సందర్భంగా ప్రజలందరూ..'మా దేశాన్ని మాకు తిరిగి ఇవ్వండి, పడవలను ఆపండి వంటి ప్లకార్డులతో ర్యాలీ నిర్వహించారు. ఇక, ఈ ర్యాలీలో తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఫార్-రైట్ కార్యకర్త టామీ రాబిన్‌సన్ నిర్వహించిన 'యునైట్ ది కింగ్‌డమ్' ర్యాలీ హింసాత్మకంగా మారింది. వలస విధానాలకు వ్యతిరేకంగా చేపట్టిన ఈ ప్రదర్శనలో నిరసనకారులు పోలీసులతో ఘర్షణకు దిగారు. ఈ ఘటనల్లో 26 మంది పోలీసు అధికారులు గాయపడగా, 25 మందిని అరెస్ట్ చేశారు.మెట్రోపాలిటన్ పోలీసులు వెల్లడించిన వివరాల ప్రకారం.. ఈ ర్యాలీకి ఊహించిన దానికంటే చాలా ఎక్కువ సంఖ్యలో, సుమారు 1,10,000 నుంచి 1,50,000 మంది ప్రజలు హాజరయ్యారు. ప్రదర్శన చివరి దశలో కొంతమంది నిరసనకారులు అదుపుతప్పి పోలీసులపై బాటిళ్లు విసిరి దాడులకు పాల్పడ్డారు. ప్రత్యర్థి వర్గాల నిరసనకారులను వేరుచేయడానికి ఏర్పాటు చేసిన బారికేడ్లను ఛేదించడానికి ప్రయత్నించారు. ఈ దాడుల్లో నలుగురు అధికారులు తీవ్రంగా గాయపడ్డారు. ఈ క్రమంలో వారిని అడ్డుకున్నట్టు పోలీసులు తెలిపారు. ఇదే సమయంలో 'స్టాండ్ అప్ టు రేసిజం' సంస్థ ఆధ్వర్యంలో సుమారు 5,000 మందితో వలసదారులకు మద్దతుగా మరో ప్రదర్శన కూడా జరిగింది.

## హైదరాబాద్‌లో చాలా ప్రాంతాల్లో నాలాలు కబ్జా అయ్యాయి

గల్లంతయ్యారు. రాత్రి 8 గంటల సమయంలో ఈ ఘటన జరిగింది. అయితే, మంగర్ బస్తీలో హైడ్రా కమిషనర్ రంగనాథ్ హైదరాబాద్ కలెక్టర్ హరిచందన పర్యటించారు. ఇద్దరు వ్యక్తులు గల్లంతవడంపై అధికారుల నుంచి రంగనాథ్, కలెక్టర్ హరిచందన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా రంగనాథ్ మీడియాతో మాట్లాడారు.

అక్రమ నిర్మాణంతో ఘటన..

హైదరాబాద్‌లో చాలా ప్రాంతాల్లో నాలాలు కబ్జా అయ్యాయని హైడ్రా కమిషనర్ రంగనాథ్ తెలిపారు. అఫ్జల్ సాగర్‌లో రాత్రి మంచం తీసుకురావడానికి వెళ్లి ప్రమాదంలో చిక్కుకొని ఇద్దరు వ్యక్తులు గల్లంతు అయ్యారని చెప్పుకొచ్చారు. నాలాపై ఒక అక్రమ నిర్మాణం నీటి ప్రవాహానికి అడ్డు పడిందని వెల్లడించారు. ఈ బస్తీలో కొన్ని ఇళ్లను తొలగించి చర్యలు తీసుకోవాలనే నిర్ణయానికి తాము వచ్చామని పేర్కొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పాకిస్థాన్ కు వంతపాడింది

దేశ భద్రతను పణంగా పెట్టి, జాతీయ ప్రయోజనాలను దెబ్బతీసి కాంగ్రెస్ పార్టీ పాకిస్థాన్‌కు కొమ్ముకాసిందని ఆయన సంచలన ఆరోపణలు చేశారు. ఆదివారం అసోంలోని దర్రాంగ్‌లో జరిగిన ఓ బహిరంగ సభలో ప్రధాని మాట్లాడుతూ కాంగ్రెస్ విధానాలపై నిప్పులు చెరిగారు.ఉగ్రవాదంపై పోరాటాన్ని కాంగ్రెస్ బలహీనపరిచిందని మోదీ ఆరోపించారు. "కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఉగ్రవాదం పెట్రేగిపోయింది. ఆపరేషన్ సిందూర్‌ను ప్రస్తావిస్తూ, మన సైన్యం స్థైర్యాన్ని దెబ్బతీసేలా పాకిస్థాన్ వాదనలకు కాంగ్రెస్ వంత పాడింది. మన సైన్యానికి అండగా నిలవాల్సింది పోయి, పాక్ సైన్యానికి మద్దతుగా నిలిచింది" అని ప్రధాని ధ్వజమెత్తారు. ఉగ్రవాదులకు ఆశ్రయం కల్పించేవారి గొంతును కాంగ్రెస్ బలోపేతం చేస్తుందని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆయన హెచ్చరించారు.అసోంలోని మరో ప్రాంతమైన గోలాఘాట్‌లో జరిగిన సభలో చొరబాట్ల అంశాన్ని మోదీ ప్రస్తావించారు. .

## చరిత్ర చెరిపేస్తే చెరగదు

వైసీపీ హయాంలో రాష్ట్రంలో ప్రారంభించిన ఐదు ప్రభుత్వ మెడికల్ కాలేజీల అంశంపై మాజీ మంత్రి విడదల రజని ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. "చరిత్ర చెరిపేస్తే చెరగదు" అంటూ ఆమె ఎక్స్ వేదికగా ఒక పోస్ట్ చేశారు. వైసీపీ ప్రభుత్వంలో తీసుకున్న కీలక నిర్ణయాలను, సాధించిన ప్రగతిని ప్రజల ముందు ఉంచే ప్రయత్నం చేశారు.సరిగ్గా రెండేళ్ల క్రితం, అంటే 2023 సెప్టెంబర్ 15న, వైసీపీ ప్రభుత్వ హయాంలో ఒకేసారి ఐదు ప్రభుత్వ వైద్య కళాశాలలను చారిత్రాత్మక రీతిలో ప్రారంభించుకున్నామని తెలిపారు. విజయనగరం, రాజమండ్రి, ఏలూరు, మచిలీపట్నం, నంద్యాల పట్టణాల్లో ఈ కళాశాలలు ప్రారంభమైనట్లు తన పోస్టులో పేర్కొన్నారు.ఈ మెడికల్ కాలేజీల ఏర్పాటును కేవలం విద్యా సంస్థల ప్రారంభోత్సవంగా చూడకూడదని విడదల రజని అభిప్రాయపడ్డారు. ''ఇవి కేవలం కాలేజీలు కావు.... రాష్ట్ర ప్రజల ఆరోగ్య భవిష్యత్తు కోసం వైఎస్ జగన్ తీసుకున్న చారిత్రక నిర్ణయం.. ఇది వైసీపీ ముద్ర" అని ఆమె తన పోస్టులో స్పష్టం చేశారు. ఈ కళాశాలల ఏర్పాటు వెనుక జగన్ దార్శనికత ఉందని ఆమె కొనియాడారు.%ఇ 'చరిత్ర చెరిపేస్తే చెరగదు' అంటూ మెడికల్ కాలేజీల ప్రారంభాలపై మాజీ మంత్రి విడదల రజిని ట్వీట్ చేశారు. "సరిగ్గా రెండు సంవత్సరాల క్రితం (15 సెప్టెంబర్ 2023) వైఎస్సార్‌సీపీ హయాంలో విజయ నగరం, రాజమండ్రి , ఏలూరు, మచిలీపట్నం, నంద్యాలలో 5 ప్రభుత్వ మెడికల్ కళాశాలలు ప్రారంభమైన మహత్తర ఘట్టం. ఇవి కేవలం కాలేజీలు కాదు.. ప్రజల ఆరోగ్య భవిష్యత్తు కోసం మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చారిత్రక నిర్ణయం, వైఎస్సార్‌సీపీ ముద్ర" అంటూ విడదల రజిని పోస్ట్ చేశారు.

## జగన్ కోరికకు అనుగుణంగా ఇక్కడ విధివిధానాలు లేవు

ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి, వైకాపా అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డిపై డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణరాజు తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అసెంబ్లీ సమావేశాల సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ, "జగన్ కోరికల మేరకు అసెంబ్లీలో విధివిధానాలు రూపొందించలేము" అని స్పష్టం చేశారు.ప్రతిపక్ష హోదా కోరుతున్న జగన్ ఆ కోరికపై పదే పదే పట్టుబడుతున్నారని, అయితే ప్రస్తుత పరిస్థితుల్లో ఆ హోదా కల్పించడానికి అవసరమైన నిబంధనలు లేవని ఆయన తేల్చి చెప్పారు. "నియమాలు ఉల్లంఘించలేము. వ్యవస్థగా బాధ్యతాయుతంగా వ్యవహరిస్తాం" అని రఘురామకృష్ణరాజు అన్నారు.అసెంబ్లీకి గైర్హాజరు అంశాన్ని ప్రస్తావిస్తూ, "ఒక ఎమ్మెల్యే వరుసగా 60 రోజులు అసెంబ్లీకి రాకపోతే మాత్రమే అనర్హతపై చర్యలు తీసుకోవచ్చని రాజ్యాంగం చెబుతోంది.

## వీల్ చైర్‌లోనే పార్లమెంటుకు వెళ్తా..

బెంగళూరు: రాజకీయాలనుంచి రిటైర్డు అయ్యేది లేదని, ప్రస్తుతం 93ఏళ్లు అని ఆరోగ్య సమస్యలు ఉన్నాయని అయినా వీల్ చైర్‌లోనే పార్లమెంటుకు వెళ్తానని మాజీ ప్రధాని దేవెగౌడ అన్నారు. హాసన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. చెన్నై - బెంగళూరు నేషనల్ ఎక్స్‌ప్రెస్ వే, బెంగళూరు - హైదరాబాద్ హైవేల ప్రాధాన్యత ప్రధానమంత్రికి వివరించానని, వచ్చే బడ్జెట్‌లో ఎక్కువ గ్రాంట్లు రానున్నాయన్నారు.కావేరి, కృష్ణా నదుల నీటి కేటాయింపులు, రోడ్ల విస్తరణ అవసరమన్నారు. అస్కర్ ఫెర్నాండెజ్ కాలంలో శిరాడిఘాట్ వద్ద సొరంగమార్గం నిర్మించాలని ప్రతిపాదనలు సూచించానని, అయితే ఇప్పటికీ సాధ్యం కాలేదన్నారు. వయసు పైబడినా రాజకీయ ప్రయోజనాలకోసం మాట్లాడనన్నారు. 65ఏళ్ల పాటు రాజకీయ జీవనంలో కొనసాగానని, రాష్ట్ర అభివృద్ధికి శక్తికి మించి పోరాటం చేశానన్నారు.

## రైతుల సమస్యలపై ప్రభుత్వాన్ని నిలదీస్తాం..

హైదరాబాద్: సంగారెడ్డి నియోజకవర్గం కొండాపూర్ మండలం గ్రామాల రైతులు మాజీ మంత్రి హరీశ్‌రావు కలిసి పలు సమస్యలను విన్నవించారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడుతూ రైతులు భూములు కోల్పోకుండా అలైన్‌మెంట్‌లో మార్పులు చేసే విధంగా తమ పక్షాన ప్రభుత్వాన్ని నిలదీస్తానని అన్నారు. రీజనల్ రింగ్ రోడ్డు (ట్రిపుల్ ఆర్) ప్రాజెక్టు అలైన్‌మెంట్ కాంగ్రెస్ ప్రభుత్వం ఇష్టారీతిగా మారుస్తూ పేద రైతుల పొట్ట కొడుతున్నారని హరీశ్‌రావు ఆరోపించారు అలైన్‌మెంట్ మార్పుతో పేద బడుగు బలహీనవర్గాలకు చెందిన రైతులే తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు.ఓఆర్ఆర్ నుండి ట్రిబుల్ ఆర్ వరకు 40 కి.మీ దూరం ఉండవలసి ఉండగా 23 కి.మీ దూరంలో ట్రిబుల్ ఆర్‌ను ప్రభుత్వం చేపట్టిందని, సొంత భూములకు మేలు కలిగేలా ముఖ్యమంత్రిఅలైన్‌మెంట్‌ను అడ్డగోలుగా మార్చడం దుర్మార్గపు చర్య అని ఆయన విమర్శించారు. ఇప్పటికైనా ప్రభుత్వం దిగివచ్చి రైతులకు న్యాయం చేయకపోతే బీఆర్ఎస్ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలతో ప్రభుత్వాన్ని నిలదీస్తామని ఆయన హెచ్చరించారు.

# బకాయిల విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉంది

అలాగే వారు తమ ముందు ఉంచిన డిమాండ్లను సైతం సీఎంకు వారు తెలియజేశారు. ఈ నేపథ్యంలో ఈ సమావేశానంతరం ఈ అంశంపై ప్రభుత్వం కీలక ప్రకటన చేసే అవకాశం ఉందని తెలుస్తోంది. ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలు చెల్లించాలని డిమాండ్ చేస్తూ ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య కార్యవర్గం ఇటీవల సమావేశమైంది. ఈ సమావేశం అనంతరం ఈ సమాఖ్య నేతలు మీడియాతో మాట్లాడుతూ.. దాదాపు రూ. 8 వేల కోట్లు ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను ప్రభుత్వం విడుదల చేయాల్సి ఉందన్నారు. తక్షణమే ఈ బకాయి నిధులు విడుదల చేయాలని ప్రభుత్వాన్ని వారు డిమాండ్ చేశారు. అలా కాకుంటే.. విద్యా రంగం తీవ్రంగా దెబ్బ తింటుందని వారు ఆవేదన వ్యక్తం చేశారుకళాశాలల నిర్వహణ క్లిష్టంగా మారిందని ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇక ఇదే అంశంపై.. ఇప్పటికే ఉన్నత విద్యా మండలి ఛైర్మన్‌ను కలిసి వారు మెమోరాండం సైతం అందజేశారు. కానీ తెలంగాణ ప్రభుత్వం స్పందించకపోవడంతో.. ఉన్నత విద్యా సంస్థల సమాఖ్య కాలేజీలు బంద్ చేయాలని నిర్ణయించాయి.అదీకాక.. కాలేజీలు ఇలా బంద్ చేయడం వల్ల విద్యార్థుల భవిష్యత్తు నాశనం అవుతుందంటూ ఇప్పటికే తల్లిదండ్రులు, మేధావులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. దీనిపై ప్రభుత్వం వెంటనే స్పందించి నిర్ణయం తీసుకోవాలని వారు కోరారు. అలాంటి వేళ.. సీఎం రేవంత్ రెడ్డి వారితో చర్చలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది.సీఎం రేవంత్ రెడ్డితో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క , మంత్రి శ్రీధర్ బాబు భేటీ అయ్యారు.ఫీజు రీయింబర్స్ మెంట్ బకాయిల అంశంపై వీరు చర్చించారు. ఫీజు బకాయిలు తక్షణం చెల్లించాలని డిమాండ్ చేస్తూ ప్రైవేట్ విద్యాసంస్థలు కాలేజీల బంద్ పాటిస్తున్నాయి. ఈ విషయంలో నిన్న కాలేజీల యాజమాన్యాలతో చర్చలు జరిపిన భట్టి విక్రమార్క, శీధర్ బాబు ఇవాళ సీఎంతో సమావేశం అయ్యారు. బకాయిల విషయంలో ప్రభుత్వం సానుకూలంగా ఉందని విధ్యార్థుల భవిష్యత్ దృష్ట్యా కాలేజీలు సమ్మె విరమించి యధావిధిగా తరగతులు నిర్వహించాలని సీఎం తెలిపినట్లు సమాచారం.

తెరపైకి కేసీఆర్ విజిలెన్స్ కమిషన్ రిపోర్ట్

బకాయిలు చెల్లించే విషయంలో సానుకూలంగా ఉన్నప్పటికీ కాలేజీల యాజమాన్యాల తీరులో మార్పు లేకపోవడం పట్ల ప్రభుత్వం సీరియస్ గా ఉన్నట్లు తెలుస్తోంది. కాలేజీల విద్యావ్యవస్థ, నాణ్యత ప్రమాణాలపై గత ప్రభుత్వంలో నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ వేసిన విజినెల్స్ కమిషన్ రిపోర్టు ను ప్రభుత్వం పరిశీలిస్తున్నట్లు సమాచారం. నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఫీజు రీయింబర్స్ మెంట్ పథకాన్ని కాలేజీలు వినియోగించుకుంటున్నాయని, ప్రతి ఏటా ఫ్యాక్ట్ ఫైండింగ్ కమిటీల తనిఖీలు తూతూమంత్రంగానే జరుగుతున్నాయంటున్న విద్యార్థి సంంఘాలు ఆరోపిస్తున్నాయి. ఇక ఇటీవల ఇంజినీరింగ్, వృత్తి విద్య కోర్సుల ఫీజుల విషయంలోనూ కాలేజీల యాజమాన్యాలు తప్పుడు నివేదికలు ఇచ్చినట్లు ప్రభుత్వం దృష్టికి వచ్చింది. ఈ నేపథ్యంలో విజిలెన్స్ కమిషన్ రిపోర్టుపై తాజాగా ఆరాతీస్తున్నట్లు సమాచారం. జూబ్లీహిల్స్ అసెంబ్లీ నియోజక వర్గ ఉప ఎన్నికలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి గెలుపు చాలా అవసరమని, పార్టీ ఎవరిని అభ్యర్థిగా లబెట్టినా గెలిపించాల్సిన గురుతర బాధ్యత ఇన్‌చార్జిలపై ఉందని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. ఈ ఉప ఎన్నిక కోసం పార్టీ నాయకత్వం ఇప్పటివరకు చాలా బాగా పని చేసిందని, ఇకపై ప్రతీరోజూ కీలకమని, ఈ ఉప ఎన్నికకు సంబంధించిన అన్ని వ్యవహారాలను తానే స్వయంగా పర్యవేక్షిస్తానని ఆయన వెల్లడించారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నికపై సాయంత్రం తన నివాసంలో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సమీక్ష నిర్వహించారు. ఏఐసీసీ కార్యదర్శి విశ్వనాథన్, పీసీసీ అధ్యక్షుడు మహేశ్ కుమార్ గౌడ్, రాష్ట్ర మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, పొన్నం ప్రభాకర్, వివేక్ వెంకటస్వామి, ముఖ్యమంత్రి సలహాదారు వేం నరేందర్ రెడ్డి, జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ ముత్తినేని వీరయ్య వర్మ, సాంస్కృతిక విభాగం చైర్మన్ వెన్నెల గద్దర్‌తో పాటు పార్టీ డివిజన్ ఇన్‌చార్జులుగా పనిచేస్తున్న కార్పొరేషన్ చైర్మన్‌లు పాల్గొన్న ఈ సమావేశంలో.. ఉప ఎన్నికలో గెలుపునకు అవసరమైన కార్యాచరణపై ముఖ్యమంత్రి, పార్టీ నాయకులకు దిశానిర్దేశం చేశారు. పార్టీ నేతలందరూ సమన్వయంతో పనిచేసి, ప్రజల విశ్వాసాన్ని గెలుచుకోవాలని ఈ సందర్భంగా సీఎం రేవంత్ సూ చించారు. రాష్ట్ర ప్రభుత్వం అమ లు చేస్తున్న సంక్షేమ పథకాలు ప్రతీ ఇంటికి చేరేలా కృషి చేయా లని ఆదేశించారు.

# యూరియా వాడకం తగ్గించే రైతులకు ప్రోత్సాహకాలు

అందిస్తామని చెప్పారు.రైతు నష్టపోకూడదు, ప్రజారోగ్యం బాగుండాలని పేర్కొన్నారు. కలెక్టర్ల సదస్సులో వ్యవసాయ రంగంపై చర్చ సందర్భంగా ఆయన మాట్లాడారు.డబుల్ ఇంజిన్ సర్కార్.. డబుల్ డిజిట్ గ్రోత్.. ఇదే లక్ష్యం: కలెక్టర్ల సదస్సులో సీఎం చంద్రబాబు''యూరియా ఎక్కువ వాడటం వల్ల క్యాన్సర్ వస్తుంది. దీని వాడకంపై రైతుల్లో చైతన్యం తీసుకురావాలి. ఏపీలో క్యాన్సర్ టాప్-5 రోగాల జాబితాలో ఉంది. వాడకం ఇలాగే కొనసాగితే క్యాన్సర్‌లో నంబర్-1కి వెళ్లిపోతాం. వచ్చే ఏడాది నుంచి ఎంతవరకు అవసరమో అంతే వినియోగించాలి. మైక్రో న్యూట్రియంట్స్ సప్లిమెంట్స్ కింద ఇవ్వాలి. యూరియా ఎక్కువ వాడితే ఎక్కువ పంట వస్తుందనుకోవడం సరికాదు. దీని అతివాడకంపై పంజాబ్‌ను కేస్ స్టడీగా చూడాలి" అని చంద్రబాబు తెలిపారు.ఓవైపు అభివృద్ధి చేస్తూనే మరోవైపు సంక్షేమ కార్యక్రమాలు కొనసాగిస్తామని ఏపీ సీఎం చంద్రబాబు అన్నారు. ప్రజలు తమపై చూపిన విశ్వాసాన్ని నిలబెట్టుకుంటామని చెప్పారు.రాష్ట్ర సచివాలయంలో నిర్వహించిన కలెక్టర్ల సదస్సులో సీఎం మాట్లాడారు. కొత్తగా వచ్చిన కలెక్టర్లకు ప్రజల తరఫున చంద్రబాబు అభినందనలు తెలిపారు. పాత కలెక్టర్లు కూడా తమ పనితీరును నిరూపించుకోవాలన్నారు.''జిల్లా రూపు రేఖలు మార్చే అవకాశం కలెక్టర్లకు ఉంది. పాలసీ ఇవ్వడమే కాదు.. అమలు చేయడం ముఖ్యం. పేదరిక నిర్మూలన లక్ష్యంగా పెట్టుకున్నాం. ఇంతకుముందు హార్డ్‌వర్క్ ఉండేది. ఇప్పుడు స్మార్ట్ వర్క్ చేయాలి. ఎకో సిస్టమ్ తయారు చేయాలి. భారత్‌ను ప్రథమ స్థానంలో నిలపాలి. మోదీ ప్రధాని అయ్యాక 11వ ఆర్థిక వ్యవస్థగా ఉన్న భారత్.. నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా తయారైంది. స్వాతంత్ర్యం వచ్చి వందేళ్లు పూర్తయ్యే సమయానికి మన దేశం అగ్రస్థానానికి చేరుకుంటుంది. నిర్దిష్టమైన ఆలోచనతో ముందుకెళ్తే ఏదైనా సాధించగలుగుతాం. 1991కి ముందు సంస్కరణలు రాలేదు. అప్పుడు ఆర్థిక వృద్ధి రెండు లేదా మూడు శాతం ఉండేది. దేశ వృద్ధి రేటును చూసి అప్పుడు కొందరు ఎగతాళి చేసేవారు. టెక్నాలజీపై మాట్లాడితే అవహేళన చేశారు. సంస్కరణలపై మాట్లాడితే చాలా మంది వద్దన్నారు. ఆనాడు సంస్కరణలు వద్దన్న రాజకీయ పార్టీల మనుగడే ఇప్పుడు లేకుండా పోయింది.కేంద్ర ప్రభుత్వం నిర్దిష్టమైన విధానంతో వికసిత్ భారత్-2047 తయారు చేసింది. మనం కూడా స్వర్ణాంధ్రప్రదేశ్-2047 రూపొందించాం.. ఇది అధికారులకు భగవద్గీత, బైబిల్, ఖురాన్ కావాలి. ప్రపంచంలో తెలుగువాళ్లు అగ్రస్థానంలో ఉండాలనేదే నా ఆలోచన. సామాజిక న్యాయాన్ని పరిగణిస్తూ సమర్థతకు పెద్దపీట వేస్తున్నాం. డబుల్ ఇంజిన్ సర్కార్.. డబుల్ డిజిట్ గ్రోత్ లక్ష్యంతో పనిచేస్తున్నాం. ప్రస్తుతం వృద్ధిరేటు 10.5 శాతంగా ఉంది. 15 శాతం వృద్ధిరేటు సాధించగలగాలి. 2029 నాటికి రూ.29 లక్షల జీఎస్డీపీ లక్ష్యంగా కూటమి ప్రభుత్వం పనిచేస్తోంది. అప్పటికి రూ.4.67లక్షల తలసరి ఆదాయం లక్ష్యంగా మనం పనిచేయాలి. ఆర్థిక అసమానతలు తగ్గించేందుకు పీ4 తీసుకొచ్చాం. ప్రధాని, సీఎం తర్వాత కలెక్టర్లే అత్యంత కీలకమైన వ్యక్తులు. ప్రభుత్వ విధానాలను సక్రమంగా అమలు చేసే బాధ్యత కలెక్టర్లదే" అని చంద్రబాబు అన్నారు.గత ఐదేళ్లలో అన్నిరంగాల్లో నష్టపోయిన రాష్ట్రాన్ని సీఎం నారా చంద్రబాబు నాయుడు మార్గ దర్శకత్వంలో అన్నిరంగాల్లో కూటమి ప్రభుత్వం ముందుకు తీసుకువెళ్తోందని, ఇందుకు ఈ కూటమి ప్రభుత్వం అహర్నిశలు పనిచేస్తోందని మంత్రి అనగాని సత్యప్రసాద్ అన్నారు.ఏపీ సచివాలయం లో జరుగుతున్న కలెక్టర్ల సదస్సులో ఆయన మాట్లాడుతూ, ఏపీ బ్రాండ్‌ను తిరిగి తీసుకు వచ్చేందుకు కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. సూపర్ హామీలు ఇచ్చి సూపర్ 12 అమలు చేశామని గుర్తు చేశారు. అభివృద్ధి సంక్షేమ పథకాలకు సమ ప్రాధాన్యం ఇచ్చి అన్ని పథకాలను విజయవంతంగా అమలు చేస్తున్నట్టు మంత్రి సత్య ప్రసాద్ స్పష్టం చేశారు.జిల్లాల్లో కలెక్టర్లు ప్రభుత్వానికి ప్రతినిధులని ప్రజలకు సంబంధించిన అన్ని సమస్యలను పబ్లిక్ గ్రీవియోన్స్ రిడ్రస్సల్ సిస్టం ద్వారా సకాలంలో పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. రెవెన్యూ శాఖలో అనేక సంస్కరణలు తీసుకు వచ్చామన్నారు. తప్పులు లేని పట్టాదారు పాస్ పుస్తకాలను అందించేందుకు కృషి తప్పుడు రిజిస్ట్రేషన్లు జరగకుండా నివారించేందుకు శాఖలో అనేక మార్పులు తీసుకు వచ్చామని తెలిపారు. అర్బన్ ల్యాండ్ సీలింగ్ భూములను పటిష్టంగా క్రమబద్ధీకరణ చేయడం జరిగిందని చెప్పారు.

# వైద్య రంగంపై కూటమి సర్కార్ నిర్లక్ష్యం

వైఎస్సార్‌సీపీ నేత, టీటీడీ మాజీ ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి అన్నారు. ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పేద విద్యార్థులకు మేలు చేసేందుకే వైఎస్ జగన్ 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు తీసుకువచ్చారన్నారు. వాటిని ప్రైవేటీకరించాలని కూటమి ప్రభుత్వం చూస్తోందని మండిపడ్డారు.''తిరుపతిలో నిలోఫర్ ఆసుపత్రికి మిన్నగా టీటీడీ శ్రీపద్మావతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్‌ను తీసుకువచ్చారు. 2021లో చిన్నపిల్లల హార్ట్ కేర్ సెంటర్ ప్రారంభించారు. అపోలో హాస్పిటల్ యాజమాన్యంతో మాట్లాడి గుండె మార్పిడి పరికరాలు అందుబాటులోకి తెచ్చాం. 2021 అక్టోబర్ 3 నుంచి ఇప్పటికీ వరకు మూడువేలకు పైగా ఓపెన్ హార్ట్ సర్జరీలు, 15 గుండె మార్పిడి ఆపరేషన్లు చేశారు. ప్రారంభించిన ఏడాదిన్నర కాలంలో 15 గుండె మార్పిడులు చేస్తే.. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఏడాదిన్నర కాలంలో 5 గుండె మార్పిడి ఆపరేషన్లు మాత్రమే చేశారు. ఏడాదిన్నర కాలంలో వెయ్యి ఆపరేషన్లు పూర్తి చేయలేదు" అని భూమన మండిపడ్డారు.''80 శాతం పైగా శ్రీపద్మావతి సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ పనులు తిరుపతిలో పూర్తయ్యాయి. అత్యాధునిక సౌకర్యాలతో హాస్పిటల్ నిర్మాణం జరిగింది. 20 శాతం పనులు ఏడాదిన్నర కాలంలో పూర్తి చేయలేకపోయారు. 15 విభాగాలలతో శ్రీపద్మావతి చిల్డ్రన్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ అత్యాధునిక హాస్పిటల్ నిర్మాణం, రాయలసీమకి తలమానికమైన స్విమ్స్ ఆసుపత్రికి రూ.200 కోట్లతో మూడు దశల్లో పనులు చేపట్టాం. క్యాన్సర్ హాస్పిటల్ నిర్మాణం, పీజీ హాస్టల్ భవనం, రుయాలో డయాగ్నోసిస్ బ్లాక్‌కు నూతన భవనాలు నిర్మించామున్యూరాలజీ, కార్డియాలజీ బ్లాక్ నిర్మాణం పనులు శరవేగంగా జరుగుతున్నాయి. ప్రస్తుత టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు స్విమ్స్ ఆధునీకరణ అవసరం లేదన్నారు. 18 పద్మావతి కాలేజీల హాస్టల్ బ్లాక్ కూడా పనులు నిలిపి వేసింది. వైఎస్ జగన్ పాలనలో మూడువేల మందికి చిన్నారులకు శ్రీపద్మావతి హార్ట్ కేర్ సెంటర్ ద్వారా పునర్జన్మ ఇచ్చారు." అని భూమన కరుణాకర్‌రెడ్డి పేర్కొన్నారు. ఆత్మీయ సమావేశంలో హరీష్ రావు మాట్లాడారు.బీఆర్ఎస్ ప్రభుత్వంలో ఉమ్మడి మెదక్ జిల్లాలో జర్నలిస్టులకు ఇండ్ల స్థలాల విషయం సహాయ సహకారాలు అందించినట్లు వెల్లడించారు. నాడు అభివృద్ధి పాఠం.. ప్రగతి కి ప్రయోగశాలగా నిలిచిన సిద్దిపేట నియోజకవర్గంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో అభివృద్ధి కుంటు పడిందన్నారు. రెండు సంవత్సరాలలో ఒక్క రూపాయి కూడా రాలేదు..ఒక్క పని కూడా జరగలేదన్నారు. పాతవి ఆపారు.. కొత్త పనులు ఒక్కటి తేలేదని చెప్పారు. అ రోజు విజయాలను వార్తలుగా రాశారు ఇప్పుడు సిద్దిపేట అభివృద్ధి కష్టాల పై కూడా సిద్దిపేట జర్నలిస్ట్ లుగా బాధ్యత గా ఆలోచించి కథనాలు రాయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ దేశపతి శ్రీనివాస్, పార్టీ రాష్ట్ర కార్యదర్శి రాధాకృష్ణ శర్మ, మాజీ మున్సిపల్ తెలంగాణలో ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకం తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయిందని, కాంగ్రెస్ ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రాష్ట్రంలోని లక్షలాది మంది విద్యార్థుల భవిష్యత్తు, వేలాది విద్యాసంస్థల మనుగడ ప్రమాదంలో పడిందని బీఆర్ఎస్ సీనియర్ నేత, మాజీ మంత్రి హరీశ్ రావు తీవ్ర స్థాయిలో ధ్వజమెత్తారు. రెండేళ్లుగా బకాయిలు పేరుకుపోయినా ప్రభుత్వం మొద్దు నిద్ర వీడటం లేదని, ఇది సిగ్గుచేటని ఆయన విమర్శించారు.హరీశ్ రావు స్పందిస్తూ... "ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులను విడుదల చేయకపోవడంతో రాష్ట్రవ్యాప్తంగా డిగ్రీ, పీజీ, ఫార్మసీ, ఇంజినీరింగ్‌తో పాటు ఇతర వృత్తి విద్యా కళాశాలలు మూతపడే దుస్థితి నెలకొంది.

# ఏనుగుల సంచారం పట్ల అప్రమంతంగా ఉండాలి

తక్షణం తగు వైద్య సాయం అందించాలని ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ అటవీశాఖ ఉన్నతాధికారులను అదేశించారు.ఏనుగు దాడిలో తీవ్రంగా గాయపడిన ఎఫ్ఎస్ఓ సుకుమార్, ఏనుగుల ట్రాకర్ హరిబాబులకు మెరుగైన చికిత్స అందే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. చిరుతపల్లి అటవీ ప్రాంతం నుంచి ఒక ఏనుగు చిత్తూరు జిల్లా, పలమనేరు పట్టణ పరిసరాల్లోకి చొరబడింది. ఏనుగు సంచారంతో ప్రజలు భయభ్రాంతులకు గురి కావడంతో అటవీ సిబ్బంది, రక్షణ వాచర్లు, పోలీసులతో కలసి ఆ ఏనుగును తిరిగి అడవి వైపు మళ్లించేందుకు ప్రయత్నించారు. ఆ ప్రయత్నంలో ఏనుగు ఎదురు దాడి చేయడంతో సుకుమార్, హరిబాబులకు గాయాలు అయ్యాయి.అయినప్పటికీ ఏనుగుని విజయవంతంగా తిరిగి అడవిలోకి మళ్లించారు. అటవీశాఖ అధికారుల ద్వారా విషయం తెలుసుకున్న పవన్ కల్యాణ్ ఏనుగుల సంచారంపై సమీక్షించారు. గాయపడిన సిబ్బందికి మెరుగైన చికిత్స అందేలా చర్యలు తీసుకోవాలని పీసీసీఎఫ్ పీవీ చలపతిరావుని ఆదేశించారు. ఏనుగుల సంచారం పట్ల అప్రమంతంగా ఉండాలని, కదలికలను కొన్ని రోజుల పాటు నిశితంగా పర్యవేక్షించాలని సూచించారు. అవసరం అయితే కుంకీ ఏనుగులతో గస్తీ నిర్వహించాలని చెప్పారు.సౌదీ అరేబియాలోని జనసేన అభిమానులు పవన్ కల్యాణ్ జన్మదినోత్సవాన్ని శుక్రవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. రియాధ్ నగరంలోని ప్రవాసాంధ్ర కుటుంబాలను బొట్టుపెట్టి మరీ కార్యక్రమానికి ఆహ్వానించారు. వీర మహిళలు దుగ్గరపు ఉషా, చేతన ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించగా జనసేన అధ్యక్షుడు తాటికాయల మురారి, ఆనందరాజు, పోకూరి ఆనంద్, రావూరి శ్రీనివాస్ ఏర్పాట్లను పర్యవేక్షించారు. భారతదేశంలో మహిళలకు పెద్దపీట వేస్తున్న ఏకైక నాయకుడు పవన్ కల్యాణ్ అని ఉష చెప్పారు. రికార్డు స్థాయిలో జనసేన కార్యకర్తలు రక్తదానం చేశారు. జనసేన కార్యకర్తలే వంటలు చేసి, వడ్డించారు. కార్మిక క్యాంపుల నుంచి ఐటీ ఉద్యోగుల వరకు ప్రవాసాంధ్రులంతా ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. తెలుగు ప్రవాసీ ప్రముఖులు స్వర్ణ స్వామి, ముజ్జమీల్ శేఖ్, అంటోనీ, రమ్య తదితరులు పాల్గొన్నారు. కార్యక్రమ నిర్వహణలో ఉభయ గోదావరి జిల్లాల ప్రవాసాంధ్రుల ప్రాబల్యం స్పష్టంగా కనిపించిందియంత్రాంగం వంటి కీలక రంగాలకు కూడా దానిని మూలస్తంభంగా మార్చాలని కేంద్ర హోంమంత్రి అమిత్ షా స్పష్టం చేశారు. హిందీ ఇతర భారతీయ భాషలకు పోటీ కాదని, వాటన్నిటికీ ఒక నేస్తం మాత్రమేనని ఆయన పునరుద్ఘాటించారు.హిందీ దివస్ సందర్భంగా జరిగిన ఐదవ అఖిల భారత అధికార భాషా సమ్మేళనంలో అమిత్ షా ప్రసంగించారు. "అన్ని పనులు భారతీయ భాషల్లో జరిగినప్పుడు, ప్రజలతో మన బంధం దానంతట అదే బలపడుతుంది" అని ఆయన అభిప్రాయపడ్డారు. ఈ సందర్భంగా ఆయన అన్ని రాష్ట్రాల ముఖ్యమంత్రులకు ఒక ప్రత్యేక పిలుపునిచ్చారు. తమ మాతృభాషలోనే కేంద్ర హోంమంత్రిత్వ శాఖకు లేఖలు రాయాలని, ఆ లేఖలకు తాను కూడా వారి భాషలోనే సమాధానం ఇస్తానని హామీ ఇచ్చారు.ప్రధాని నరేంద్ర మోదీ నాయకత్వంలో గత దశాబ్ద కాలంలో భారతీయ భాషలకు, సంస్కృతికి పునరుజ్జీవనం లభించిందని షా ప్రశంసించారు. ఐక్యరాజ్యసమితి, జీ-20 వంటి అంతర్జాతీయ వేదికలపై ప్రధాని మోదీ హిందీలో మాట్లాడి భారతీయ భాషల గౌరవాన్ని ఇనుమడింపజేశారని గుర్తుచేశారు.

# వందే భారత్ రైలు' బండి' జిల్లాలో నిలిచింది.

జెండా ఊపి వందే భారత్ రైలును ప్రారంభించారు. ఈ కార్యక్రమానికి భారీ ఎత్తున బీజేపీ, కాంగ్రెస్ కార్యకర్తలు తరలివచ్చారు. జై బీజేపీ, జై బండి సంజయ్ నినాదాలతో మంచిర్యాల రైల్వే స్టేషన్ మారుమోగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్సీ అంజిరెడ్డి మాట్లాడుతూ బండి సంజయ్ సహకారంతోనే మంచిర్యాలలో వందే భారత్ రైలు హాల్టింగ్ వచ్చిందని చెప్పారు. ప్రస్తుతం మంచిర్యాలలో ఫుట్ ఓవర్ బ్రిడ్జి లేక ప్రజలు అల్లాడుతున్నారని, ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకుని ఫుట్ ఓవర్ బ్రిడ్జిని మంజూరు చేయాలని కేంద్ర, రాష్ట్ర మంత్రులను కోరారు. అనంతరం బండి సంజయ్ మాట్లాడుతూ.. భారతీయ రైల్వే చరిత్రలో "వందే భారత్" చరిత్ర సృష్టిస్తోందన్నారు.2019 ఫిబ్రవరిలో మొదటి "వందే భారత్" రైలు ప్రారంభమవ్వగా.. నేడు దేశవ్యాప్తంగా 150 వందే భారత్ రైళ్లు నడుస్తున్నయని గుర్తు చేశారు. ఒక్కో వందే భారత్ రైలు తయారీకి 130 కోట్లు ఖర్చవుతుంది. మన రాష్ట్రంలో 5 వందే భారత్ రైళ్లు (సికింద్రాబాద్ - విశాఖపట్నం (2 రైళ్లు), సికింద్రాబాద్ - తిరుపతి (1 రైలు), కాచిగూడ - యశవంత్‌పూర్ (1 రైలు), సికింద్రాబాద్ - నాగపూర్ (1 రైలు)) నడుస్తున్నాయి. నేడు మన ప్రాంత ప్రజలకు సైతం నేటి నుంచి వందే భారత్ రైలు అందుబాటులోకి రావడం, నా చేతుల మీదుగా జెండా ఊపి ప్రారంభించడం చాలా సంతోషంగా ఉందని ఈ సందర్భంగా బండి సంజయ్ సంతోషం వ్యక్తం చేశారు.తెలంగాణ అభివృద్ధి కోసం కేంద్రం ప్రత్యేక దృష్టి సారించింది. 2014 బడ్జెట్‌లో యూపీఏ ప్రభుత్వం తెలంగాణకు కేటాయించిన రైల్వే బడ్జెట్ ఎంతో తెలుసా? 258 కోట్లు మాత్రమే. మరి నేడు ఈ ఒక్క ఆర్థిక సంవత్సరంలోనే రూ. 5,336 కోట్లు తెలంగాణలో రైల్వేలకు కేంద్రం కేటాయించిందని చెప్పుకొచ్చారు. ప్రధానమంత్రి నరేంద్ర మోదీ పాలనలో దేశంలోని రైల్వే స్టేషన్ల, రైల్వేల రూపురేఖలే మారిపోయినయని. ఒక్క తెలంగాణలోనే మొత్తం 40 రైల్వే ప్రాజెక్టుల నిర్మాణం వివిధ దశల్లో ఉన్నాయని. సుమారు 4,353.26 కి.మీ. మేరకు పనులు వేగంగా కొనసాగనున్నాయని, వీటి నిర్మాణం కోసం దాదాపు 80 వేల కోట్ల రూపాయలకు పైగా కేంద్రం ఖర్చు చేసేందుకు ప్రణాళికలు రూపొందించిందని అన్నారు. ఇప్పటికే గత పదేళ్లలో కేంద్రం 42 వేల కోట్ల రూపాయలకు పైగా తెలంగాణలోని రైల్వేల అభివృద్ధికి మోదీ ప్రభుత్వం ఖర్చు చేసిందని గుర్తు చేశారు.2014 ముందు వరకు భారతీయ రైల్వేలు, రైల్వే స్టేషన్ అంటే కంపు కొట్టే టాయిలెట్లు, అశుద్ధంతో నిండిపోయిన రైల్వే ట్రాక్‌లు, కనీస సౌకర్యాల్లేక ఇబ్బంది పడుతున్న జనం, ఎప్పుడు ట్రైన్ వస్తుందో తెలియక టెన్షన్ పడుతున్న ప్రయాణీకులే కనిపించే వాళ్ళు. కానీ మోదీ పాలనలో రైల్వే స్టేషన్ ల రూపురేఖలు మారుతున్నాయి. మొన్నా మధ్య చర్లపల్లి రైల్వే టెర్మినల్ ప్రారంభానికి పోతే షాక్ అయ్యా. అద్భుతంగా నిర్మించారు. ఎయిర్ పోర్ట్‌లా కన్పిస్తోంది. "అమృత్ భారత్" పథకం కింద రాష్ట్రంలోని 40 రైల్వే రైల్వే స్టేషన్లను దాదాపు రూ. 2,751 కోట్లు ఖర్చు చేసి అభివృద్ధి చేస్తున్నామని అన్నారు.ఏ దేశంలోనైనా రైల్వే, రోడ్లు, ఏవియేషన్ వ్యవస్థ బాగుపడితే ఆ దేశంలో ఆర్థిక వ్యవస్థ పరుగులు పెడుతుంది. ఈ విషయాన్ని గుర్తించిన మోదీ ప్రభుత్వం దేశవ్యాప్తంగా ఈ రంగాలకు ఏటా లక్షలాది కోట్ల రూపాయలను ఖర్చు చేస్తోంది. తెలంగాణలో జాతీయ రహదారుల అభివృద్ధి కోసం గత 11 ఏళ్లలో లక్షన్నర కోట్ల రూపాయలు ఖర్చు చేసినం. అలాగే గత 11 ఏళ్లలో తెలంగాణలో రైల్వే అభివృద్ధి కోసం 30 వేల కోట్లకు పైగా ఖర్చు చేసినాము. ఇవన్నీ చేయడంవల్లే 11వ స్థానం నుండి 4వ స్థానానికి చేరిందంటే అందుకు కారణం మోదీ ప్రభుత్వ దూరదృష్టి, సమర్థ నాయకత్వంవల్లే రైల్వే శాఖ లాభాల బాటలో నడుస్తుంది.అతి త్వరలో రూ.3.5 కోట్ల వ్యయంతో మంచిర్యాలలో ఫుట్ ఓవర్ బ్రిడ్జిని మంజూరు చేస్తానని ప్రజలకు బండి సంజయ్ శుభవార్తను అందించారు.

## జిల్లెడి పూడి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల జిల్లెడి పూడి గ్రామంలో మంగళవారం కూటమి నాయకులు ఆధ్వర్యంలో స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగింది . ఈ సందర్భంగా కూటమి నాయకులు మాట్లాడుతూ ఎన్ డి ఏ ప్రభుత్వం మహిళలకు ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని మహిళలకు సంవత్సరానికి మూడు ఉచిత గ్యాస్ సిలిండర్లు పంపిణీ చేయడం జరిగిందని మహిళలకు రాష్ట్రవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడం జరిగిందని మహిళల పేరిట గ్రామీణ ప్రాంతంలో ఇల్లు లేని నిరుపేదలకు ఇండ్ల స్థలము మంజూరు చేయడానికి సన్నద్ధం అవుతుందని మహిళల పేరిట స్మార్ట్ రేషన్ కార్డులు పంపిణీ చేయడం జరిగిందని ఈ యొక్క అవకాశాన్ని ప్రతి ఒక్కరు సద్వినాగం చేసుకోవాలని వారు అన్నారు ఈ కార్యక్రమంలో జిల్లెడి పూడి గ్రామ సర్పంచ్ లాలం రమణ బిజెపి నాతవరం మండల అధ్యక్షులు సబ్బి కుమారస్వామి తెలుగుదేశం పార్టీ గ్రామ అధ్యక్షులు వెంకటేష్ మాజీ సర్పంచ్ కొరుప్రోలు అప్పలనాయుడు కూటమి నాయకులు కార్యకర్తలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు

## చెరుకుపల్లిలో మండల స్థాయి క్రీడా పోటీలు





**చెరుకుపల్లి: సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చెరుకుపల్లిలో ఎస్ జి ఎఫ్ మండల స్థాయి క్రీడా పోటీలు నిర్వహించడం జరిగింది ఈ పోటీల్లో డివిజన్ స్థాయికి సెలెక్ట్ అయిన కబాడీ క్రీడాకారులను అభినందిస్తున్న మండల విద్యాశాఖ అధికారి మాట్లాడుతూ క్రీడలు ఎంతో మానసిక ఉల్లాసాన్నిస్తాయని విద్యార్థులు ఎంతో దృఢంగా ఉంటారని చెరుకుపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు కాటూరి లక్ష్మీనారాయణ అన్నారు సోమవారం స్థానిక హై స్కూల్ లో మండల స్థాయి క్రీడా పోటీలు ఆయన ప్రారంభించారు ఈ పోటీల్లో మండల పరిధిలో ఉన్నత ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలకు చెందిన 250 మంది విద్యార్థులు వివిధ పోటీల్లో తమ ప్రతిభను ప్రదర్శించారు 25 మంది వ్యాయామ ఉపాధ్యాయుల పర్యవేక్షణలో ఈ పోటీలను నిర్వహించారు కబడ్డీ కోకో వాలీబాల్ బ్యాట్మెంటన్ యోగాసదరంగం అథ్లెటిక్స్ విభాగాల్లో పోటీలు నిర్వహించారు గెలుపొందిన విద్యార్థులు డివిజన్ స్థాయిలో జరిగే ఆటల పోటీలో పాల్గొంటారని తెలిపారు మంగళవారం విద్యార్థినిలకు పోటీలు నిర్వహించడం జరుగుతుందని ఆయన తెలిపారు ఈ కార్యక్రమంలో మండల విద్యాశాఖ అధికారి శ్రీయుత పులి లాజర్ వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు

## ఎం ఆర్ కె గారి సూచనలతో ఎస్టీ కుటుంబాలు కు చెందిన సభ్యులకు దుస్తులు పంపిణీ చేసిన మొకమాటం శ్రీనివాసరావు





**చెరుకుపల్లి సెప్టెంబర్ 16 ( అఖండ భూమి న్యూస్):** మండలంలో నిరుపేదలకు తన వంతుగా సహాయ సహకారాలను అందించడం సమాజంలోని ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యతగా భావించాలని డిసి చైర్మన్ ఎంఆర్కే మూర్తి అన్నారు. గ్రామస్తులు, రిటైర్డ్ ఆహారతనికి అధికారి మొఖ మాటం శ్రీనివాసరావు సహాయ సహకారాలతో సోమవారం చెరుకుపల్లి శివారులో ఉన్న 20 ఎస్టి బంగారు కుటుంబాలు కు చెందిన సభ్యులందరికీ దుస్తులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ రాబోవు చలికాలం దృష్ట్యా వారికి కొంత ఉపశమనం కోసం శాలువాలను తనవంతుగా అందించినట్లు ఆయన తెలిపారు. అదేవిధంగా ఎం ఆర్ కే మూర్తి గారి సూచన మేరకు రాబోవు కాలంలో ఈ నిరుపేద కుటుంబాలకు తన వంతుగా సహాయ సహకారాలు అందించనున్నట్లు ఆయన తెలిపారు. కార్యక్రమంలో కుటుంబ సభ్యులు జ్ఞాన ప్రసూనాంబ, శారదా ప్రియ, సతీష్ , హేమ కిరణ్ లావణ్య, పలువురు పాల్గొన్నారు.

## చెరుకుపల్లి గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ





**చెరుకుపల్లి సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** రాష్ట్రంలోని నిరుపేద కుటుంబాల వారందరికీ పారదర్శకంగా రేషన్ సరుకులు పంపిణీ చేయడమే కూటమి ప్రభుత్వం ప్రధాన ధ్యేయమని రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రి అనగాని సత్య ప్రసాద్ సోదరుడు, రేపల్లె నియోజకవర్గం టిడిపి నాయకులు అనగాని శివప్రసాద్ అన్నారు. మంగళవారం మండల కేంద్రమైన చెరుకుపల్లిలో నిర్వహించిన స్మార్ట్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని లబ్ధిదారులకు కార్డులు అందజేశారు. కార్యక్రమానికి గ్రామ పార్టీ అధ్యక్షుడు సొంటి సుబ్బయ్య అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో ఆర్డీవో రామలక్ష్మి మాట్లాడుతూ చెరుకుపల్లి మండలంలో 18006 స్మార్ట్ రేషన్ కార్డులు మంజూరు అయ్యాయని వాటన్నింటిని రెండు మూడు రోజుల్లో లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సచివాలయ, రెవిన్యూ సిబ్బంది లబ్ధిదారులకు అందజేస్తారని తెలిపారు. స్మార్ట్ కార్డు వివరాల్లో సవరణలు ఏమైనా ఉంటే లబ్ధిదారులు అక్టోబర్ 31వ తేదీలోపు ఎటువంటి రుసుము లేకుండా దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. అక్టోబర్ 31 తర్వాత 50 రూపాయలు రుసుముతో సవరణలకు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. కార్డుదారులు తమకు రావలసిన రేషన్ సరుకుల వివరాలను కార్డు పై ఉన్న క్యూఆర్ కోడ్ను స్కాన్ చేసి ఎప్పటికప్పుడు వివరాలు తెలుసుకోవచ్చని తాసిల్దార్ సిహెచ్ పద్మావతి తెలిపారు. కార్యక్రమంలో నియోజకవర్గ జనసేన పార్టీ కన్వీనర్ మత్తి భాస్కరరావు, మండల పార్టీ అధ్యక్షుడు తాత ఏడుకొండలు, డీసీ చైర్మన్ ఎం ఆర్ కే మూర్తి ,రాష్ట్ర బీసీ నాయకులు డివి రాంబాబు, పూషడపు కుమారస్వామి, మల్లాది రామకృష్ణ, దుర్గారెడ్డి, కందుల వెంకటేశ్వరరావు, రవి చంద్రారెడ్డి, రెవిన్యూ, సచివాలయ సిబ్బంది నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## పి పి పి విధానము చాలా దుర్మార్గమైన చర్య చౌటూరి రమేష్



**చెరుకుపల్లి సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** వైఎస్ఆర్ సీపీ ప్రభుత్వంలో మాజీ ముఖ్యమంత్రి వై.యస్ జగన్మోహన్ రెడ్డి గారు రాష్ట్రానికి 17 మెడికల్ కాలేజీలను తీసుకువస్తే, కూటమి ప్రభుత్వం పీపీపీ విధానము ద్వారా ప్రైవేటు పరం చేయటం దుర్మార్గమైన చర్య అని విద్య వైద్యం ప్రభుత్వం చేతిలో ఉంటేనే ప్రజలకు మేలు జరుగుతుంది రెండు సంవత్సరాల కరోనా లాంటి కష్ట కాలంలో కూడా ప్రజలను ప్రభుత్వ వైద్యమే కాపాడింది ఇలా చేయటం వలన పేద మధ్య బడుగు బలహీన వర్గాలకు వైద్యం భారం అవుతుంది వైద్య విద్యను అభ్యసించే పేద విద్యార్థులకు నష్టం జరుగుతుంది కావునా కూటమి ప్రభుత్వం ప్రభుత్వ ఆస్తులను ప్రైవేటు పరం చేసే ఈ పీపీపీ విధానాన్ని రద్దు చేయవలసిందిగా డిమాండ్ చేస్తున్నాము వైయస్సార్ సిపి రాష్ట్ర ఎస్టీ సెల్ మాజీ కార్యదర్శి చౌటూరి రమేష్

## జిల్లెడి పూడిలో యూరియా పంపిణీ



**అనకాపల్లి జిల్లా నాతవరం మండలం సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** అనకాపల్లి జిల్లా నాతవరం మండలంలో గల జిల్లెడి పూడి గ్రామ వార్డ్ సచివాలయంలో మంగళవారం రైతులకు యూరియా పంపిణీ చేయడం జరిగింది ఈ సందర్భంగా జిల్లేడు పూడి గ్రామ సర్పంచ్ లాలం రమణ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం రైతు సేవా కేంద్రం ద్వారా యూరియా అందుబాటులో ఉంచిందని దీనిని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ నాతవరం మండల అధ్యక్షులు సబ్బి కుమారస్వామి తెలుగుదేశం పార్టీ జిల్లేడు పూడి గ్రామ అధ్యక్షులు వెంకటేష్ మాజీ సర్పంచ్ కొరుప్రోలు అప్పలనాయుడు డి ఎర్రవరం సర్పంచ్ ఇనుప సప్పల సత్యవతి రైతులు కూటమి నాయకులు , రైతు సేవ కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## శ్రీశైల దేవస్థానం శ్రీశైలంలోవైభవంగా స్వర్ణరథోత్సవం















**శ్రీశైలం సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** ఆరుద్ర నక్షత్రాన్ని పురస్కరించుకొని ఈ రోజు శ్రీస్వామిఅమ్మవార్లకు స్వర్ణరథోత్సవం నిర్వహించబడింది. ఆరుద్రోత్సవంలో భాగంగా ఈ రోజు వేరువజామున శ్రీస్వామివారికి మహాన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభి షేకం, అన్నాభిషేకం, విశేషపూజలు నిర్వహించబడ్డాయి. అనంతరం స్వర్ణరథోత్సవం. జరిపించబడింది. ఈ స్వర్ణరథోత్సవంలో ముందుగా దేశం శాంతి సౌభాగ్యాలతో బిలబిల్లాలని, అతివృష్టి అనావృష్టి నివారించబడాలని, ప్రకృతి వైపరీత్యాలు సంభవించకుండా నికాలంలో తగినంత వర్షాలు కురు దేశం పాడిపంటలతో తులతూగాలని, జనులందరికీ ఆయురారోగ్యాలు కలిగి వారికి అజాల మరణాలు రాకుండా ఉండాలని, దేశంలో అగ్నిప్రమాణాలు, వాహన ప్రమాదాలు మొదలైనవి జరగకుండా ఉండాలని, ప్రజలందరూ సుఖశాంతులతో ఉండాలంటూ ఆలయ అర్చకులు లోకకల్యాణాని కాంక్షిస్తూ సంకల్పాన్ని పఠించారు. తరువాత రదరూడులైన శ్రీస్వామిఅమ్మవార్లకు విశేషపూజలు జరిపించబడ్డాయి. ఆనంతరం భక్తుల శివనామస్మరణతో వేదమంత్రాల నడుమ ఉదయం గం.7.30లకు ఈ స్వర్ణరథోత్సవం ప్రారంభమైంది. గంగాధర మండపం నుంచి వందమండపం వరకు తిరిగి అక్కడి నుండి నంది మండపం వరకు ఈ రథోత్సవాన్ని జరిపించడం జరిగింది. సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా రథోత్సవంలో పలు కళా బృందాల కోలాటం, డోలు వాయిద్యం మొదలైన జానపద కళారూపాలు కూడా ఏర్పాటు చేయబడ్డాయి. అదేవిధంగా రదోత్సవంలో సంప్రదాయ నృత్యం, నామసంకీర్తం భజన,కూడా ఏర్పాటు చేయబడ్డాయి... ఈనాటి స్వర్ణరథోత్సవంలో కార్యనిర్వహణాధికారి యం. శ్రీనివాసరావు, అర్చకస్వాములు వేదపండితులు, విలువిభాగాల అధికారులు, పర్యవేక్షకులు, తదితర సిబ్బంది పాల్గొన్నారు.

## శ్రీశైలం దేవస్థానం ఈవో ఎం శ్రీనివాసులను కలిసి, వినతి పత్రం అందజేసిన TUCI జిల్లా అధ్యక్షుడు ఆశీర్వాదం



**శ్రీశైలం సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** శ్రీశైలంచెంచు గిరిజనులనుఆదుకుంటాం వారికి కరెంటు మంచి ఇల్లు ఏర్పాటు చేస్తా శ్రీశైలం దేవస్థానం ఈవో ఎం,శ్రీనివాసులు హామీ శ్రీశైల దేవస్థానం ఆఫీస్ నందు ఈవో ఎం,శ్రీనివాసులు.ని. %ఖజ×%. ఉమ్మడి జిల్లా అధ్యక్షులు వై ఆశీర్వాదం. కొమరం భీమ్ ఆదివాసి గిరిజన సంక్షేమ సంఘం. కుడుముల అంకన్న కొల్లమయ్య ఆయనూ కలిసి వినతి పత్రం ఇచ్చి ఆయనతో మాట్లాడుతూ చెంచు గిరిజనులకు శ్రీశైల దేవస్థానం పరిధిలో మల్లమ్మ గుడి వెనుక భాగాన దాదాపు 15 మంది ఫారెస్ట్ ల్యాండ్ లో పూరి గుడిసెలు వేసుకొని గత మూడు సంవత్సరాలుగా అక్కడ నివాసం ఉంటున్నారని. కరెంటు మంచినీళ్లు వారికిలేవని. చెంచు గిరిజనులు ఇబ్బందులకు ఇబ్బందుల లకు గురి అవుతున్నారని శ్రీశైలం దేవస్థానం ఈవోనుకోరగా స్పందించిన ఆయన వీరికి కరెంటు మంచినీళ్లు దేవస్థానం నుండి ఏర్పాటు చేస్తామని. మా పరిధిలో ఫ్రెండ్ చెంచు గిరిజన కుటుంబాలని ఆదుకుంటామని. ఆయన తెలిపారు. సంబంధించి రెవెన్యూ అధికారి.ఈ ఈ నరసింహారెడ్డి. శ్రీశైల దేవస్థానం ఈవో ఆదేశాల మేరకు చెంచు గిరిజనులను,వారికి కావలసిన సదుపాయాలు శ్రీశైల దేవస్థానం ఈవో ఆదేశాల మేరకు కల్పిస్తామని వారు తెలిపారు. శ్రీశైలం దేవస్థానం ఈవో వారిని కలిసిన వారిలో కొమరం భీమ్ ఆదివాసి చెంచు గిరిజన సంక్షేమ సంఘం. మల్లికార్జున.లక్ష్మీ , మూగమ్మ. అంకమ్మ. చెంచు గిరిజన మహిళలు పాల్గొన్నారు

## గ్రూప్ -1 పరీక్షలలో అవకతవకలపై సిబిఐతో విచారణ జరిపించాలి





### బిఆర్ఎస్వి విద్యార్థి విభాగం మండల అధ్యక్షులు డిమాండ్....

**యాదగిరిగుట్ట సెప్టెంబర్ 16. (అఖండభూమి న్యూస్):** రాష్ట్రంలో గ్రూప్ 1 పరీక్షల్లో జరిగిన అవకతవకలపై ప్రభుత్వం వెంటనే సిబిఐతో న్యాయ విచారణ జరిపించాలని బిఆర్ఎస్వి మండల అధ్యక్షులు ఒగ్గు మల్లేష్ డిమాండ్ చేశారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, యాదగిరిగుట్ట మండల కేంద్రంలో ఏర్పాటుచేసిన విలేకరు సమావేశంలో మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం స్కామ్ ల ప్రభుత్వమని ప్రభుత్వం మరోసారి రుజువైందని ఆరోపించారు. రాష్ట్ర ఉన్నత న్యాయస్థానం కూడా ఈ పరీక్షల్లో అనేక అవకతవకలు జరిగాయని స్పష్టంగా చెప్పిందని అన్నారు. ఒక్కో పోస్టును 3 నుంచి 5కోట్ల రూపాయలకు అమ్ముకున్నారన్న ఆరోపణలు వెలువడుతున్నాయన్నారు. ఇలాంటి అవినీతిపరమైన చర్యలకు ప్రభుత్వం సిగ్గుతో తలవంచుకోవాలని చెప్పారు. నిజాయితీగా ఏళ్ల తరబడి కష్టపడి చదివి పరీక్షలు రాసిన నిరుద్యోగులకు ప్రభుత్వం నిర్వాహకం వల్ల తీరని అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే నిరుద్యోగులకు క్షమాపణ చెప్పి, సంఘటనపై సిబిఐతో న్యాయ విచారణజరిపించాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం నిరుద్యోగుల విషయంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. నిరుద్యోగుల పక్షాన ఆందోళన చేపడుతమని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్వి మండల ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి రఘువరన్, సోషల్ మీడియా కన్వీనర్ గోపి వంశీ, బిఆర్ఎస్వి మండల ప్రధాన కార్యదర్శి రాంబాబు, చంద్ర వంశీ, భాను, ఉపేందర్ , లింగం, ఐలేష్, తదితరులు పాల్గొన్నారు...

## కేరళను వణికిస్తున్న 'మెదడును తినే అమీబా'.. ఈ ఏడాది 18 మంది మృతి..,!

### కలవరపెడుతున్న అరుదైన బ్రెయిన్ ఇన్ఫెక్షన్..

### ఈ ఏడాది 67 కేసుల నమోదు, 18 మంది మృతి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** తాజాగా కేరళ రాష్ట్రంలోని తిరువనంతపురంలో 17 ఏళ్ల కుర్రాడికి వ్యాధి నిర్ధారణ అనుమానంతో స్విమ్మింగ్ పూల్ మూసివేసిన అధికారులుఅమీబిక్ మెనింగోఎన్సెఫాలిటిస్' అనే అరుదైన బ్రెయిన్ ఇన్ఫెక్షన్ కేరళలో కలకలం రేపుతోంది. 'మెదడును తినే అమీబా'గా పిలిచే ఈ వ్యాధి కారణంగా మరణాల సంఖ్య పెరుగుతుండటం ఆందోళన కలిగిస్తోంది. తాజాగా తిరువనంతపురానికి చెందిన 17 ఏళ్ల టీనేజర్‌కు ఈ ఇన్ఫెక్షన్ సోకినట్లు అధికారులు ధ్రువీకరించారు. దీంతో ఈ ఏడాది ఈ వ్యాధి బారిన పడి మరణించిన వారి సంఖ్య 18కి చేరింది. తాజా కేసు విషయానికి వస్తే, బాధిత కుర్రాడు తన స్నేహితులతో కలిసి అక్కులం టూరిస్ట్ విలేజ్‌లోని స్విమ్మింగ్ పూల్‌లో స్నానం చేశాడు. ఆ మరుసటి రోజే అతడికి వ్యాధి లక్షణాలు కనిపించడంతో అధికారులు అప్రమత్తమయ్యారు. వెంటనే ఆ స్విమ్మింగ్ పూల్‌ను మూసివేసి, నీటి నమూనాలను పరీక్షల నిమిత్తం సేకరించారు. ఇంటిగ్రేటెడ్ డిసీజ్ సర్వైలెన్స్ ప్రోగ్రామ్ సెప్టెంబర్ 14న విడుదల చేసిన గణాంకాల ప్రకారం

## ఈ నెల ఆఖరిలోపు ఐటిఐ ప్రభుత్వ, ప్రైవేట్ కళాశాలల్లో వాక్ ఇన్ అడ్మిషన్లు ప్రారంభం...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లాలో ఉన్న అన్ని ప్రభుత్వ ,ప్రైవేటు ఐ.టి.ఐ., లలో వివిధ రకాల ట్రేడులలో ఖాళీగా ఉన్నటువంటి సీట్లను నాలుగవ దశలో వాక్ ఇన్ అడ్మిషన్ల ద్వారా 15 నుండి 30. వరకు మధ్యాహ్నం 01:00 గంట వరకు తీసుకోబడతాయని ప్రభుత్వ పారిశ్రామిక శిక్షణ సంస్థ బిచ్కుంద ఐ.టి.ఐ. ప్రిన్సిపల్ శ్రీ. ప్రమోద్ కుమార్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు అభ్యర్థులు ఎస్. ఎస్. సి పాసై ఉండాలని ఆసక్తిగా / ఉన్న కొత్తగా చేరే అభ్యర్థులు వెబ్సైట్లో నమోదు చేసుకొని దరఖాస్తు చేసుకోవాలని ఇప్పటికే నమోదు చేసుకున్న అభ్యర్థులు మళ్ళీ నమోదు చేసుకోవాల్సిన అవసరం లేదని అన్నారు వారు నేరుగా హాజరు అయి సీటు పొందవచ్చు అని అన్నారు. 01, 02 మరియు 03 దశలో ఏ.టి.సి. / ఐ.టి.ఐ., లో ప్రవేశాలకు దరఖాస్తు చేసుకొని సీటు పొందని అభ్యర్థులు నేరుగా ప్రభుత్వ ఐ.టి.ఐ., ఏ.టీ.సీ. కి వెళ్లి నేరుగా ప్రవేశం పొందవచ్చు. ఇదివరకే దరఖాస్తు చేసుకున్న వారు మరల ఫ్రెష్ గా అప్లికేషన్ చేసుకోనవసరం లేదని అన్నారు. అడ్మిషన్ కోసం ఆన్లైన్ దరఖాస్తు తప్పనిసరి అన్నారు. ఒకవేళ మీకు ఇంటర్నెట్ సెంటర్స్ అందుబాటులో లేనియెడల మీయొక్క ఒరిజినల్స్ ధూపత్రాలు (ఎస్ఎస్సి మేము, క్యాస్ట్, బోనఫైడ్స్, టిసి మరియు ఫొటోస్ తీసుకొని వచ్చినచో ఐటిఐ లోనే అప్లై చేయడం జరుగుతుంది అని అన్నారు. ఆన్లైన్ దరఖాస్తులకు అధికారిక వెబ్సైట్ http://iti.telangana.gov.in ఫోన్ నెంబర్లు 8500463363 / 9989946678 సంప్రదించగలరు.

## భారత ప్రధాని నరేంద్ర మోడీ జన్మదినం సందర్భంగా రక్తదాన శిబిరం

### ప్రతి రక్తదాతకు హెల్మెట్ బహుమతి.

### ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు..





**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలో బుధవారం రోజున భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ 75వ జన్మదినం సందర్భంగా జీవన జ్యోతి సేవా సంఘం వారి సహకారంతో మెగా రక్తదాన శిబిరాన్ని కామారెడ్డి బ్లడ్ సెంటర్ (కావేరి హోటల్ పక్కన)లో ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 01 గంటల వరకు నిర్వహించడం జరుగుతుందని,రక్త దానం చేసిన ప్రతి రక్తదాతకు హెల్మెట్ ను,ప్రశంసా పత్రాన్ని అందజేస్తామని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్ డాక్టర్ బాలు, కామారెడ్డి రక్తదాతల సమూహ అధ్యక్షులు జమీల్ హైమద్ లు పేర్కొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ బాలు, జమీల్ హైమద్ లు మాట్లాడుతూ ఈ రక్తదాన శిబిరంలో యువత పెద్ద సంఖ్యలో పాల్గొని రక్త దానం చేసి ప్రాణదాతలుగా నిలవాలని ఇటీవలి కాలంలో రోడ్డు ప్రమాదాలు పెద్ద సంఖ్యలో జరుగుతున్నాయని హెల్మెట్ ను ప్రతి ఒక్కరు ధరించాలని ఉద్దేశంతో అందజేయడం జరుగుతుందని అన్నారు.భారతదేశ ఖ్యాతిని ప్రపంచానికి చాటి చెప్పిన భారత ప్రధాని నరేంద్ర మోడీ అని వారి అభిమానులు పెద్ద సంఖ్యలో ఈ శిబిరానికి విచ్చేసి రక్తదానం చేయాలని అన్నారు. రక్తదానం చేయాలనుకున్నవారు మరిన్ని వివరాలకు 9492874006,8897349872 నెంబర్లకు సంప్రదించాలని అన్నారు.

# ప్రభుత్వ రాజీవ్ గృహకల్పలో ఇండ్లను కబ్జా చేసిన వారిపై తీసుకోవాల్సిన చర్యలు

ప్రభుత్వం తీసుకునే చర్యలు ఇలా నిర్ణయించబడ్డాయి.

**రంగారెడ్డి సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** అనర్హులు, బినామీల జాబితాను గుర్తించి వారిపై క్షేత్రస్థాయిలో ఆకస్మిక తనిఖీలు చేస్తారు. అర్హత లేని వారిని గుర్తించి, వారిది పెట్టబడిన ఇళ్లను తిరిగి ప్రభుత్వానికి స్వాధీనం చేసుకోవాలి. లబ్ధిదారులు బ్యాంకు రుణాల్ని చెల్లించకపోతే, గృహాలను స్వాధీనం చేసుకునేందుకు నోటీసులు జారీ చేసి, రుణాలు చెల్లించకపోతే స్వాధీనం చేసే చర్యలు చేపడతారు. స్థానికంగా ఉండకపోయినవారు లేదా ఇందుకు అనువైన అర్హతలు లేని వారు అద్దెకు ఇళ్లు ఇచ్చినట్లయితే కూడా గృహాలు స్వాధీనం చేసుకుంటారు. అక్రమ పట్టాలతో భూమి ఆక్రమించడం, నకిలీ పత్రాలతో కబ్జా చేసిన వారిపై నిబంధనలకు అనుగుణంగా చర్యలు తీసుకోవాలి. సంబంధిత అధికారులు హౌసింగ్ డిపార్ట్‌మెంట్, కమిషనర్లు, సబ్ కలెక్టర్లు. బ్యాంకులతో కూడిన కమిటీ ఆకస్మిక పరిశీలనలు చేసి కబ్జాదారులు పై చర్యలు చేపడతారు.సారాంశంగా, కబ్జా చేసిన వారిపై విచారణ చేసి, అనర్హులను తొలగించి, రుణాలు చెల్లించని, స్థానికంగా నివసించని ఖాతాదారుల ఇళ్లు స్వాధీనం చేసుకోవడం, అర్హులైన నిరుపేదలకు ఇళ్లు కేటాయించడం కోసం చర్యలు జరుగుతున్నాయి .రాజీవ్ గృహకల్పలో గుర్తుతెలియని వ్యక్తులు ఆక్రమణ చేసి, ప్రభుత్వ పట్టా సర్టిఫికెట్లు తీసుకోకుండా ఆ ఇండ్లలో జీవనం గడపడం చట్టపరంగా అనుమతించబడదు.



కాలనీలో నివాసానికి ఆస్తి హక్కులకు సంబంధించి ప్రభుత్వం నిర్దేశించిన నియమాలు కఠినంగా ఉన్నాయి. రాజీవ్ స్వగృహ, గృహకల్ప ఇళ్లను నిజమైన లబ్ధిదారులకు మాత్రమే ఇచ్చే విధానం ఉండగా, ఎవరూ పట్టా సర్టిఫికెట్లు లేకుండా అక్రమంగా నివసించడం చట్టవిరుద్ధం. ప్రభుత్వ భూములు లేక సొంతం కాని ప్రాజెక్టుల ఆయా ప్లాట్లపై ఆక్రమణ జరిగితే, ప్రభుత్వం వాటిని తొలగించి, పట్టా సర్టిఫికెట్లు పొందిన లబ్ధిదారులకు లేదా కొనుగోలుదారులకు అప్పగించే చర్యలు తీసుకుంటుంది. ప్రస్తుతం మార్కెట్లో రాజీవ్ స్వగృహ ఇళ్లను. ప్లాట్లను ప్రభుత్వంగా వేలం ద్వారా విక్రయించడం, వాటి హక్కులను చట్టబద్ధంగా బలపరుచడం జరుగుతున్నది. దీంతో గుర్తుతెలియని వ్యక్తులు ఆక్రమించిన ఇళ్లపై పట్టా సర్టిఫికెట్లు ఇవ్వరు. వారు అక్కడే జీవనం గడపడం



చట్టపరంగా రూటు లేదు.

**ముఖ్యాంశాలు...**

రాజీవ్ గృహకల్పంలో అసలైన లబ్ధిదారులకే ఇళ్లను కేటాయించడం జరుగుతుంది. గుర్తుతెలియని ఆక్రమణలు చట్టవిరుద్ధం.ప్రభుత్వం గుర్తు చేసిన లబ్ధిదారులకే సర్టిఫికెట్లు ఇవ్వబడతాయి.అక్రమంగా ఉన్న ఇళ్లపై ప్రభుత్వం చర్యలు తీసుకుంటుంది.ఇప్పుడు ప్రభుత్వ ఆస్తులను పబ్లిక్ కు వేలం ద్వారా విక్రయిస్తూ న్యాయపరమైన హక్కులు బలపర్చడం జరుగుతోంది. కాబట్టి, గుర్తుతెలియని వ్యక్తులు ఆక్రమించి ప్రభుత్వం నుంచి పట్టా సర్టిఫికెట్ లేకుండా ఆయా ఇండ్లలో జీవనం గడపడం చట్టపరంగా సాధ్యం కాదు. రాజీవ్ గృహకల్ప ఇండ్ల విషయంలో కఠినమైన నిబంధనలు చట్ట ప్రకారం వెల్లడించింది.

# పెన్షన్లను పెంచి, ఇచ్చేవరకు పెన్షన్ల పోరాటం ఆగదు





పెన్షన్ దార్ల ఆధ్వర్యంలో తాసిల్దార్ కార్యాలయం ముట్టడి....

**ఆత్మకూర్ యం సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గత శాసనసభ ఎన్నికలకు ముందు పెన్షన్ దారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ, మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, ఆత్మకూర్ ఎం మండల తహసిల్దార్ కార్యాలయాన్ని వికలాంగుల హక్కుల పోరాట సమితి, చేయూత పెన్షన్ దారుల హక్కుల పోరాట సమితి, ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో ముట్టడించారు. ఈ సందర్భంగా ఎంఎస్పి జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మరియు మాట్లాడుతూ ఎన్నికల ప్రచారంలో ప్రస్తుత ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వికలాంగులకు 6000 రూపాయల పెన్షన్, చేయూత పెన్షన్ దారులకు 4వేల రూపాయలు ఇస్తానని హామీ ఇచ్చారని గుర్తు చేశారు. ఎన్నికలు పూర్తయి, ముఖ్యమంత్రిగా పదవీకాలం చేపట్టి 20 నెలలు గడుస్తున్న నేటి వరకు పెన్షన్ పెంపు విషయం మాట్లాడకుండా, వికలాంగులను, చేయూత పెన్షన్ దారులను మోసం చేస్తున్నారని ఆరోపించారు. 45 లక్షల మంది పెన్షన్ దారులు, నూతనంగా దరఖాస్తు చేసుకున్న పది లక్షల మందికి ముఖ్యమంత్రి నుండి వైఖరి వలన తీరని అన్యాయం జరుగుతుందని అన్నారు. పెన్షన్ దార్ల సమస్యల పరిష్కారం కోసం ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు, పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఇచ్చిన పిలుపుమేరకు ఈ కార్యక్రమం చేపట్టామని తెలిపారు. వికలాంగుల సమస్యల పరిష్కారం అయ్యేవరకు ఈ పోరాటం ఆగదని అన్నారు. పెన్షన్ దార్ల సమస్యల పరిష్కారం కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధంగా ఉన్నామని చెప్పారు. పెన్షన్ దారులు తమ సమస్యల పరిష్కారం కోసం ఆందోళనలు, నిరసనలు వ్యక్తం చేస్తూ,రోడ్డు పైకి రావాల్సిన పరిస్థితిని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకువచ్చారని ఆరోపించారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీ తక్షణమే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. సెప్టెంబర్ 20 వరకు నూతన పెన్షన్లను అందించకుంటే రాష్ట్ర వ్యాప్తంగా అన్ని గ్రామాలలో నిరసన కార్యక్రమాలు నిర్వహించి, ప్రభుత్వాన్ని స్తంభింప చేస్తామని హెచ్చరించారు. అనంతరం వివిధ అభిమన్లతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ కార్యాలయంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో విహెచ్పిఎస్ జిల్లా కోకన్వీనర్ లోడీ ధనుంజయ గౌడ్, మండల అధ్యక్షులు సిరిపురం శ్రీనివాస్, పట్టణ అధ్యక్షులు యాస వెంకట్రెడ్డి, నాయకులు పరకాల సతీష్ గౌడ్, మందుల నారాయణ, దంతూరి వెంకటేష్, చిన్నం మల్లేష్, ఏషబోయిన శ్రీలత, దుప్పల్లి లక్ష్మి, బద్దుల గౌరమ్మ, వృద్ధుల సంక్షేమ సంఘం నాయకులు గట్టు రాములు మాదిగ, కోలా వెంకటేష్ గౌడ్, బోక్క యాదిరెడ్డి, ఎలిమినేటి యాదయ్య, వేముల మల్లయ్య, నాతి బిక్షపతి గౌడ్, జామండ్ల మల్లయ్య, మజ్జిగ ఐలయ్య, రాచమల్ల రవి, మందుల చంద్రయ్య, తదితరులు పాల్గొన్నారు....

# సెప్టెంబర్ 17 తెలంగాణ విమోచన, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించాలి

మాజీ ఎమ్మెల్సీ జనార్ధన్ రెడ్డి పిలుపు...

**ఆలేరు సెప్టెంబర్ 16. (అఖండభూమి న్యూస్):** సెప్టెంబర్ 17 తెలంగాణ రాష్ట్ర విమోచన దినోత్సవం, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ జన్మదిన వేడుకల సందర్భంగా సెప్టెంబర్ 17 నుండి అక్టోబర్ రెండు వరకు సేవా పక్షం కార్యశాలలు భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో అన్ని మండల, పక్కన కేంద్రాలలో జాతీయ జెండా ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని మాజీ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ కాటేపల్లి జనార్ధన్ రెడ్డి చెప్పారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు పట్టణ కేంద్రంలోని రోడ్లు భవనాల శాఖ అతిథి గృహంలో ఆలేరు నియోజకవర్గస్థాయి సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై బిజెపి రాష్ట్ర నాయకులు దాసరి మల్లేశం తో కలిసి మాట్లాడుతూ ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిన బాధ్యత పార్టీ శ్రేణులపై ఉందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు పన్నాల చంద్రశేఖర్ రెడ్డి, కార్యదర్శి కాదూరి అచ్చయ్య, కామీటికారి కృష్ణ,



జిల్లా కోశాధికారి సోమ నరసయ్య, జిల్లా మోర్చాల అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి, జిల్లా యువ మోర్చా ప్రధాన కార్యదర్శి దయ్యాల కుమారస్వామి, ఆలేరు పట్టణ బిజెపి అధ్యక్షులు నంద నంగేష్, మండల అధ్యక్షుడు పూజారి కుమారస్వామి గౌడ్, పట్టణ ప్రధాన కార్యదర్శి సుంకరి సృజన్ కుమార్, ఎలగల వెంకటేష్, కిసాన్ మోర్చా పట్టణ అధ్యక్షులు పూల హనుమంతు, సేవా పక్షం జిల్లా కో



కన్వీనర్ కంతుల శంకర్, పట్టణ కన్వీనర్ అయిలి సందీప్ గౌడ్, కో కన్వీనర్ పరమని స్వామి, జిల్లా నాయకులు వడ్డేమాన్ నరేందర్, బందెల సుభాష్, బడుగు జహంగీర్, కళ్లెం రాజు గౌడ్, బైరి మహేందర్ గౌడ్, సముద్రాల శ్రీనివాస్, శేషతత్వం అమరేందర్, జాలపు సురేందర్ రెడ్డి, కళ్లెం రాజు, ద్వారపు రమణ, సుక్క రాజు, సోమిశెట్టి మహేందర్, టి స్వామి, మైదం భాస్కర్, తదితరులు పాల్గొన్నారు....

# సోమేపల్లిలో అరటి తోటలు పరిశీలన



**యర్రగొండపాలెం సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** జిల్లా ఉద్యాన శాఖ అధికారి వై. గోపీచంద్ యర్రగొండపాలెం ఉద్యాన అధికారి ఆది రెడ్డి సోమేపల్లిలోని అరటి తోటలను పరిశీలించడం జరిగింది. కర్పూర చక్కర కేళీ మొక్కలు నాటినటువంటి రైతుల తోటలను పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ కర్పూర చక్కర కేళీ రకం టిష్యూ కల్చర్ మొక్కలు సెప్టెంబర్ నుంచి అక్టోబర్ మధ్యలో నాటిన తోటల్లో ఇలా సగం మొక్కలు మాత్రమే గెలలు వచ్చాయి. మిగిలినవి గెలలు రాకుండా పెరిగి పోయాయి. కానీ అక్టోబర్ నెల తరువాత నాటిన తోటల్లో ఈ సమస్య లేదని అరటి పండించే ఇతర ప్రాంతాల నుంచి శాస్త్రవేత్తలు మరియు రైతులతో మాట్లాడి తెలుసుకున్నామని తెలిపారు. ఈ కర్పూర చక్కర కేళీ రకం గెల బయటికి వచ్చే సమయంలో గాలులు ఎక్కువగా వీచినప్పుడు సుడితిరిగి గెలలు బయటికి రాకుండా ఆగిపోతాయని దీన్ని 'చోక్ త్రోట్'/ అనే ఫిజియోలాజికల్ సమస్యగా శాస్త్రవేత్తలు గుర్తించారని తెలిపారు. కృష్ణాజిల్లా మహానంది తదితర ప్రాంతాల్లో ఈ సమస్య గురించి రైతులకు అవగాహన ఉండడం వలన వారు అక్టోబర్ తర్వాతనే దీన్ని నాటుకుంటూ ఈ సమస్యని అధిగమిస్తున్నారని తెలిపారు. ఈ సమస్య కేవలం ఈ కర్పూర చక్కెర కేళీ రకం లో మాత్రమే వస్తుందని తెలిపారు. మన రైతులకు ఇది కొత్త కాబట్టి అవగాహన లేని కారణంగా ముందుగా నాటుకోవడం వలన ఈ సమస్య వచ్చిందని మొక్కలలో ఎటువంటి లోపం లేదని తెలిపారు. మన ప్రాంతానికి జి-9 రకం టిష్యూ కల్చర్ మొక్కలు అనువుగా ఉంటాయని, మార్కెటింగ్ కూడా ఇబ్బంది ఉండదని, కాబట్టి రైతులు కొత్త రకాలు వేసేముందు అధికారుల సలహాలు సూచనలు పాటించాలని సూచించారు. ఈవిషయాన్ని పై అధికారుల దృష్టికి తీసుకెళ్ళామని వారికి ప్రభుత్వం తరపున వీలైనంత వరకు న్యాయం చేస్తామని రైతులను ఆదుకుంటామని తెలిపారు. అనంతరం జిల్లాలోని ఉద్యాన శాఖ అధికారులు అందరికీ సమీక్షా సమావేశం యర్రగొండపాలెం లో నిర్వహించారు. ఈ సంవత్సరానికి సంబంధించిన లక్ష్యాలు, ఇంతవరకు సాధించిన పురోగతిని సమీక్షించారు. కలెక్టర్ గారి ఆదేశాల మేరకు ఈ - పంట ఈనెల ఆఖరికి పూర్తి చేయాలని ఆదేశించారు. రైతులకు యూరియా వాడకం గురించి అవగాహన కార్యక్రమాలు మరియు ఉద్యాన పంటలు గురించి శిక్షణా కార్యక్రమాలు నిర్వహించాలని ఆదేశించారు. అనంతరం బొప్పాయి నుండి టూటీ - ఫ్రూటీ తయారి యూనిట్ సందర్శించారు. ఉద్యాన శాఖ ద్వారా ప్రాసెసింగ్ యూనిట్లు, పండ్ల నుంచి వివిధ ఉత్పత్తుల తయారీ యూనిట్లకు ప్రభుత్వం 35% రాయితీ ఇస్తున్నట్లు ప్రకటించారు. పండ్ల నిల్వ కు ఉపయోగించే కోల్డ్ రూమ్ లకు కూడా 35% రాయితీ ఇస్తున్నట్లు చెప్పారు.

# "అభివృద్ధి చెందుతున్న మారేడుమిల్లి కానీ బస్టాండ్ కోసం 20 ఏళ్లుగా వేట"



**రంపచోడవరంనియోజకవర్గం సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా పర్యాటక కేంద్రముగా పేరు గాంచిన మారేడుమిల్లి, ప్రతిరోజు వందలాది మంది సందర్శకులతో విహరిస్తున్నా, ఇక్కడి ప్రజలు, ప్రయాణికులు మాత్రం ప్రాథమిక వసతుల కోసం ఇరవై ఏళ్లుగా కష్టాలు పడుతున్నారు. ముఖ్యంగా బస్టాండ్ లేకపోవడం వల్ల వృద్ధులు, విద్యార్థులు, దూర ప్రాంతాల ప్రయాణికులు ఎన్నో ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మారేడుమిల్లి ఒక మండల కేంద్రం. 12 పంచాయతీలతో పాటు భద్రాచలం, ఒడిశా సరిహద్దులను కలుపుతూ ఇది ప్రధాన జంక్షన్‌గా ఉంది. ప్రతిరోజూ వందలాది మంది పర్యాటకులు ఈ ప్రాంతాన్ని సందర్శిస్తారు. ప్రకృతి అందాలను ఆస్వాదించేందుకు దూర ప్రాంతాలనుండి, ఇతర రాష్ట్రాలనుండి కూడా చాలామంది వస్తుంటారు. ఇంతటి ప్రాధాన్యత గల ప్రాంతంలో కనీస బస్టాండ్ లేకపోవడం స్థానికులు "అభివృద్ధి వెనుక వాస్తవ దుర్భర పరిస్థితి" అని వ్యాఖ్యానిస్తున్నారు. ఇప్పటి వరకు బస్టాండ్ కోసం పలు సార్లు విన్నవించినా ఫలితం లేకపోయిందని గ్రామస్థులు వాపోతున్నారు. పూర్వం కట్టిన బస్టాండ్‌ను పోలీసుల ఆంక్షల పేరుతో మూసివేయడంతో పరిస్థితి మరింత దారుణంగా మారింది. ప్రయాణికులు ఎండలో ఎండి పోయినా, వర్షంలో తడిసి పోయినా, చలిలో వణికినా దిక్కులేని స్థితిలో బస్సు ఎక్కడ ఆగుతుందో తెలియక అల్లాడిపోతున్నారు. "పాలకులు మారినా, ప్రభుత్వాలు మారినా, బస్టాండ్ మాత్రం రాలేదు. ఇది మారేడుమిల్లి గ్రామానికీ, ప్రజాప్రతినిధులకీ పెద్ద సిగ్గు చేటు" అని స్థానికులు మండిపడుతున్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు వెంటనే ముందుకొచ్చి శాశ్వత బస్టాండ్ నిర్మించకపోతే మారేడుమిల్లి పేరు గడించిన పర్యాటక కేంద్రం అనే గుర్తింపు మీదనే మచ్చ పడుతుందని గ్రామస్థులు హెచ్చరిస్తున్నారు.

# ఖోఖో క్రీడలను ప్రారంభించిన ప్రభుత్వ విప్ బీర్ల....









**మోటకొండూర్ సెప్టెంబర్ 16. (అఖండభూమి న్యూస్):** యాదాద్రి భువనగిరి జిల్లా మోటకొండూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో జిల్లా స్థాయి ఖోఖో క్రీడలను నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ప్రభుత్వ విప్, ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యేకు విద్యార్థులు ఘన స్వాగతం పలికారు. అనంతరం జాతీయ క్రీడాకారుల పథకాలను ఆవిష్కరించిన అనంతరం మాట్లాడుతూ క్రీడల ద్వారా మానసిక ప్రశాంతత, శరీర దృఢత్వం కలుగుతాయని చెప్పారు. క్రీడలతో పాటు విద్యార్థులు ఉన్నత చదువులు చదివి, తల్లిదండ్రులకు, గ్రామానికి, ఉపాధ్యాయులకు పేరుత్యాతలు తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆలేరు వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పచ్చిమట్ల మధర్ గౌడ్, పాఠశాల ఉపాధ్యాయ బృందం, క్రీడాకారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు....

# పది, ఇంటర్ విద్యార్థులు శత శాతం ఉత్తీర్ణత సాధనకు కృషి చేయ్యండి

జిల్లా విద్యాశాఖ అధికారి బ్రమ్మాజీ రావు ఆదేశం.



**కొయ్యూరు, అల్లూరి జిల్లా సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో చదివే పది, ఇంటర్ విద్యార్థులు ఈ ఏడాది శత శాతం ఉత్తీర్ణత సాధించేందుకు అధ్యాపకులు కృషి చేయాలని అల్లూరి జిల్లా విద్యాశాఖ అధికారి బ్రమ్మాజిరావు అన్నారు. కొయ్యూరు మండలం కేంద్రంలో ఉన్న ఉన్నత పాఠశాలను డిఈఓ బ్రమ్మా జీరావు మంగళవారం తనిఖీ చేశారు. ముందుగా స్థానిక మండల పరిషత్ కార్యాలయం లో నిర్వహించిన విద్యశాఖ ఉన్నతాధికార్ల వీడియో కాన్ఫరెన్స్ లో డి ఈ ఓ పాల్గొన్నారు. అనంతరం ఆయన ప్రభుత్వ ఉన్నత పాఠశాలను సందర్శించి విద్యార్థులకు నిర్వహిస్తున్న క్వార్టర్లీ పరీక్షలను పరిశీలించారు. అనంతరం పాఠశాల రికార్డులను తనిఖీ చేశారు. పూర్తిస్థాయిలో సిబ్బంది హాజరు ఉండటం పట్ల డిఈఓ ఉన్నత పాఠశాల హెచ్ ఎం గాంధీ మాష్టర్, సిబ్బంది పట్ల సంతృప్తి వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా సిబ్బంది తో డిఈఓ మాట్లాడుతూ ఈ ఏడాది పది, ఇంటర్మీడియట్ తరగతులలో శత శాతం ఉత్తీర్ణత సాధించేలా ఉపాధ్యాయులు ఇప్పటి నుండే కృషి చేయాలని ఆదేశించారు. పది పబ్లిక్ కావటంతో ప్రత్యేక క్లాస్ ల నిర్వహణతో విద్యార్థులకు సిద్ధం చేయాలన్నారు. అలాగే ఇంటర్మీడియట్ ప్రథమ, ద్వితీయ ఏడాది చదివే విద్యార్థులకు ప్రత్యేక తరగతులతో పాఠ్యాంశాలు పూర్తి చేసి సిద్ధం చేయాలన్నారు .ఇంటర్ కు పూర్తిస్థాయి పేకాల్టీ లేరని తెలపగా పెదవలస నుంచి ఇక్కడ ప్యాకాల్టిగా మాకాడా రాజశేఖర్ ను పాలొయింగ్ ప్యాకాల్టీ గా నియమించి మిగతా సబ్జెక్టులకు స్థానిక ఉన్నత పాఠశాల సబ్జెక్టు టీచర్స్ తోనే చెప్పించాలని డి ఈ ఓ ఆదేశించారు. అలా అదనపు సబ్జెక్టు లను బోధించిన టీచర్స్ కు ఇంక్రిమెంట్ ఇస్తామని డిఈఓ ప్రకటించారు. డి ఈ ఓ సందర్శనలో ఉన్నత పాఠశాల హెచ్ ఎం గాంధీ మాష్టర్, రాజశేఖర్, సహాపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

# మండలంలో ఎక్కడా కూడా యూరియా కొరత లేదు అన్ని రైతు సేవ కేంద్రాలలో తగినంత యూరియాను వినియోగించుకోవాలి



**యర్రగొండపాలెం సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా వ్యవసాయ శాఖ అనుబంధ శాఖల అధికారులు మండలంలో బోయలపల్లి గురిజేపల్లో గ్రామాలలో గ్రామసభలు నిర్వహించారు. ముందుగా మండల వ్యవసాయ అధికారి నీరజ మాట్లాడుతూ, మండలంలో ఎక్కడా కూడా యూరియా కొరత లేదని అన్ని రైతు సేవ కేంద్రాలలో తగినంత యూరియా నిల్వలు ఉన్నాయని తెలియజేశారు.గ్రామంలో పంట సాగు చేస్తున్న ప్రతి రైతు తప్పనిసరిగా పంట నమోదు చేయించుకోవాలని సూచించారు. కౌలు రైతులు సంబంధిత రెవెన్యూ శాఖ ద్వారా కౌలు రైతు గుర్తింపు కార్డులు పొంది ఈ పంట నమోదు చేయించుకోవచ్చు.కంపెనీల ద్వారా మొక్కజొన్న మరియు పొగాకు పండించే రైతులు తప్పనిసరిగా కంపెనీల నుండి ఒప్పంద పత్రాలు తీసుకోవాలని సూచించారు. రైతులు ఎవరు కూడా నల్ల బర్లీ పొగాకు సాగు చేయవద్దని సూచించారు. ఎవరైనా నల్ల బర్లీ పొగాకు సాగు చేసినా లేదా ప్రోత్సహించినా వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. అనంతరం రైతులతో కలిసి సాగు చేసిన పంటలను క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. ప్రస్తుతం ప్రత్తి పంట గూడ మరియు కాయ దశలో ఉంది ఉంది. మిరప పంటలో ఎకరానికి 15 నుండి 20 జిగురు అట్టలను అమర్చడం ద్వారా తామర పురుగుల ఉధృతిని తగ్గించవచ్చు. మిరప పొలం చుట్టూ రెండు వరసలు జొన్న విత్తడం వలన కూడా రసం పీల్చే పురుగుల బెడద కొంతవరకు తగ్గించవచ్చు.అనంతరం పొగాకు నారు మడిని సందర్శించడం జరిగింది. నారుమడి యజమానితో రైతులందరికీ కూడా తప్పనిసరిగా ఒప్పంద పత్రాలు అందజేయాలని తెలియజేశారు. మండలంలో రైతులు పొగాకు సాగును తగ్గించుకోవాలని సూచించారు.ప్రత్యామ్నాయం గా మొక్క జొన్న మరియు మినుము పంట సాగు చేసుకోవాలని అన్నారు. పొలం గట్ల మీద మరియు పొలంలో కలుపు మొక్కలు లేకుండా చూసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామ వ్యవసాయ సహాయకులు మరియు రైతులు పాల్గొన్నారు.

# విశ్వనాధపురం మరియు వెల్లంపల్లి గ్రామాలలో పొలం పిలుస్తుంది



**త్రిపురాంతకం సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** త్రిపురాంతకం మండలంలోని వెల్లంపల్లి మరియు విశ్వనాధపురం గ్రామాల్లో మండల వ్యవసాయ అధికారి బి సంగమేశ్వరరెడ్డి అధ్యక్షతన పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించడం అయినది ఈ కార్యక్రమంలో భాగంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ఆయా గ్రామాల్లో పండించే పంటల గురించి అడిగి తెలుసుకున్నారు. పంట వేసిన ప్రతి రైతు పంటల నమోదు తప్పనిసరిగా చేపించుకోవాలని చెప్పారు. పంట నమోదు చేసుకున్న వారికే ప్రకృతి వైపరీత్యాల వల్ల ఏదైనా నష్టం వాటిల్లితే ప్రభుత్వం ద్వారా వచ్చే ఇన్పుట్ సబ్సిడీలకు అర్హులని తెలిపారు.అలాగే వెల్లంపల్లి గ్రామంలో వరి పొలాలను పరిశీలించటం జరిగింది. వరి పంటలో ఆకు చుట్టూ పురుగు, రసం పీల్చే పురుగులను గమనించారు, ఆకు ముడత యూరియా అధిక మోతాదులో వాడకం వలన సక్రమించినది అని తెలపటం జరిగింది, దీని నివారణకు యూరియా వాడకం తగ్గించమని తెలపటం జరిగినది, యూరియా కు ప్రత్యామ్నాయం గా నానో యూరియా వాడుకోవాలి అని సూచించారు. ఆకు ముడత కు, రసం పీల్చే పురుగు నివారణకు ముందస్తు చర్యగా, కార్టాఫ్ గుళికలు లేదా క్లోర్పైరిపాస్ 5%వీ%/ లీటర్ నీటిలో వేసుకుని పిచికారీ చేసుకున్నట్లు అయితే కొంత వరకు పురుగు ఉధృతి తగ్గించుకోవచ్చని తెలిపారు, అదే విధంగా మండల వ్యవసాయ అధికారి మాట్లాడుతూ ప్రతి రైతు మోతదు కు మించి ఎరువులు వాడరాదు అని తెలపటం జరిగింది, ఎక్కువ మోతదు లో ఎరువులు వాడటం ద్వారా పురుగుల ఉధృతి ఎక్కువ అయి పంటకు నష్టమే కానీ లాభం చేకూరదు అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు సొరకాయల జాషువా, మాదసి వెంకటేశ్వర్లు,మరియు గ్రామ రైతులు,పెద్దలు పాల్గొన్నారు.

## ప్రకృతి. బతుకమ్మ

నల్ల నల్లని మబ్బులోచ్చే తల తల మెరుపులోచ్చే డల్లులు డల్లులు గా వానొచ్చే మట్టిలోన వాన బుడగ మట్టి వాసన గుబాలించే పచ్చ గడ్డి పులకరించే పల్లెటూళ్లకు అందమోచ్చే ఇంటి ముందు లేగ దూడ కాలు దిద్ది రెంక లేసే చెరువులోని చేప పిల్ల చెంగు చెంగు న ఎగర సాగె చిగురు ఆకులతో చెట్టు చేమ రంగు రంగు ల పూత పూసే పల్లె కంచెకే అందం వచ్చే బతుకమ్మ పండగొచ్చే ఆడ బిడ్డ పుట్టి ఇంటికి ఒచ్చే రంగు రంగు ల పూలు తెచ్చి భక్తి శ్రద్ధలతో బతుకమ్మ పేర్చి ఆట పాటలతో గౌరమ్మ ను పూజించే గౌరమ్మ, పూజలతో బతుకమ్మ పాటలతో పల్లె తల్లి మురువంగా చల్లనైన గౌరమ్మను గంగమ్మ వొడిలో చేర్చగా అంతులేని ఆనందం తో గంగమ్మ మురువంగ పల్లె బిడ్డలకు వరములు ఇచ్చే బతుకమ్మ వడిలో చేరగా ఉరి చెరువుకు అందమొచ్చే రచయిత షేక్ జానిమియా సిల్క్ నగర్ ఆలేరు యాదాద్రి భువనగిరి జిల్లా

## బాధిత కుటుంబాన్ని కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ ...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** నాగిరెడ్డిపేట మండలం గోపాల్ పేట్ గ్రామంలో అనారోగ్యంతో కొన్ని రోజుల క్రితం మరణించిన రాజంపేట పోచయ్య కుటుంబాన్ని ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ మంగళవారం పరామర్శించారు. అదే గ్రామానికి చెందిన రాజంపేట యాదగిరి కొద్దిరోజుల క్రితం విద్యుత్ షాక్ కి గురై చికిత్స పొందుతున్న యువకుడిని పరామర్శించి ఆర్థిక సాహాయం అందించడం జరిగింది. అనంతరం వెంకంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ సుభాకర్ రెడ్డి గారి తల్లి మరియు జలాల్ పూర్ గ్రామ మాజీ సర్పంచ్ ధారబోయిన కృష్ణ గారి తల్లి మరణించడం జరిగింది. పైన తెలిపిన వారి ఇంటికి వెళ్లి కుటుంబాలను ఎల్లారెడ్డి మాజీ ఎమ్మెల్యే జాజాల సురేందర్ పరామర్శించారు. ఈ కార్యక్రమాలలో నాగిరెడ్డి మండల బిఆర్ఎస్ నాయకులు గుర్రాల సిద్దయ్య, వంశీకృష్ణ గౌడ్, మంగళ యాదగిరి, సంతోష్ గౌడ్, వెంకటరెడ్డి, హనుమంత్ రెడ్డి, కాంత్ రెడ్డి, మోతే శ్రీనివాస్,ఫరీద్, లక్ష్మీకాంతం తదితరులు పాల్గొన్నారు.

## దోమకొండ ఉప తహసిల్దార్ కు సన్మానం...



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** దోమకొండ సెప్టెంబర్ 16 ఆంధ్రప్రభ. దోమకొండ ఉప తహసిల్దార్ రేఖకు మాజీ జెడ్పిటిసి సభ్యులు తీగల తిరుమల గౌడ్. పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు సీతారాం మధు సీనియర్ కాంగ్రెస్ నాయకుడు అబ్రబోయిన రాజేందర్ లు శాలువా కప్పి సన్మానించారు. రేఖకు ఎమ్మార్వో గా పదోన్నతి రాగా ఆమెను శాలువాతో కప్పి సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంతోష్ రెడ్డి. అబ్రబోయిన రాజేందర్. రేషన్ డీలర్ మల్లారెడ్డి పాల్గొన్నారు.

## అమరవీరులకు నివాళులు అర్పించిన సిపిఐ నేతలు







**బీబీనగర్ సెప్టెంబర్ 16. (అఖండభూమి న్యూస్):** తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల పోరాట ఫలితమే నేటి తెలంగాణ అని సిపిఐ జిల్లా నాయకులు ఎండి ఇమ్రాన్ అన్నారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, బీబీనగర్ మండలంలోని బ్రాహ్మణపల్లి గ్రామంలో కమ్మిడి కోదండరామిరెడ్డి అలియాస్ పెద్దన్న, కులను శివారెడ్డి ల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అనేక ఆటుపోట్లను ఎదుర్కొని నైజాం నవాబును కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో తరిమి కొడితే, పోరాటంతో సంబంధంలేని నేటి మతోన్మాదులు చరిత్రను వక్రీకరించేందుకు చేస్తున్న కుట్రలపై విరుచుకుపడ్డారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటానికి నిజమైన వారసులు కమ్యూనిస్టులు మాత్రమేనని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కార్యదర్శి కాశపాక దయాకర్, సహాయ కార్యదర్శి సార కృష్ణ, ఏఐటియుసి జిల్లా సహాయ కార్యదర్శి ఘనబోయిన వెంకటేష్, నాయకులు ఉప్పునూతల నరసింహ, చీరే అంజయ్య, కడెం బీరప్ప, వడ్డే సాయిలు, చేరే కిష్టయ్య, తదితరులు పాల్గొన్నారు....

## అపరిశుభ్రతకు నిలయంగా మారిన రాజీవ్ గృహకల్ప

ప్లాస్టిక్ కవర్లలో చెత్తాచెదారాలు పడేస్తున్న కాలనీవాసులు....

అంతు చిక్కని రోగాలతో ఆసుపత్రులను ఆశ్రయిస్తున్న ప్రజలు...





**రంగారెడ్డి సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** అపరిశుభ్రతకు నిలయంగా శేరిలింగంపల్లి 106 డివిజన్ మారిందని, కాలనీవాసులు వాపోతున్నారు, కొంతమంది అంతుచిక్కని రోగాల బారిన పడి ప్రైవేట్ ఆస్పత్రులను ఆశ్రయిస్తున్నట్లు సమాచారం, దగ్గు తుమ్ము, ఛాతిలో నొప్పి, పడిశము, లాంటి జబ్బులు ప్రబలుతున్నాయని స్థానికులు భయాందోళనకు గురవుతున్నారు, గత నాలుగు నెలల నుండి దోమల నివారణ కోసం స్ప్రే చేయకపోవడంతో ఇండ్లలోకి దోమలు ప్రవేశించి కాలనీవాసులను అనేక రోగాలకు గురి చేస్తున్నాయి, ఇవి ఈ విషయమై సంబంధిత డిప్యూటీ కమిషనర్ కు సలాం తెలంగాణ టీవీ జర్నలిస్ట్ వినతిపత్రం సమర్పించగా వెంటనే స్పందించి సిబ్బందిని పంపించారు, అయినా 82 బ్లాక్ లో ఉన్న రాజీవ్ గృహకల్పలో దోమల బెడద తగ్గలేదని ప్రజలు వాపోతున్నారు, అధికారుల స్పందించి పొగతో వచ్చే మిషిన్ ను పంపించాలని అధికారులను కోరుతున్నారు, లేని పక్షములో ప్రజలు రోగాల బారిన పడే అవకాశాలు స్పష్టంగా కనిపిస్తున్నాయని, ప్రజల ఆరోగ్యాలు కాపాడడానికి దోమల నివారణ స్ప్రే మిషన్లను పంపించి ప్రజల ఇబ్బందులను కాపాడే బాధ్యత ఎంతైనా ఉందన్నారు. జిహెచ్ఎంసి అధికారులు స్పందించి... చెత్తాచెదారాలు ఇంట్లో మధ్యలో వేసిన వారిపై జరిమానా శిక్ష విధించాలి... ఇండ్ల మధ్యలో కొంతమంది అవగాహన లేని వారు ప్లాస్టిక్ కవర్లలో కుళ్లిపోయిన ఆహార పదార్థాలు, పడవేయడంతో అందులో దోమలు పుట్టి ప్రజలపై వాలడంతో అనేక రోగాల బారిన పడుతున్నారు, అవగాహన చేసుకోలేని కొంతమంది ఇలాగ ప్రవర్తించిన వారిపై శిక్షతో పాటు జరిమానా విధించాలని నియోజకవర్గ ప్రజలు కోరుతున్నారు

## ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ద్వారా వరద బాధితులకు సహాయం

– జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** మంగళవారం జిల్లా కలెక్టర్ గాంధారి మండల కేంద్రంలోని రైతు వేదికలో వరద బాధితులు 67 మందికి దుప్పట్లు, బెడ్షీట్లు, చీరలు, దొవతులు, టవల్స్ తో కూడిన కిట్లను ఇండియా రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ సభ్యులతో కలిసి అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రకృతి వైపరీత్యాలు సంభవించినప్పుడు మరియు ఇతర ఆపద సమయంలో ఇండియన్ రేస్ కార్ రెడ్ క్రాస్ సొసైటీ సహాయం అందిస్తుందని అన్నారు. జిల్లాలో ఇటీవల సంభవించిన భారీ వరదల ప్రభావానికి గురైన బాధితులను ఆదుకునేందుకు జిల్లాకు సహకారం అందించాలని కోరగా వెంటనే స్పందించి జిల్లాకు సుమారు 8 లక్షల రూపాయల విలువైన 400 దుస్తులు మరియు దుప్పట్ల తో కూడిన కిట్లను, దెబ్బతిన్న ఇండ్లను కప్పుకోవడానికి 100 టార్పాలిన్ కవర్లను అందజేశారని సహాయ సామాగ్రిని పంపించిన రెడ్రా సొసైటీ రాష్ట్ర శాఖకు మరియు ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా చైర్మన్ రాజన్న మరియు సభ్యులకు ధన్యవాదాలు తెలిపారు. నిన్న రాజంపేట,బిక్నూర్, బిబిపేట మరియు దోమకొండ మండలాల్లో సహాయ కిట్లను అందజేశామని ఈరోజు గాంధారి, ఎస్ ఎస్ నగర్, రామారెడ్డి మరియు పల్వంచ మండలాల్లో పంపిణీ చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి ఆర్డీవో పార్థసింహారెడ్డి, స్థానిక తాసిల్దార్, ఎంపీడీవో, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## జామాయిల్ సాగుతో ఆదివాసుల భూములు దోపిడి గిరిజన సంక్షేమ పరిషత్ ఆందోళన



**రంపచోడవరం నియోజకవర్గం సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా ఏజెన్సీ చట్టాలను తుంగలో తొక్కుతూ గిరిజన యేతరులు ఆదివాసుల భూములను దోచుకుంటున్నారని, వారిని మోసం చేసి ఒకరినొకరు తగలబెట్టి లాభాలు పొందుతున్నారని ఆదివాసి సంక్షేమ పరిషత్ తీవ్రంగా ఆగ్రహం వ్యక్తం చేసింది. మంగళవారం ఎటపాకలో జరిగిన ఆదివాసి సంక్షేమ పరిషత్ సమావేశంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కుంజ శ్రీను మాట్లాడుతూ, నందిగామకు చెందిన ఒక గిరిజన యేతరుడు ఏజెన్సీలో వందల ఎకరాల్లో జామాయిల్ సాగు చేస్తున్నాడని ఆరోపించారు. "ముందుగా చిన్న మొత్తాల్లో డబ్బు ఇచ్చి ఆదివాసులను వశపరచుకుని, తిరిగి చెల్లించలేని స్థితిలో వారిని బెదిరించి వారి భూముల్లో జామాయిల్ సాగు చేస్తున్నాడు. గతంలో కుసుమనపల్లి గ్రామంలో 150 ఎకరాల వరకు సాగు చేసి గ్రామస్తులను మోసం చేసిన ఘటన ఉంది. ఆ సమయంలో అధికారులకు పలు ఫిర్యాదులు చేశారు. కానీ ఆ తర్వాత కొత్త కొత్త ప్రాంతాల్లో మళ్లీ అదే పద్ధతిలో మోసాలు కొనసాగుతున్నాయి" అని ఆయన పేర్కొన్నారు. కుంజ శ్రీను తెలిపారు, ఇప్పుడు పట్టుచీర, విస్సాపురం, ఎర్రబోరు, పూసగూడెం, వినాయకపురం, మాధవరావుపేట, బండి రేవు, నల్లకుంట, గర్భకుంట, కన్నాపురం ప్రాంతాల్లో వందల ఎకరాల్లో జామాయిల్ సాగు జరుగుతోందని. కుసుమనపల్లిలో కొంతమంది ఆదివాసులను తన చెంత చేర్చుకుని వారిని ఇతర ఆదివాసులపై తిప్పి వేస్తున్నాడని ఆయన ఆరోపించారు. కొంతమంది భూములు ఇవ్వడానికి నిరాకరించగానే పోలీస్ కేసులతో బెదిరిస్తున్నాడని, ఒక ఆదివాసి ప్రజాప్రతినిధిపై కూడా బెదిరింపులు చేసి ఎటపాక పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు దాఖలు చేశారని ఆయన వెల్లడించారు. "ఆదివాసులను మోసం చేస్తూ మరోవైపు కేసులు పెడుతూ భయభ్రాంతులకు గురిచేస్తున్న ఇలాంటి గిరిజన యేతరులపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసులు నమోదు చేయాలని మేము ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నాం. ఆదివాసి కుటుంబాల్లో రక్త సంబంధాలు తెగిపోతున్నాయి. ఇది అన్నిటికీ కారణం ఆ వ్యక్తే. రాజకీయ అండతో పబ్బం గడుపుకోవాలని ప్రయత్నిస్తున్నాడు. కానీ ఆదివాసి సంక్షేమ పరిషత్ ఊరుకోదు" అని కుంజ శ్రీను హెచ్చరించారు. త్వరలోనే ఈ వ్యవహారాన్ని ఉన్నతాధికారులకు, జాతీయ షెడ్యూల్ తెగల కమిషన్‌కు ఫిర్యాదు చేయనున్నట్టు ఆయన తెలిపారు. ఆదివాసులు తమ చట్టాలపై అవగాహన పెంచుకోవాలని, ఏజెన్సీ భూముల్లో నాన్ ట్రైబల్స్‌కు వ్యాపారం, సాగు చేసే హక్కు లేదని గుర్తు చేశారు. "ప్రభుత్వం ఇచ్చిన పోడు పట్టాలు జీవనాధార పంటలకు మాత్రమే. జామాయిల్ వంటి వాణిజ్య పంటలు భూమిని నాశనం చేస్తాయి. కాబట్టి ఆదివాసులు మోసపోకూడదు. కొంతమంది ఆదివాసులే నాన్ ట్రైబల్స్ చెంత ఉండి తమ జాతినే ఇబ్బందులకు గురి చేస్తున్నారు. వారిని కూడా తగిన బుద్ధి చెబుతాం" అని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో సర్పంచ్ మోసం రాజులు, ఇర్ప రాజమ్మ, సోందే నాగేశ్వరరావు, ఇర్ప రమణ, సత్యమ్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

## స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ చేసిన మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా

ముఖ్య అతిథిగా పాల్గొన్న మార్కెట్ మునిసిపల్ చైర్మన్ షేక్ రఫాని లు







**చిలకలూరిపేట సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్) :** ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో క్యూఆర్ కోడ్ తో ఉన్న స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా చిలకలూరిపేట పట్టణంలోని 10 వ వార్డులో ఈ కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ముఖ్య అతిథులుగా పాల్గొన్న వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ షేక్ కరిముల్లా పాల్గొని, లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు.అనంతరం ఆయన ఇంటింటి తిరిగి కార్డులను అందజేశారు.ఈ సందర్భంగా చైర్మన్ షేక్ కరిముల్లా మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రేషన్ కార్డులను స్మార్ట్ రేషన్ కార్డులుగా మార్చి లబ్ధిదారులకు అందజేసే కార్యక్రమం జరుగుతుందని తెలిపారు. స్మార్ట్ రేషన్ కార్డులు క్యూఆర్ కోడ్‌తో అధునాతన సాంకేతికతను కలిగి ఉన్నాయని, ఇవి పారదర్శకత మరియు సమర్థవంతమైన సేవలను అందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని ఆయన వివరించారు.ఈ కార్డుల ద్వారా లబ్ధిదారులకు సులభంగా రేషన్ సరుకులు అందుతాయని, అలాగే వ్యవస్థలో లోటుపాట్లను తగ్గించి, సేవలు మరింత వేగవంతం అవుతాయని చైర్మెన్ షేక్ కరిముల్లా పేర్కొన్నారు. మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మెరుగైన సేవలు అందించడమే లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలు చేపడుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ షేక్ రఫాని. వార్డు కౌన్సిలర్ బేరింగ్ మౌలాలి.పట్టణ అధ్యక్షులు పఠాన్ సమద్ ఖాన్. పట్టణ పార్టీ ప్రధాన కార్యదర్శి మద్దుమాల రవి.క్లస్టర్ ఇంచార్జి షేక్ కరిముల్లా. జిల్లా టీడీపీ నాయకులు ఎస్ ఎం కమల్ భాష.మాజీ కౌన్సిలర్ అబ్దుల్ రౌఫ్.వార్డు అధ్యక్షులు షేక్ అజహరుద్దీన్. వార్డు సెక్రటరీ షేక్ దరియా వలి. జిల్లా.పట్టణ వార్డు తెలుగుదేశం పార్టీ నాయకులు. తుపాకుల అప్పారావు. షేక్ అబ్దుల్ మజీద్. షేక్ అమీర్ హంజా.షేక్ కరిముల్లా .మజారుద్దీన్.అమర రమాదేవి. మధురూన్ బి. మదర్ బి.అమరామణి. షేక్ జాన్ పిరా.సయ్యద్ సలాం. నాగుర్ షరీఫ్.షేక్ మస్తాన్ వలి .సర్దార్ .బడే మియా.సాదిక్. కాలేషా .మున్నా, రెహ్మాన్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యాసంస్థల బంద్ పై తెలంగాణ ప్రభుత్వం తుది నిర్ణయం...



ప్రభుత్వం ఇచ్చిన హామీతో కళాశాలలయజమాన్యాలు. బంద్ విరమించుకున్నాయి.

**రంగారెడ్డి సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణలోని ప్రైవేట్ ప్రొఫెషనల్, డిగ్రీ కళాశాలలు, ఇతర విద్యాసంస్థలు చేపట్టిన నిరవధిక బంద్‌కు బ్రేక్ పడింది. ప్రభుత్వం ఇచ్చిన హామీతో ఆయా కళాశాలల యాజమాన్యాలు బంద్ ను విరమించుకున్నాయి, ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలలో 600 కోట్ల రూపాయలను వారం రోజుల్లోగా విడుదల చేస్తామని ప్రభుత్వం హామీ ఇచ్చింది. మిగిలిన 600 కోట్ల రూపాయల మొత్తాన్ని కూడా దీపావళిలోగా అందజేస్తామని ప్రభుత్వం వెల్లడించింది. దీంతో బంద్ ను ఉపసంహరించుకోవాలని నిర్ణయించాయి.సోమవారం ప్రారంభమైన ఈ నిరవధిక సమ్మె.. రాత్రి నాటికి ముగిసినట్టయింది. నేటి నుంచి ఆయా కళాశాలలు, విద్యాసంస్థలన్నీ కూడా యథావిధిగా పని చేయనున్నాయి. ఈ విషయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. ప్రైవేట్ ప్రొఫెషనల్, డిగ్రీ కళాశాలలు, విద్యాసంస్థల యజమానులు, ప్రతినిధులతో ఏర్పాటైన తెలంగాణ ఉన్నత విద్యాసంస్థల సంఘాల సమాఖ్యతో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు, విద్యాశాఖ అధికారులు.. సోమవారం రోజంతా చర్చలు జరిపారు. ప్రైవేటు కళాశాలలకు ఫీజు రీయింబర్స్‌మెంట్ కింద మొత్తం 8,000 కోట్ల రూపాయలను చెల్లించాల్సి ఉంది. గత ఏడాది రూ. 1,207 కోట్ల టోకెన్లు జారీ అయినప్పటికీ, ఆ మొత్తాన్ని విడుదల చేయలేదు. దీన్ని వెంటనే విడుదల చేయాలంటూ విద్యాసంస్థల సమాఖ్య ఈ బంద్ కు పిలుపునిచ్చిన విషయం తెలిసిందే. మంత్రుల కమిటీతో సమావేశం సందర్భంగా పలు అంశాలు చర్చకు వచ్చాయి. ప్రభుత్వం గతంలో మంజూరు చేసిన 1,207 కోట్ల రూపాయల గురించి ప్రస్తావించారు. ఈ మొత్తంలో 700 కోట్ల రూపాయలను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ మొత్తంలో ప్రైవేటు ప్రొఫెషనల్ కళాశాలలకు రూ. 500 కోట్లు, ప్రైవేటు డిగ్రీ కళాశాలలకు రూ. 200 కోట్లు కేటాయించాలని విజ్ఞప్తి చేశాయి. చర్చల అనంతరం ప్రభుత్వం 600 కోట్ల రూపాయలను వారం రోజుల్లోగా విడుదల చేయడానికి అంగీకరించింది. మిగిలిన 600 కోట్ల రూపాయలను దీపావళికి నాటికి విడుదల చేయడానికి అంగీకరించింది. ఈ రూ.600 కోట్లు ఇప్పటికే జనరేట్ అయిన టోకెన్‌లకు సంబంధించినవని, భవిష్యత్తులో బకాయిలు పేరుకుపోకుండా చెల్లింపులను క్రమబద్ధీకరిస్తామని భట్టి విక్రమార్క తెలిపారు. విద్యారంగానికి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని ఆయన పేర్కొన్నారు.

## తెలంగాణ సాయుధ వార్షికోత్సవాలను ఘనంగా నిర్వహించాలి



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ కార్యాలయం ముందు తెలంగాణ రైతంగ సాయుధ పోరాట యోధుడు. పనిహారం రంగాచారి విగ్రహాన్ని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు పశ్య పద్మ మంగళవారం ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా తెలంగాణ సాయుధ వార్షికోత్సవ సందర్భంగా కామారెడ్డి జిల్లా ప్రాంతవాసి రంగాచారి గారికి ఘనంగా నివాళులర్పించడం జరిగింది. అనంతరం ఆమె మాట్లాడుతూ. తెలంగాణ సాయుధ వార్షికోత్సవాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహించాలని ఆమె అన్నారు. 4000 మంది తమ ప్రాణాలను అర్పించారని, లక్షలాది ఎకరాల భూమిని నిరుపేదలకు కమ్యూనిస్టు పార్టీ నాయకత్వంలో పంపిణీ చేయడం జరిగింది. కౌలు రైతులు తాము సాగు చేసుకుంటున్న భూములపై హక్కుదారులుగా గుర్తించబడ్డారని 10 లక్షల ఎకరాల భూమిని పేదలకు పంచి 3000 గ్రామాలను విముక్తి చేసిన చరిత్ర కమ్యూనిస్టులదని . కమ్యూనిస్టుల పోరాట ఫలితంగా వెట్టిచాకిరి రద్దు చేయాలన్నారు. భూ సంస్కరణ చట్టాలను నిజం రాజును ఓడించిన చరిత్ర కమ్యూనిస్టులదని ఆమె గుర్తు చేశారు. నిజాంకు వ్యతిరేకంగా పోరాటంలో బిజెపి పాత్ర ఎలాంటి లేదని అన్నారు. పోరాటాన్ని హిందూ ముస్లిం. మధ్య జరిగిన గొడవగా చిత్రీకరించి ప్రయత్నం కేంద్ర ప్రభుత్వము చేస్తుందని ఆమె అన్నారు. తెలంగాణ సాయుధ పోరాట వారసులు కామారెడ్డి జిల్లా ప్రాంతవాసి రంగాచారిని అలాంటి వారసులు కమ్యూనిస్టులని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు తెలంగాణ రైతంగ సాయుధ పోరాట వారోత్సవాలను నిర్వహించాలన్నారు. కేంద్ర ప్రభుత్వాలను రాష్ట్ర ప్రభుత్వాలను ఆమె డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యురాలు. పశ్య పద్మ , సిపిఐ రాష్ట్ర సీనియర్ నాయకులు వివిఎల్ నరసింహారెడ్డి . సిపిఐ రాష్ట్ర నాయకులు కంజర భూమన్న , సిపిఐ కామారెడ్డి జిల్లా కార్యదర్శి . ఎల్ దశరథ్. సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి పి బాలరాజు. జిల్లా కార్యవర్గ సభ్యులు రాజమణి, దేవయ్య ,ఈశ్వర్ బాల్రాజ్. సాయ గౌడ్ ,హనుమాన్లు, సాయిలు, రాజిరెడ్డి ,లక్ష్మణ్, ప్రవీణ్ ,రాజశేఖర్ ,సంపత్, రాములు, వెంకట్ గౌడ్ , సిపిఐ కార్యకర్తలు పాల్గొన్నారు.

## సామాన్యులచే బంధుకులు పట్టించిన మహోత్తర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటం

సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జహంగీర్....





**ఆలేరు సెప్టెంబర్ 16. (అఖండభూమి న్యూస్):** వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో సామాన్యులచే బంధుకులు పట్టించి, దొరల గడీలను కూల్చిన ఘనత ఎర్రజెండాదేనని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మహమ్మద్ జహంగీర్ అన్నారు. మంగళవారం నాడు యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు మండలంలోని కొలనుపాక, గుండ్లగూడెం, శ్రీనివాసపురం, పటేల్ గూడెం, కాలేరు పట్టణ కేంద్రాలలో అమరవీరుల స్మారక స్థూపాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం మండల కార్యదర్శి దూపటి వెంకటేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ వీర తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో ఆలేరు ప్రాంతం ఎంతో కీలక భూమిక పోషించిందని గుర్తు చేశారు. ఆలేరు ప్రాంతంలోని గుండ్లగూడెం, శ్రీనివాసపురం పటేల్ గూడెం, కులను పాక గ్రామాలకు చెందినటువంటి పోరాట యోధులను, సాయుధ పోరాట వారోత్సవాలలో భాగంగా స్మరించుకోవడం అదృష్టమని అన్నారు. ఈ ప్రాంత ప్రజల బానిసత్వాన్ని, వ్యక్తి చాకిరి విముక్తి కోసం బాంచన్ నీ కాల్మొక్త అన్న బడుగు జనం చే బంధుకులు పట్టించి, నిజాం నవాబును తరిమికొట్టారని చెప్పారు. 10 లక్షల ఎకరాల భూములను పేదలకు పంచి, జాబీర్దారుల, భూస్వాముల, జమీందారుల దోపిడిని అరికట్టిన చరిత్ర ముమ్మాటికీ కమ్యూనిస్టులదేనని స్పష్టం చేశారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుల స్ఫూర్తిని నేటి యువత ఉనికి పుచ్చుకొని, రూపాంతరం చెందుతున్న దోపిడికి వ్యతిరేకంగా పోరాటాలు నిర్వహించాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట వారసులుగా ప్రకటించుకునే హక్కు ఎర్ర జెండా వారసులదేనని తెలిపారు. నేడు చరిత్రను వక్రీకరిస్తూ, రజాకార్లకు తొత్తులుగా వ్యవహరించిన నేతలు విలీనం, విమోచనమని ప్రజలను గందరగోళ పరిస్థితులకు నెట్టివేస్తున్నారని ఆరోపించారు. తెలంగాణ సాయుధ రైతాంగ పోరాటంలో దాదాపు 4,000 మంది అమరవీరులను పొట్టన పెట్టుకున్న చరిత్ర నైజాం సర్కార్దే అని గుర్తు చేశారు. రాలేదు ప్రాంతంలో ఆనాటి నైజాం నవాబుకు వ్యతిరేకంగా పెద్ద ఎత్తున నిరసన ప్రదర్శన నిర్వహిస్తున్న ఏసి రెడ్డి నరసింహారెడ్డి నాయకత్వంలో జరుగుతున్న ప్రదర్శన పై, ఆలేరు రైల్వే గేటు ప్రాంతంలో ఆనాటి రజాకా సైన్యం దాడిలో రోండ్ల పుల్లయ్య, పూసలోజు వీరయ్య, ఎలగందుల లక్ష్మీనరసయ్య, బిర్రు నారాయణ, నూతి నరసయ్య, చిన్నం సాయిలు అక్కడికక్కడే అమరులు అయ్యారని తెలిపారు. ఆ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఏసిరెడ్డి నరసింహారెడ్డి తొడ నుండి బుల్లెట్ దూసుకెళ్లిన, ఆయన రజాకార్ల వ్యతిరేకంగా తన పోరాటాన్ని ఆపలేదని చెప్పారు. ఆయన నిరంతరం ప్రజా సమస్యలపై పనిచేసి, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎమ్మెల్యేగా ఎన్నికై, ప్రజా ఉద్యమాలు నిర్వహించాలని వివరించారు. ఈనాడు పాలక పక్షాలు భూమికోసం, భుక్తి కోసం, వెట్టిచాకిరి విముక్తి కోసం జరిగిన తెలంగాణ సాయుధ రైకంగా పోరాటాన్ని హిందూ, ముస్లింల పోరాటంగా వక్రీకరించడం వారి అవివేకానికి నిదర్శనమని అన్నారు. మతోన్మాదుల కుట్రలను కమ్యూనిస్టులు తిప్పి కొట్టాల్సిన ఆవశ్యకతను గుర్తు చేశారు. ఈ సందర్భంగా పటేల్ గూడెం, శ్రీనివాసపురం గ్రామాలకు చెందిన వీర తెలంగాణ సాయుధ పోరాట వీరులైన ఏసిరెడ్డి నరసింహారెడ్డి, బొమ్మకంటి లక్ష్మీ నరసయ్య, గ్యార బాలయ్య, ఎంటిక రాములు, కొండం నర్సిరెడ్డి, గ్యార సిద్దయ్య, దూసరి సత్తయ్య ల స్మారక విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. కొలనుపాక లోని ఆరుట్ల దంపతులు, ఇతర పోరాటయోధుల స్మారక విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మాటూరి బాలరాజ్, జిల్లా నాయకులు ఎంఎ ఇక్బాల్, గడ్డం వెంకటేష్, మండల నాయకులు జూకంటి పౌల్, నల్లమాస తులసయ్య, ప్రజానాట్యమనది జిల్లా కార్యదర్శి ఈర్లపల్లి ముత్యాలు, శివ, లావుడియా రాజు, పిక్క గణేష్, మొరిగాడి రమేష్, మిట్ట శంకరయ్య, రావణ్, బొమ్మకంటి బాలరాజు, వడ్డమైన వెంకటేష్, ఘనగాని మల్లేష్, చెక్క పరశురాములు, మిట్ట బిక్షపతి, నిడికొండ వాలి, కొండం సుధాకర్ రెడ్డి, శివ, శ్రీమాన్, బర్ల సిద్ధులు, కళ్యాణ్, గ్యార అండాలు, మల్లమ్మ, యాదగిరి, నరసయ్య, తదితరులు పాల్గొన్నారు.

# శివన్నగూడెం రిజర్వాయర్ డిస్ట్రిబ్యూటరీ నెట్వర్క్ పై సర్వే చేసి డిపిఆర్ సిద్ధం చేయండి



**హైదరాబాద్ సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** మునుగోడు నియోజకవర్గంలోని మర్రిగూడ మండలం శివన్నగూడ రిజర్వాయర్ పనులపై సంబంధిత ఇరిగేషన్ శాఖ అధికారులు,రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం సభ్యులతో హైదరాబాదులోని తన నివాసంలో సమీక్ష సమావేశం నిర్వహించారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు శ్రీ కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి గారు..శివన్న గూడెం రిజర్వాయర్ పనులు 80 శాతం పూర్తయినప్పటికీ రిజర్వాయర్ కింద డిస్ట్రిబ్యూషన్ నెట్వర్కు పనులు మొదలుకాలేదని వెంటనే రిజర్వాయర్ కింద డిస్ట్రిబ్యూషన్ నెట్వర్క్ పై సర్వే చేసి డిపిఆర్ సిద్ధం చేయాలన్నారు..శివన్న గూడెం రిజర్వాయర్ ని నిర్మిస్తున్నప్పటికీ ఆ రిజర్వాయర్ లోకి ఎక్కడినుండి నీటిని తరలించాలని ఆలోచన గత ప్రభుత్వం చేయలేదని గుర్తు చేశారు..తాను చొరవ తీసుకొని సంబంధిత మంత్రి,నీటి పారుదల శాఖ ఉన్నత స్థాయి అధికారుల తో చర్చించి మహబూబ్నగర్ జిల్లాలోని ఎదుల్ల రిజర్వాయర్ నుండి శివన్నగూడ రిజర్వాయర్ కు నీటిని తరలించేలా 1800 కోట్ల రూపాయలతో పరిపాలన అనుమతులు తీసుకొచ్చామన్నారు..ఎదుల్ల రిజర్వాయర్ నుండి శివన్నగూడెం రిజర్వాయర్కు నీటిని తరలించే పాయింట్ వద్ద ఎఫ్ఎస్ఎల్ (%ఖీబశ్రీశ్రీ ఒబజాజాశ్రీఎ ావజవశ్రీ%, పూర్తి సరఫరా స్థాయి) 437.375 గా నిర్ధారించగా..అక్కడి ఇంజనీర్లు దానిని 440 ఎఫ్ఎస్ఎల్ గా ఉండాలని పట్టుబడుతున్నారని గౌరవ ఎమ్మెల్యే దృష్టికి తీసుకురాగా..ఎట్టి పరిస్థితుల్లో 440 ఎఫ్ ఎస్ ఎల్ కి ఒప్పుకునేది లేదని,నిర్ణయించిన 437 ఎఫ్ఎస్ఎల్ నుండే నీటిని తరలించేలా చర్యలు తీసుకువాలని అధికారులను ఆదేశించారు అవసరమైతే నేను ప్రభుత్వంతో మాట్లాడతానని తెలిపారు..నియోజకవర్గంలోని నారాయణపూర్ చౌటుప్పల్ మండలం ప్రజల తాగునీటితో అవసరాలతో పాటు మల్కాపురంలో తెలంగాణ రాష్ట్ర మౌలిక సదుపాయాల సంస్థ(%ు+××జ%) ఏర్పాటుచేసిన పారిశ్రామిక పార్కు కూడా తాగునీటిని అందించేలా శాశ్వత పరిష్కారం కోసం ఇప్పటికే శివన్నగూడెం రిజర్వాయర్ నుండి తాగునీరు అందించడానికి సుమారు 1200 కోట్ల రూపాయలతో ప్రణాళికలు సిద్ధం చేశారు..ఆ పనుల పురోగతిపై చర్చించారు.. వర్షాకాలంలో మూసీ నదిలోకి వృధాగా వెళుతున్న జలాలను ఒడిసిపట్టి వాటిని చౌటుప్పల్ మండల సాగునీటి అవసరాల కోసం వాడుకోవడానికి చిన్న మూసి నుండి లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు పనుల కోసం సర్వే చేసి డిపిఆర్ సిద్ధం చేయాలన్నారు. చిన్న మూసి వాగు నుండి మూసి నదిలోకి వృధాగా వెళ్తున్న వర్షపు నీరును లిఫ్ట్ చేసినట్లయితే చౌటుప్పల్ మండలంలోని కొన్ని గ్రామాలు సస్యశ్యామలమయ్యే అవకాశం ఉందని రిటైర్డ్ ఇంజనీర్లు ఫోరం సభ్యులు గౌరవ ఎమ్మెల్యే గారికి తెలపడంతో వెంటనే పనులు మొదలు పెట్టాలని ఇరిగేషన్ అధికారులను ఆదేశించారు..ఈ సమీక్ష సమావేశంలో మాల్ ఎస్ ఈ.శ్రీనివాసరెడ్డి,మర్రిగూడెం ఈ.ఈ రాములు,చండూరు డి.ఈ కాశీంలతో పాటు తెలంగాణ రిటైర్డ్ ఇంజనీర్ల ఫోరం సభ్యులు శ్యాం ప్రసాద్ రెడ్డి,సత్తిరెడ్డి ఇంద్రసేనారెడ్డి లు పాల్గొన్నారు...

# ఘనంగా సంగీత విద్వాంసురాలు సుబ్బలక్ష్మి 89వ జయంతి

**బాల్కొండ నియోజకవర్గం సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల కేంద్రంలో మంగళవారం నాడు భారతరత్న అవార్డు పొందిన తొలి సంగీత విద్వాంసురాలు: పండార్కర్ అమర్ రావు, కంకణాల రాజేశ్వర్ కర్ణాటక సంగీత విద్వాంసురాలు, ప్రఖ్యాత గాయని, నటి, మదురై షణ్ముఖ వడివు ఎం.ఎస్.సుబ్బలక్ష్మి 89వ జయంతి సందర్భంగా శ్రీ రాఘవేంద్ర ఆర్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ ఆధ్వర్యంలో మంగళవారం భీంగల్ పట్టణంలోని శ్రీరామ్ నగర్ లో సుబ్బలక్ష్మి జయంతి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. సుబ్బలక్ష్మి చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా శ్రీ రాఘవేంద్ర ఆర్ట్స్ అండ్ కల్చరల్ సొసైటీ వ్యవస్థాపక అధ్యక్షుడు పండార్కర్ అమర్ రావు, ప్రధాన కార్యదర్శి కంకణాల రాజేశ్వర్ మాట్లాడుతూ భారత దేశంలోని మద్రాస్ ప్రెసిడెన్సీ లో గల మధురైలో వీణ విధ్వంసరాలు షణ్ముఖ వడియార్ అమ్మాల్, సుబ్రహ్మణ్య అయ్యర్ దంపతులకు 16 సెప్టెంబర్ 1916లో ఎంఎస్ సుబ్బలక్ష్మి జన్మించారు. తల్లి సంగీత విద్వాంసరాలు. అమ్మమ్మ వయోలిన్ విద్వాంసురాలు. సుబ్బలక్ష్మి చిన్న వయస్సులోనే కర్ణాటక సంగీతం, హిందుస్తానీ సంగీతంలో శిక్షణ పొందింది. తల్లి సాధారణ రంగస్థల కళాకారిని. సుబ్బలక్ష్మి 1927లో 11 ఏళ్ల వయస్సులో తిరుచిరాపల్లి లోని రాక్ ఫోర్ట్ ఆలయంలోని వంద స్తంభాల హాల్లో సుబ్బలక్ష్మి తమ మొదటి బహిరంగ ప్రదర్శన ఇచ్చింది. ప్రముఖ కవయిత్రి, జాతీయ నాయకురాలు సరోజినీ నాయుడు సుబ్బలక్ష్మిని "భారత దేశ నైటింగేల్" అని పిలిచారు. సుబ్బలక్ష్మి 1954లో పద్మభూషణ్, 1956లో సంగీత నాటక అకాడమీ అవార్డు, 1968లో సంగీత కళానిధి, 1974లో రామన్ మెగ సెసే అవార్డు, 1975లో



పద్మవిభూషణ్, సంగీత కళా శిఖామణి, 1988లో కాళిదాస్ సమ్మాన్, 1990లో ఇందిరా గాంధీ అవార్డు, 1998లో భారతరత్న అవార్డులతోపాటు ఎన్నో రివార్డులు కూడా పొందారు. తిరుమల తిరుపతి దేవస్థానాల ఆస్థాన విధ్వాంసురాలిగా సత్కరించారు. డిసెంబర్ 18, 2005న ఎమ్మెస్ సుబ్బలక్ష్మి స్మారక తపాల బిళ్ళను



విడుదల చేశారు. తిరుపతిలోని పూర్ణకుంభం సర్కిల్ వద్ద 28 మే 2006లో సుబ్బలక్ష్మి కాంస్య విగ్రహాన్ని ఆవిష్కరించారని అండార్కర్ అమర్ రావు, కంకణాల రాజేశ్వర్ లు అన్నారు. 88 ఏళ్ల వయస్సులో డిసెంబర్ 11 2004న సుబ్బలక్ష్మి పరలోక ప్రాప్తి పొందారు ఈ కార్యక్రమంలో భీమ్గల్ పట్టణం కి చెందిన కళాకారులు మేధావులు పాల్గొన్నారు.

# ప్రభుత్వాన్ని అనేక సమస్యలతో చుట్టుముడుతున్నది ఎవరు...?



## నిరసనలు. ధర్నాలు.ఆరోగ్యశ్రీ, కళాశాలల యజమాన్యాలు,

## ప్రభుత్వం పైన పగ పట్టిందెవరు...?

## 10 సంవత్సరాల పాలనలో ఏం చేశారు...?

**రంగారెడ్డి సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** తెలంగాణ ప్రభుత్వాన్ని ఇప్పుడు అనేక సమస్యలు చుట్టుముట్టినట్టు కనిపిస్తోంది. ఒకేసారి కొన్ని వర్గాలు నిరసనలు, ఆందోళనలకు దిగడం. సేవలను నిలిపివేస్తామని చెప్పడం ఇప్పుడు పలు అనుమానాలకు తెరలేపింది.

ముఖ్యంగా ఇప్పుడు తెలంగానలో కాలేజీలు తాము ఇక సేవలను కొనసాగించలేమని చెబుతూ ఇప్పటికే బంద్ నిర్వహించాయి. ప్రభుత్వం వెంటనే ఫీజు రీయింబర్స్మెంట్ నిధులను విడుదల చేయాలంటూ డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్ చేయకపోతే కాలేజీలు మూసేస్తామని వార్నింగ్లు.. రాష్ట్రంలో ప్రతిఏటా 12.50 లక్షల మంది ఫీజు రీయింబర్స్మెంట్ పొందుతున్నారు. ఇందులో 5 లక్షల మంది కొత్తవాళ్ళు ఉంటారు. అన్ని కోర్సులకు కలిపి ఏటా 2 వేల 350 కోట్లు ఫీజు రీయింబర్స్మెంట్ కింద చెల్లించాల్సి ఉంటుంది. ఇప్పటివరకు ఎస్సీ, ఎస్టీలకు ఎంత ర్యాంకు వచ్చినా పూర్తి ఫీజు రీయింబర్స్ చేస్తున్నారు. బీసీలకు మాత్రం 10 వేల లోపు ర్యాంకు వస్తేనే ఇంజనీరింగ్లో మొత్తం చెల్లిస్తున్నారు. ఆపై ర్యాంకులకు 35 వేలు మాత్రమే ఇస్తారు. అయితే ఇప్పటికే మంజూరైన 12 వందల కోట్లను వెంటనే విడుదల చేయాలన్నది కాలేజీల డిమాండ్.

### ఆరోగ్యశ్రీ సేవలను ఆపేస్తామన్న ప్రైవేట్ హాస్పిటల్స్..

ఓ వైపు ఈ ఆందోళనలు కొనసాగుతున్న సమయంలోనే మరో సమస్య వచ్చింది. అదే ప్రైవేట్ హాస్పిటల్స్లో ఆరోగ్య శ్రీ సేవలను నిలిపివేస్తామంటూ ప్రకటన. ఆరోగ్య శ్రీ బకాయిలు చెల్లించకపోవడంతో.. తమ సేవలను నిలిపివేయనున్నట్లు ప్రైవేట్ నెట్ వర్క్ హాస్పిటల్స్ అసోసియేషన్ ప్రకటించింది. మంగళవారం అర్ధరాత్రి నుంచి ఈ సేవలను నిలిపివేయనున్నట్లు వెల్లడించింది. ఆరోగ్య శ్రీ సేవల ద్వారా ప్రైవేట్ ఆసుపత్రులకు 1400 కోట్లు చెల్లించాల్సి ఉందని తెలిపింది.

### మెట్రో సేవలను కొనసాగించలేమన్న ఎల్ అండ్ టీ..

ఇక మరో సమస్య.మెట్రో నగరం ఇటు చివర నుంచి అటు చివరకు సునాయసంగా ప్రయాణించేందుకు మెట్రో ఇప్పుడు ఎంతో అవసరం. కానీ మెట్రో సేవలను ఇక తాము కొనసాగించలేమంటోంది ఎల్ అండ్ టీ. ఇప్పటికే దీనికి సంబంధించి కేంద్రానికి లేఖ కూడా రాసింది. ఇప్పటికే ఆర్థికంగా చాలా ఇబ్బందులను ఎదుర్కొంటున్నామని.. ఇక తమ వల్ల కాదని చెబుతోంది ఎల్ అండ్ టీ. గత కొన్నాళ్లుగా వరుసగా నష్టాలు రావడం.. భారీ మొత్తంలో బకాయిలు పెండింగ్ ఉండటం వల్ల.. మెట్రో రైళ్లను నడపడం కష్టంగా ఉందని.. కొన్ని రోజుల క్రితమే ఎల్ అండ్ టీ కేంద్రానికి లేఖ రాసింది.

### ప్రభుత్వం బకాయిలు చెల్లించడం లేదన్న ఎల్ అండ్ టీ

ప్రభుత్వం నుంచి రావాల్సిన బకాయిలు ఆలస్యం అవుతున్నాయి. ఇటు టికెట్లపై వచ్చే ఆదాయం రైళ్ల నిర్వహణకు చాలడం లేదు. దీంతో మెట్రో రైళ్లు నడపడం తమకు కష్టంగా ఉన్నట్లు నిర్మాణ కంపెనీ వెల్లడించింది. విద్యుత్ చార్జీలు, ఉద్యోగుల జీతాలు, నిర్వహణ ఖర్చులు, ఇతర ఖర్చులన్నీ కలిసి ఆర్థికంగా భారంగా మారిందని చెబుతోంది. మెట్రో తొలి దశలోని తమ ఈక్విటీ వాటాను కేంద్రం లేదా రాష్ట్ర ప్రభుత్వానికి అమ్మేందుకు రెడీగా ఉన్నామని తెలిపింది. ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేందుకు వ్యూహాత్మకంగా కుట్ర జరుగుతుందా? అన్నీ బాగానే ఉన్నాయి. కానీ ఇవన్నీ ఒకేసారి జరగడంపై ఇప్పుడు అనేక అనుమానాలు తలెత్తుతున్నాయి. ఇంతకాలం సైలెంట్గా ఉన్నవాళ్లు ఇప్పుడెందుకు గొంతెత్తున్నారు? ప్రభుత్వాన్ని ఇరకాటంలో పెట్టేందుకు వ్యూహాత్మకంగా కుట్ర జరుగుతుందా? అనే అనుమానాలు మొదలయ్యాయి.

# విద్యార్థులు క్రీడాలో రాణించాలి



**సూర్యాపేట, సెప్టెంబర్ 16,(అఖండ బూమి న్యూస్):** విద్యార్థులు క్రీడలో రాణించాలని వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేణారెడ్డి అన్నారు. మంగళవారం సూర్యపేట జిల్లా కేంద్రం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో అండర్ 14,17 సూర్యాపేట నియోజకవర్గం స్థాయి జరిగిన కబడ్డీ పోటీలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ. కబడిలో రాణించడం ద్వారా ఉజ్వల భవిష్యత్తు ఉంటుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం క్రీడాలకు పెద్దపీట వేస్తుందన్నారు. చదువుతోపాటు క్రీడాలను సమానంగా చూడాలన్నారు. ప్రతిరోజు కొంత సమయాన క్రీడాల కేటాయిస్తే జ్ఞాపకశక్తి, ఏకాగ్రత పెరుగుతుందన్నారు. విద్యార్థులు సెల్ ఫోన్ లను వాడవద్దని దాని వలన జీవితాలు ఆగం అవుతాయని తెలిపారు. ఈరోజు అండర్ 14, 17 నియోజకవర్గ స్థాయి కబడ్డీ క్రీడాలు జరుగుతున్నాయని, గెలుపొందిన క్రీడాకారులను ఈనెల 17వ తేదీన నామవరంలో జరిగే జిల్లాస్థాయి కబడి క్రీడాలో పాల్గొంటారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్జీఎఫ్ సెక్రటరీ ఎం కిరణ్ కుమార్, కే వెంకటేశ్వర్లు, గడ్డం వెంకటేశ్వర్లు ఐతగాని శ్రీనివాస్, ప్రమీల, సునీత, లింగాల రవి, చారి, మైసయ్య, వ్యాయామ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

# వేణుగోపాలస్వామి కృప ప్రజలందరిపై ఉండాలి

## వేణుగోపాలస్వామి దేవాలయంలో ఉట్లు కొట్టే కార్యక్రమం పాలవెల్లిని ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి.





**సూర్యాపేట, సెప్టెంబర్ 17,(అఖండ బూమి న్యూస్):** శ్రీ వేణుగోపాలస్వామి కృపా కటాక్షాలు సూర్యాపేట పట్టణ ప్రజలందరిపై ఉండాలని సూర్యాపేట మార్కెట్ కమిటీ చైర్మన్ కొప్పుల వేనారెడ్డి అన్నారు. శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకల్లో భాగంగా మంగళవారం రాత్రి సూర్యాపేట జిల్లా కేంద్రంలోని వేణుగోపాలస్వామి దేవాలయంలో ఏర్పాటు చేసిన ఉట్లు కొట్టే కార్యక్రమంతో పాటు పాలవెల్లి బూరెల మూకుడు ను ప్రారంభించి మాట్లాడారు. 40 సంవత్సరాలుగా ఆండాల్ గోష్టి భక్త బృందం ఆధ్వర్యంలో ఈ ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. యాదవ సోదరులు భక్తులు పెద్ద ఎత్తున పాల్గొనడం ఆనందంగా ఉందన్నారు. వేణుగోపాల స్వామి కృపతో ఆలయ అభివృద్ధితో పాటు ప్రజలందరూ క్షేమంగా ఆయురారోగ్యాలతో ఉండాలని ఆ వేణుగోపాలస్వామిని వేడుకుంటున్నట్లు తెలిపారు. ఆలయ వేడుకలకు అంతరాయంగా ఉన్న ట్రాన్స్ఫార్మర్ను మార్పించడంతోపాటు ఆలయ అభివృద్ధికి తన పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని అన్నారు. అనంతరం యాదవ సోదరులు భక్తులు ఉత్సాహంగా ఉల్లాసంగా ఉట్లు కొట్టి పాలవెల్లి బూరెల మూకుడు ను అందుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్దగట్టు చైర్మన్ పోలెబోయిన నరసయ్య యాదవ్, మాజీ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ కెక్కిరేణి శ్రీనివాస్, పట్టణ పార్టీ అధ్యక్షుడు అంజద్ అలీ, ఆలయ ప్రధాన అర్చకులు నల్లన్ చక్రవర్తుల మురళీధరచార్యులుతో పాటు కాంగ్రెస్ నాయకులు, ఆండాళ్ గోష్టి భక్త బృందం, యాదవ సోదరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# రాజీవ్ గృహకల్పను హైదరాబాద్ నగరపాలక సంస్థలో చేర్చాలి

## మంచినీటి ఎద్దడితో సతమతమవుతున్న కాలనీవాసులు...

## వాటర్ బిల్లులు చెల్లించలేక కూలీల గోస...



**శేరిలింగంపల్లి సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** శేరిలింగంపల్లి 106 డివిజన్ లోని కాంగ్రెస్ పార్టీ నిరుపేదల కోసం రాజీవ్ గృహకల్ప ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు మంజూరు చేసింది, ఇదే అతనుగా భావించిన కొంతమంది ఇతర జిల్లాల నుండి వచ్చి కొన్ని ఇండ్లను కబ్జాలకు గురిచేసింది, వీళ్ళ పేరు పైన కనీసం పట్టా సర్టిఫికెట్ రాలేవని తేల్చి చెప్పవచ్చు, ఇటీవల నీటి కొరత ఏర్పడడంతో కాలనీవాసులకు ఇబ్బందులు ఎదురయ్యే అవకాశం ఉందని తెలుస్తుంది, హైదరాబాద్ నగరపాలక సంస్థలో రాజీవ్ గృహకల్పను కలుపుకోవాలని ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు, ఇక్కడ నూతనంగా నగరపాలక జిహెచ్ఎంసి సిబ్బంది వాటర్ విడుదల చేయడానికి, ప్రభుత్వం బాధ్యతలు వహించి ప్రజల గోడు వినాలని విజ్ఞప్తి చేస్తుంది, నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి ఇలాంటి సమస్యలపై తక్షణమే చర్యలు తీసుకోవాలని అలాగే రాష్ట్ర ముఖ్యమంత్రికి వినతి పత్రం సమర్పించడం జరుగుతుందని కాలనీవాసులు స్పష్టంగా తెలిపారు, స్థానికంగా ఇక్కడ ఉన్న కూలి ప్రజలు వాటర్ బిల్లులు కట్టలేక సతమతం అవుతున్నారని ప్రభుత్వమే వాటర్ బిల్లులను భరించాలాని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. 82 బ్లాక్ లలో ఉన్న ప్రజల సమస్యను ముఖ్యమంత్రి పరిష్కరించాలని విజ్ఞప్తి చేస్తున్నారు

# బడా భీంగల్ గ్రామపంచాయతీ కార్యాలయం ముట్టడించిన కాలోని వాసి మహిళలు



**బాల్కొండ నియోజకవర్గం సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల్ గ్రామంలో సోమవారం నాడు కాలనీలో నివాసం ఉంటున్న మహిళలు అనేక అవస్థలు చెందుతున్నారని పంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదని ఈరోజు గ్రామపంచాయతీకి ముట్టడించడం జరిగింది వర్షాకాలంలో మురికి కాలువలు తీయకపోవడం మురికి నీళ్లు కాలువ నీళ్లు చెరులాగా నిండిపోవడం వల్ల నివాసం ఉన్న ఇంట్లో చేరడంతో మహిళలు ఆగ్రహంతో పంచాయతీ సెక్రెటరీ కి నిలదీయడం జరిగింది వర్షకాలంలో అనేక రోగాలతో బాధపడుతున్నామని విశ్వ జ్వరాలు మా ప్రాణాల మీద వచ్చిందని పంచాయతీ అధికారులు పట్టించుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు వర్షాకాలంలో మురికి కాలువలు తీయడం గ్రామపంచాయతీ బాధ్యత అని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు దోమల వలన పిల్లలకు అనేక రోగాలు వస్తున్నాయని మురికి కాలువల వలన మురికి నీళ్లు ఇంట్లోకి వస్తున్నాయని ఎన్నో సార్లు చెప్పిన అధికార యంత్రాంగం చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారని మహిళలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు ఇప్పటికైనా అధికారులు మా సమస్యని మాకు మేలు చేయాలని మేము భీంగల్ మండల్ ప్రత్యేక అధికారి%ట% ఎంపీడీవో గారిని కోరుతున్నాం . మా కాలనీలో మురికి కాలువలు శుభ్రం చేయకపోతే గ్రామపంచాయతీ ముట్టడించి తాళం వేస్తామని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు ఈ ముట్టడి కార్యక్రమంలో కాలోనికి సంబంధించిన మహిళలు పెద్దలు పాల్గొన్నారు

# ఆరోగ్యశ్రీ సేవలు బంద్ చేస్తే ప్రైవేటు ఆసుపత్రులపై ప్రజల తిరుగుబాటు... "

## సీఎంకు అండగా 33 జిల్లాల ప్రజలు...

## ప్రైవేట్ ఆస్పత్రులపై సీఎం నిఘ పెట్టాలి...



**రంగారెడ్డి సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుండి కొంతమంది తెర వెనుక దుష్ట శక్తులు.ధర్నాలు.బందులు. రైతులను అడ్డుపెట్టుకొని మాట్లాడడం. ఆరోగ్యశ్రీ పథకాలను బంద్ చేసినట్లు ప్రకటనలు చేయడం. ఫీజు రియంబర్స్మెంట్ లాంటి సమస్యలను అన్ని ఒకేసారి అడ్డంకులు తీసుకురావడంతో సొంత ఇంటి తల్లిదండ్రి కూడా చేయలేని వత్తిళ్లు తేకూడదని ప్రజలు చెబుతున్నారు, నూతనంగా ప్రభుత్వం గత ప్రభుత్వం 10 సంవత్సరాలు అల్లికి అల్లి పూజకు పూజ చేసి ప్రజల ఆస్తివాటాలను పంచుకోవడంలో తలకాయలు పగల కొట్టుకుంటుందని ప్రజలు విమర్శిస్తున్నారు, తెరవనుక దుష్టశక్తుల మాటలవిని కొంతమంది ధర్నాలు బందులు చేస్తామంటే సీఎం భయపడేది ఉండదు. ఉన్నది ఊసిపోవడానికి ఇలాంటి కార్యక్రమాలు చేస్తున్నారు. కొత్త వాళ్లను పెట్టుకుంటారు. అంతే తప్ప మిగిలింది ఏమీ లేదు పెన్షన్ కూడా దక్కదు. సీఎంతో మంచి గుణవంతులుగా ఉండి పని చేయించుకోవాలి తప్ప రోడ్ లెక్కితే ప్రజలే బుద్ధి చెప్పే సమయం ఆసన్నమైందని స్పష్టంగా చెప్పవచ్చు. ఇంట్లో చింతకాయ తొక్కుతిని బయటికి వెళ్లి మటన్ బిర్యానీ అడిగినట్లే ఉంది. ఇలాంటి సమస్యలు రిపీట్ అయితే పరిస్థితి ధర్నాలు చేసే వారికి ఉంటది ఇంకా.

# సీఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ చేసిన కాంగ్రెస్ నాయకులు





**బాల్కొండ నియోజకవర్గం సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** నిజామాబాద్ జిల్లా బాల్కొండ నియోజకవర్గం భీంగల్ మండల కేంద్రంలో మంగళవారం నాడు కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో సీఎం ఆర్య చెక్కుల పంపిణీ కార్యక్రమం నిర్వహించబడినది మండల అధ్యక్షుడు బొద్దిరే స్వామి మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజల కోసం పనిచేస్తుందని కాంగ్రెస్ పార్టీ పేద ప్రజల కోసం అండగా ఉంటదని భీమ వ్యక్తం చేశారు భీంగల్ మండల కేంద్రానికి చెందిన 8 మంది లబ్ధిదారులకు సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేయడం జరిగింది లబ్ధిదారులు సీఎంఆర్ఎఫ్ చెక్కులు సాంక్షన్ చేయించిన బాల్కొండ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ముత్యాల సునీల్ కుమార్ కి కృతజ్ఞతలు తెలిపారు యూరియా పై చేస్తున్న ఆరోపణలకు మండల అధ్యక్షుడు సామి మాట్లాడుతూ యూరియాకుర్త అనేది రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం కాదని కేంద్ర ప్రభుత్వాన్ని రైతుల పట్ల నిర్లక్ష్యమని యూరియా అందజేసేది మనకు కేంద్రమని రాష్ట్ర ప్రభుత్వం చేతుల్లో ఏం ఉండదని తోటి రైతులకు తెలియజేశారు తెలంగాణకు ద్రోహం చేస్తున్న కేంద్ర ప్రభుత్వం అని తెలియని అమాయక ప్రజలకు తప్పు సమాచారం ఇచ్చి రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వానికి చెడు ఆలోచనతో నాయకులు సామాన్య రైతులకు తప్పుదోవ పట్టిస్తున్నారు రైతులు అర్థం చేసుకుని విషయం ఏందంటే యూరియా కేంద్రం చేతిలో ఉంటది . రాష్ట్ర ప్రభుత్వం ఏం చేయలేక కేంద్రాన్ని ఎన్నోసార్లు ఉత్తరాలు రాసిన నిర్లక్ష్యం చేస్తున్నారని సామీ చెప్పడం జరిగింది ప్రజలు ఇప్పటికైనా కండ్లు తెరిచి వాస్తవాలు తెలుసుకోవాలని చెప్పారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు బొదిరే స్వామి,పట్టణ అధ్యక్షులు జేజే నర్సయ్య,యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షులు నాగేంద్రబాబు,ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అనంతరావు, లక్ష్మణ్,సుంకరి సురేష్,మహేష్,నల్లూరి శీను,దినేష్,రాము,గంగా మణి,ఎంకమ్మ,దావీద్,ధనుష్ తదితరులు పాల్గొన్నారు.

అఖండ భూమి

బుధవారం 17-09-2025

## వరకట్నం వేధింపులు తాళలేక వివాహిత ఆత్మహత్య



**యర్రగొండపాలెం సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** వరకట్నం వేధింపులు తాళలేక ఎలకపాటి లిడియా కిరణ్ (27) వివాహిత తన ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న సంఘట మండలంలోని మొగుళ్లపల్లి గ్రామంలో చోటుచేసుకుంది.పోలీసులు తెలిపిన వివరాల మేరకు ఎలకపాటి సీమోను,లిడియా కిరణ్ భార్యాభర్తలు తరచు సీమోను వరకట్నం కోసం తన భార్యను వేధిస్తూ ఇబ్బందులు పెడుతున్నాడని ఒత్తిడి తట్టుకోలేక లిడియా కిరణ్ ఆత్మహత్య చేసుకుందని మృతురాలి అన్న కడింటి వినోద్ కుమార్ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై చౌడయ్య తెలిపారు.మృతురాలికి ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## హత్యాయత్నం కేసులో ఏడేళ్లు జైలు శిక్ష

**జి.మాడుగుల సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** కుటుంబ కలహాలతో భార్య పై హత్య యత్నం చేసిన కేసులో భర్త కు ఏడేళ్లు జైలు శిక్షతో పాటు 10 వేలు జరిమానాను విశాఖ పట్టణం అరవ ఏ డి జే కోర్టు విధించినట్లు జి.మాడుగుల సిఐ శ్రీనివాస్ తెలిపారు. గత ఏడాది భర్త సారె కొండబాబు భార్య సత్యవతిపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచాడని, అప్పట్లో బాధితురాలి తండ్రి మసాడి అప్పారావు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని, సాక్ష్యాదారాలు ప్రవేశపెట్టి ముద్దాయికి శిక్ష పేడేలా అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఏం. ఖజానా వాదించారని తెలిపారు. సరైన సాక్ష్యాలు పెట్టి శిక్ష పడేలా చూసిన జి.మాడుగుల సిఐ శ్రీనివాసరావు, ఎస్సై షణ్ముఖరావు లను పోలీసు ఉన్నతాధికారులు అభినందించారు.

## ప్రజాపనులశాఖ వర్క్ ఇన్స్పెక్టర్ మరియు జూనియర్ ఇంజనీర్ లేకుండా సుమారు 15 లక్షల రూపాయల నాసిరకం సిమెంట్ కాంక్రీట్ పనులా





**యానం సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** యానం నియోజకవర్గం అయిన బెజవాడ గార్డెన్ లో సుమారు 15 లక్షలరూపాయలతో మురికి కాలువలు- సిమెంటురోడ్ల పనులు జరుగుతుండగా అక్కడ పనుల నాణ్యత పరీక్షించవలసిన జూనియర్ ఇంజనీరు మరియు పనుల పరిశీలకుడు(వర్క్ ఇన్స్పెక్టర్)కాంక్రీటు పనులు జరుగుచోట ఇరువురు అధికారులు లేక నాణ్యతలేని పనులు జరుగుతున్నాయని పలువురు ప్రజలు తెలిపారు..అలాగే అక్కడ ప్రజా పనులశాఖలో పనిచేసే పితాని నేరేళ్లుని అఖండ భూమి పత్రిక విలేఖరి అడగగా వర్క్ ఇన్స్పెక్టర్ మరియు జూనియర్ ఇంజనీరు ఇక్కడ లేరా అని ప్రశ్నించగా,వర్క్ ఇన్స్పెక్టర్ నేనేనని ఏమి కావాలో చెప్పండని నేరేళ్ల చెప్పగా,మీపేరు ఏమిటి-మీరు ఏఉద్యోగి అని ప్రశ్నించగా నేను ఎం.టి. ఎస్ ఉద్యోగినని బదులిచ్చాడు... ఇక్కడ వర్క్ ఇన్స్పెక్టర్ మరియు జూనియర్ ఇంజనీర్ లేకుండా ఎలా కాంక్రీట్ పనులు చేస్తున్నారని నేరేళ్లను ప్రశ్నించగా మధ్యాహ్నం 12:30 అయినది వర్క్ ఇన్స్పెక్టర్ వస్తారని బదులిచ్చిన పితాని నేరేళ్ల..

## ముసురుమిల్లి రైతు భరోసా కేంద్రంలో యూరియా పంపిణీ %-% రైతుల అవసరాలకు తగినంత సరఫరా చేయాలంటూ విజ్ఞప్తి



**రంపచోడవరం, సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** అల్లూరి సీతారామరాజు జిల్లా రంపచోడవరం మండలం, ముసురుమిల్లి గ్రామంలో రైతుల వ్యవసాయ పనుల్లో ఎరువుల కొరత రాకుండా చూడాలని స్థానిక ప్రజాప్రతినిధులు ప్రభుత్వాన్ని కోరుతున్నారు. ముసురుమిల్లి గ్రామంలోని రైతు భరోసా కేంద్రంలో సోమవారం యూరియా ఎరువు బస్తాలను రైతులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ కోసు రమేష్ బాబు, ఎంపీటీసీ సభ్యుడు వంశి కుంజం మాట్లాడుతూ %-% "ముసురుమిల్లి ప్రాంత రైతుల అవసరాలకు దాదాపు 10 టన్నుల యూరియా అవసరమవుతుందని ముందస్తుగా తెలియజేశాం. అయితే ప్రథమ విడతలో కేవలం 3 టన్నులు మాత్రమే వచ్చాయి. మిగిలిన వాటిని త్వరలోనే రెండో విడతలో పంపిణీ చేస్తామని అధికారులు హామీ ఇచ్చారు. కాబట్టి రైతులు అర్థం చేసుకుని సహకరించాలని కోరుతున్నాం" అని తెలిపారు. ఈ కార్యక్రమంలో రైతులతో పాటు వార్డు సభ్యుడు సత్యనారాయణ పిసా, ఉపాధ్యక్షుడు నాగేశ్వరరావు, కార్యదర్శి శివ శంకర్, పంచాయతీ కార్యదర్శి రాంబాబు, హార్టికల్చర్ అసిస్టెంట్ సౌజన్య, మాజీ సీతపల్లి గుడి చైర్మన్ బొబ్బా శేఖర్ తదితరులు పాల్గొన్నారు. రైతులు మాట్లాడుతూ %-% పంటకాలంలో యూరియా వంటి ఎరువులు తగినంతగా అందుబాటులో ఉంటేనే పంటలు సమయానికి పుష్టిగా పెరుగుతాయని, ప్రభుత్వం ఈ విషయాన్ని పరిగణలోకి తీసుకుని తక్షణం చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## పారిశుద్ధ నిర్వహణపై మున్సిపల్ కమిషనర్ పీ.శ్రీహరిబాబు సమీక్ష సమావేశం





**చిలకలూరిపేట సెప్టెంబర్ 16 ( అఖండ భూమి న్యూస్ ):** పట్టణంలో పారిశుద్ధ్య నిర్వహణపై మున్సిపల్ కమిషనర్ పీ. హరిబాబు సమీక్షా సమావేశం నిర్వహించారు. వర్షాకాలం దృష్టిలో ఉంచుకొని పారిశుద్ధ్య పనులను మరింత మెరుగుపరచడంపై దృష్టి సారించారు. స్థానిక పురపాలక సంఘం కార్యాలయంలోని మున్సిపల్ కౌన్సిల్ సమావేశ మందిరంలో ఈ సమావేశం జరిగింది. శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, సచివాలయ సెక్రటరీలు మేస్త్రులతో , కమిషనర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వర్షాకాలంలో వ్యాధులు ప్రబలకుండా పటిష్ఠమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పట్టణంలోని అన్ని ప్రాంతాల్లోనూ చెత్తాచెదారం లేకుండా చూడాలని, మురుగు కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేయాలని సూచించారు. ప్రజలకు పారిశుద్ధ్యంపై అవగాహన కల్పించాలని, పరిసరాల పరిశుభ్రతకు అందరూ సహకరించేలా చూడాలని కమిషనర్ పీ. శ్రీహరిబాబు కోరారు.ఈ సమీక్షా సమావేశంలో శానిటరీ ఇనస్పెక్టర్ లు సి హెచ్. రమణారావు,సచివాలయ సెక్రటరీ లు, మేస్త్రీలు పాల్గొన్నారు.

## ద్విచక్ర వాహనం బోల్తా ఇద్దరికీ గాయాలు



**కొయ్యూరు అల్లూరి జిల్లా సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** మండలంలో బూదరాళ్ల సచివాలయం సమీపంలో బైక్ బోల్తా పడిన సంఘటనలో ఇద్దరు యువకులకు స్వల్ప గాయాలయ్యాయి. పాంగి ప్రభాకర్ (26) సాగిన మురళి (40) ద్విచక్ర వాహనంపై జి మాడుగుల మండలం వంజరి నుండి వస్తుండగా బూదరాళ్ల సమీపంలో బైకుఅదుపుతప్పి పడిపోవడంతో ఒకరికి ఎడమ చెయ్యి విరిగిపోయింది. దీంతో క్షతగాత్రులను స్థానికులు రాజేంద్రపాలెం ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించి వైద్య సేవలు అందించారు

## గోకవరం సీహెచ్‌సీలో గర్భిణీలు, రోగులకు పాలు పండ్లు పంపిణీ కంబాల శ్రీనివాసరావు సేవా కార్యక్రమం



**గోకవరం, సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్‌లో ప్రతి మంగళవారం విశేషమైన సేవా కార్యక్రమం కొనసాగుతోంది. విశ్వహిందూ ధర్మ పరిరక్షణ రామసేన అధ్యక్షులు, భారతీయ జనతా పార్టీ నాయకులు కంబాల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో గర్భిణీలు, చికిత్స కోసం వచ్చే రోగులకు పాలు, పండ్లు, రొట్టెలను ఉచితంగా పంపిణీ చేస్తున్నారు. సేవా కార్యక్రమాన్ని ఆయన సుమారు రెండేళ్ల క్రితం ప్రారంభించి నిరంతరంగా కొనసాగిస్తుండటం గోకవరం ప్రజల్లో విశేష స్పందన కలిగించింది. ఈ మంగళవారం కూడా ఆయన బృందం యథావిధిగా సెంటర్‌ను సందర్శించి, గర్భిణీలు మరియు రోగులకు పాలు, పండ్లు, రొట్టెలను అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆయన సిబ్బంది వెంకన్న, వీరబాబు, సూర్యప్రకాశ్ పాల్గొని పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామస్థులు కంబాల శ్రీనివాసరావు సేవాభావాన్ని అభినందిస్తూ, ఈ కార్యక్రమం మరింత కాలం కొనసాగాలని ఆకాంక్షించారు.

# వైద్య విద్యపై కూటమి కుట్ర

కాలేజీలను ప్రైవేటీకరించాలని చూస్తున్న ప్రభుత్వం

పేద వైద్య విద్యార్థుల ఆశలపై నీళ్లు చల్లే యోచనలో కూటమి.

వైయస్సార్సీపి జిల్లా ఆర్టిఐ విభాగం అధ్యక్షుడు కె.వి.రమణ.



**దేవరాపల్లి, సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** డాక్టర్ కావాలనే పేద విద్యార్థుల కలలను నాశనం చేసేందుకు కుటమి ప్రభుత్వం కుట్ర చేస్తోందని, జిల్లా వైఎస్సార్ సిపి ఆర్.టి.ఐ విభాగం అధ్యక్షుడు కె.వి. రమణ అన్నారు. మంగళవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ వైద్య విద్యకు మాజీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి అధిక ప్రాధాన్యత ఇచ్చారని, పేద విద్యార్థులకు మేలు చేసేందుకే రాష్ట్ర వ్యాప్తంగా వైఎస్ జగన్ 17 ప్రభుత్వ మెడికల్ కాలేజీలు తీసుకువచ్చారన్నారు. వాటిని ప్రైవేటీకరించాలని కూటమి ప్రభుత్వం కుట్ర చేస్తోందని మండిపడ్డారు. ప్రభుత్వం కక్షసాధింపుల్లో భాగంగా ప్రభుత్వ రంగంలోని 17 వైద్య కళాశాలలను ప్రైవేటుకు అప్పగించడానికి గ్రీన్ సిగ్నల్ ఇచ్చిందన్నారు. తొలి దశలో మార్కాపురం, మదనపల్లె, పులివెందుల, ఆదోని కాలేజీలను, రెండో దశలో అమలాపురం, బాపట్ల, పెనుకొండ, నర్సీపట్నం, పాలకొల్లు, కళాశాలల ప్రైవేటీకరణ చేయాలని నిర్ణయం తీసుకుందని పేర్కొన్నారు. ఆయా మెడికల్ కళాశాలలను ప్రైవేటుపరం కాకుండా అడ్డుకోవాల్సిన అవసరం ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. వైఎస్సార్ సీపీ ప్రభుత్వ హయాంలో 17 మెడికల్ కాలేజీల నిర్మాణానికి శ్రీకారం చుట్టి, అప్పటి ప్రభుత్వ హయాంలోనే 5 మెడికల్ కాలేజీల్లో అడ్మిషన్లు సైతం ప్రారంభించారన్నారు. నంద్యాల, మచిలీపట్నం, ఏలూరు, రాజమండ్రి, విజయనగరం మెడికల్ కాలేజీల్లో 2023 - 24లో ప్రారంభం కాగా, గతేడాది పాడేరు వైద్య కళాశాలల్లో తరగతులు ప్రారంభించారన్నారు. గడిచిన ప్రభుత్వంలో రూ.8,450 కోట్లతో మెడికల్ కాలేజీల నిర్మాణం చేపట్టగా, అన్నింటినీ ప్రైవేటుకు అప్పగించేందుకు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయంతో పేదలకు విద్యను ఎలా దూరం చేస్తున్నారనడాకి నిదర్శనంగా ఈ వ్యవహారం నిలుస్తుందని కె.వి.రమణ ఆవేదన వ్యక్తం చేశారు. పీపీపీ విధానం అంటూ కూటమి నాయకులు నిస్సిగ్గుగా పొంతనలేని మాటలతో ప్రజలను మోసం చేయడమేనని, ప్రతి ఒక్కరు రాజకీయాలకతీతంగా వ్యతిరేకించాలని కె.వి రమణ అన్నారు.

# జగన్ ఫేక్ ప్రచారానికి కూటమి ప్రభుత్వం ఫ్యాక్ట్స్ తో చెక్ పెడుతుంది : ప్రత్తిపాటి

జగన్ అసెంబ్లీలో లేవనెత్తే ప్రతి అంశానికి ప్రభుత్వం సమాధామిస్తుంది

చట్టసభల్ని గౌరవించకుండా మీడియా ముందు ఉపన్యాసాలిస్తే ఎలా?

అసెంబ్లికి వచ్చి తాను పేపర్ పులిని...సోషల్ మీడియాకే పరిమితం కాదని జగన్ నిరూపించుకోవాలి



చిలకలూరిపేట సెప్టెంబర్ 16 ( అఖండ భూమి న్యూస్):“ ప్రజలచే ఎన్నుకోబడిన వారు, ప్రజాసమస్యలపై చట్టసభల్లో గళం విప్పాలి. అది వారి బాధ్యత. జగన్ సహా ఆయన పార్టీ ఎమ్మెల్యేలు సభలకు రాకుండా బయట ఉపన్యాసాలిస్తూ పబ్బం గడుపుకుంటున్నారు. 18 వ తేదీ నుంచి ప్రారంభమయ్యే అసెంబ్లీ సమావేశాలకు 11 మంది వైసీపీ సభ్యులు హాజరై, రాష్ట్రంలోని సమస్యలపై తమకున్న చిత్తశుద్ధిని నిరూపించుకోవాలి. శాసనసభలో జగన్ లేవనెత్తే ఏ అంశంపైన అయినా చర్చించడానికి, వాస్తవాలు తెలియచేయడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉంది. వివేకాహత్య...మద్యం కుంభకోణం.. మెడికల్ కాలేజీలు..సూపర్ -6 సహా అన్ని అంశాలపై స్పష్టతనివ్వడమేగాక, 15 నెలల సుపరిపాలనపై జగన్.. వైసీపీ చేస్తున్న ఫేక్ ప్రచారానికి, కూటమిప్రభుత్వం ఫ్యాక్ట్స్ తో చెక్ పెడుతుంది. తనను గెలిపించిన పులివెందుల ప్రజలకు న్యాయం చేయడానికైనా జగన్ సభకు రావాలి. లేదా వారికి బహిరంగ క్షమాపణ చెప్పాలి. తనకు 40 శాతం ఓటర్ల మద్దతు ఉందనే జగన్.. అసెంబ్లీకి దుమ్మ కొడుతూ కావాలనే వారిని అవమానిస్తున్నాడు. సభలో అడుగుపెట్టి తాను పేపర్ పులిని కాదని.. సోషల్ మీడియాకు పరిమితం కాబోనని జగన్ ప్రజలకు తెలియచేయాలి.

**గెలిపించిన వారి తరుపున ప్రశ్నించము అనడం న్యాయమేనా?**

ప్రజలచేత, ప్రజల కొరకు, ప్రజల వలన పటిష్టమైన ప్రజాస్వామ్య వ్యవస్థలో చట్టసభల్లో గొంతెత్తకుండా, మీడియా సమావేశాలకు మాత్రమే పరిమితమై, ఉపన్యాసాలివ్వడాన్ని ప్రజలు ఎప్పటికీ హర్షించరనే నిజాన్ని జగన్ ..వైసీపీ ఎమ్మెల్యేలు గ్రహించాలి. ప్రజలపక్షాన అసెంబ్లీలో మాట్లాడని వారు.. ఆ ప్రజల సొమ్మును జీతంగా తీసుకోవడానికి ముమ్మాటికీ అనర్హులే. ప్రజలిచ్చిన గెలుపు కావాలి.. ఆ గెలుపుతో వచ్చే సకల సౌకర్యాలు అనుభవించాలి.. కానీ గెలుపుకు కారకులైన వారికోసం మాత్రం తాము పనిచేయము.. ప్రశ్నించము అనడం ఎంతవరకు న్యాయమో వారే ఆలోచించుకోవాలి. ప్రజలు ఇవ్వని ప్రతిపక్షహోదా ప్రభుత్వం ఎలా ఇస్తుందనే ఆలోచన లేకుండా, దానికోసమే పట్టుబట్టడం జగన్ అజ్ఞానమనుకోవాలి. గతంలో తాను తలుచుకుంటే చంద్రబాబుకు ప్రతిపక్ష హోదా లేకుండా చేస్తానన్నారు. అలాంటి వారు నేడు అదే హోదా కోసం ఆ నాయకుడినే వేడుకోవడం ఏ దేవుడి స్క్రిప్టో వారే చెప్పాలి ” అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో అభిప్రాయపడ్డారు.

## 69వ ఏ పి మండలస్థాయి క్రీడాపోటీలు అన్ని పాఠశాలలు పాల్గొనాలి: యంఇఓ లు

**యర్రగొండపాలెం సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** 69 వ ఆంధ్రప్రదేశ్ పాఠశాల క్రీడా పోటీలు మండలస్థాయి లో ఈనెల 18 %డ% 19 తేదీలలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల బోయలపల్లిలో నిర్వహించనున్నట్లు యంఇఓ ఆంజనేయులు తెలిపారు.మొత్తం వయసు ఆధారంగా మొత్తం 4 విభాగాలలో పోటీలు జరుగుతాయనీ బాలురు , బాలికలు రెండు విభాగాలుగా వుంటాయన్నారు.పోటీలలో పాల్గొనే విద్యార్థులు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలకు చెందిన వారు వుండాలనీ సంబంధించిన ప్రధానోపాధ్యాయులు వారు ధృవీకరణ చేయాల్సి వుంటుందన్నారు.మండలంలోని అన్ని ఉన్నత పాఠశాలలు మరియు కళాశాలల ప్రధానోపాధ్యాయులు , ప్రిన్సిపాల్ మరియు పి డీ లు ప్రత్యేక చొరవతీసుకుని విద్యార్థులను పోటీలకు పంపించి జిల్లా మరియు రాష్ట్రస్థాయిలో మండలానికి మంచి పేరు తీసుకురావాలన్నారు. పోటీలు ప్రధానంగా కబడ్డీ, ఖో ఖో, బాడ్మింటన్ ,వాలీ బాల్, చెస్ మరియు స్పోర్ట్స్ ఉంటాయి .మండలస్థాయి క్రీడాపోటీలకు బోయలపల్లి ఉన్నత పాఠశాల పి డీ శ్రీ నివాసులు కన్వీనర్ గాను ప్రధానోపాధ్యాయులు శ్రీ హేమ్లానాయక్ అధ్యక్షతన కార్యక్రమాలు నిర్వహించబడుతాయని యంఇఓ ఆంజనేయులు తెలిపారు.పోటీ కార్యక్రమాలకు సంబంధించిన ఏవైనా సందేహాలుంటే క్రింది నంబర్లు సంప్రదించవలసినదిగా తెలిపారు.

1) పిడి శ్రీనివాసులు 94949 98861

2 మత్తయి %జూవ్ 79818 26898

## ప్రమాద భరితంగా యానం చిల్డ్రన్స్ ఆడిటోరియం,బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి చెదలు, నిద్రమత్తులో ప్రజా పనులశాఖ-విద్యాశాఖ-ప్రాంతీయ పరిపాలన యంత్రాంగం.





**యానం సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** యానం మహాత్మా గాంధీ బాలుర హై స్కూల్లో ఉన్న చిల్డ్రన్స్ ఆడిటోరియంను కొన్ని సంవత్సరాల క్రితం సుమారు 60 లక్షల రూపాయలతో యానం ప్రజాపనులశాఖ ద్వారా నిర్మించడం జరిగినదని, అయితే సుమారు 2 సంవత్సరాల క్రితం మరలా రిపేరునిమిత్తం సుమారు 20 లక్షల రూపాయలతో ఏసీలు,నాసిరకం అట్ట సీలింగ్,వాలుగోడలకు అట్టలతో పనులు జరిగినదని,వర్షం వచ్చినప్పుడు ఆడిటోరియం లోపల గోడలద్వారా వర్షపు నీరుదిగుతూ సీలింగ్ మరియు వాలుగోడల అట్టలు తడిచి ఊడిపోతున్నాయని, ఆడిటోరియం లోపల దేశనాయకుల చిత్రపటాలు కూడా తడిచిపోతూ ఉన్నాయని, అదేవిధంగా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి చెదలుపట్టాయని, ఈ చిల్డ్రన్స్ ఆడిటోరియంలో ప్రభుత్వానికి సంబంధించిన కార్యక్రమాలు ఎన్నెన్నో జరుగుతున్నాయని, 17-9-25 బుధవారం సాయంత్రం జరగబోవు యానం పబ్లిక్ సర్వెంట్ కో-పరేటివ్ సొసైటీ మీటింగు కార్యక్రమం సమయంలో ఆడిటోరియంలో ఉన్న ఏవ్యక్తులపైన అయినా తడిచిపోయిన సీలింగులు మనిషి మీద పడితే ప్రమాదమని, అలాగే భారత రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ చిత్రపటం చెదలు పడితే అధికారుల కళ్లకు కనబడదం లేదా?? సంబంధిత అధికారులు నిద్రపోతున్నారా??అని పలువురు గుసగుసలు ఆడుకుంటున్నారు.

## పురుగుల తాగి యువకుడు ఆత్మహత్య.



**జి.మాడుగుల, సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** కుటుంబ కలహాలతో జోగుల పుట్టు గ్రామంలో ఒక యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్య కు పాల్పడ్డాడు. పోలీసుల అందించిన వివరాల ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. లోచలి నరేష్ 25 అనే యువకుడు భార్యతో గొడవ పడి పురుగుల మందు తాగాడు. పరిస్తితి విషమించడంతో 108 ద్వారా పాడేరు ఆసుపత్రికి కుటుంబ సభ్యులు తరలించారు, ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం ఉదయం మృతి చెందరాని తెలిపారు. బాధితుని తండ్రి బాలంనాయుడు పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్టు ఎస్సై కుమార్ బాబు తెలిపారు.

## గణపతి నవరాత్రులలో వైభవంగా అన్నదానం వేలాది మంది భక్తులు తీర్థప్రసాదం స్వీకరణ





**గోకవరం, సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** తూర్పుగోదావరి జిల్లా గోకవరం మండలం లో గణపతి నవరాత్రుల సందర్భంగా గోకవరం గ్రామంలోని డ్రైవర్స్ కాలనీ ప్రభుత్వ పాఠశాల వెనుక వీధిలో మంగళవారం అన్నదాన మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో గ్రామస్థుల సహకారంతో ఏర్పాటు చేసిన ఈ కార్యక్రమంలో భక్తుల సందడి నెలకొంది. ముఖ్య అతిథులుగా వైసీపీ రాష్ట్ర వాణిజ్య విభాగం కార్యదర్శి అక్షింతల రాజా, మండల ముస్లిం మైనారిటీ నాయకులు షేక్ వల్లి బాబా, నరాలశెట్టి నరసయ్య పాల్గొని స్వామివారి తీర్థప్రసాదం స్వీకరించారు. గణపతి నవరాత్రులను పురస్కరించుకొని తొమ్మిది రోజుల పాటు విగ్నేశ్వరునికి విశేష పూజలు నిర్వహించిన అనంతరం ఈ అన్నదానాన్ని నిర్వహించామని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సుమారు వెయ్యి మంది భక్తులు ఈ అన్నదానంలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదం స్వీకరించారు. గ్రామ ప్రజల అంకితభావం, కమిటీ సభ్యుల కృషితో కార్యక్రమం విజయవంతమైందని భక్తులు అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు షేక్ నదీమ్, శీలం బ్రదర్స్, బత్తిన వినోద్ కుమార్, పిండి శివ, తోట విజయ్, బదిరెడ్డి సంతోష్, రాగాల సాయి, పట్నాల సాయి, పిండి ఆనంద్, ఇనుమర్తి వీరేష్ తదితరులు చురుకుగా పాలుపంచుకున్నారు.

## మోహన్ రావు అధ్యక్షతన సిఐటియు మహాసభ



**కాట్రేనికోన సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** ఈరోజు సిఐటియు మండల మహాసభ విప్పర్తి మోహన్ రావు అధ్యక్షత జరిగింది ఈ కార్యక్రమానికి మండలంలో ఉన్న అంగన్వాడి ,ఆశ , మిడ్ డే మిల్ , స్కూల్ శానిటేషన్ వర్కర్స్, భవన నిర్మాణ కార్మికులు, కొబ్బరి వలపు, దింపు సంఘాల ముఖ్య నాయకత్వం పాల్గొని కార్మిక సమస్యలపై చర్చించడం జరిగింది. గత మహాసభ నుండి ఇప్పుడు వరకు మండల కన్వీనర్ రాంబాబు నివేదిక ప్రవేశపెట్టడం జరిగింది .అనంతరం ఒక్కొక్క సంఘాల నుండి మాట్లాడారు కార్యక్రమానికి సిఐటియు జిల్లా అధ్యక్షులు జి దుర్గాప్రసాద్ పాల్గొని మండలంలో ఎదుర్కొన్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. శానిటేషన్ వర్కర్లకు, మిడే మిల్ వర్కర్లకు గత నాలుగు నెలల నుండి జీతాలు లేక సతమతమవుతున్నారని నాయకుల దృష్టి కి తీసుకొచ్చారు. నాలుగేసి నెలలు ఇవ్వకుంటే వారి యొక్క కుటుంబాలు ఏ విధంగా బ్రతకాలని ఆవేదన వ్యక్తం చందరు.గెద్దనపల్లి ఆశ వర్కర్ మాదే మంగాదేవి 9 నెలల నుండి జీతం పడట్లేదని జిల్లా వైద్య శాఖ ఆఫీసర్ గారికి చెప్పినప్పటికీ సమస్య పరిష్కారం ఎందుకు జరగలేదని విమర్శించారు. అనంతరం మండల నూతన కార్యవర్గాన్ని మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు మండల కన్వీనర్ విత్తనాల రాంబాబు ,కో కన్వీనర్ విప్పర్తి మోహన్ రావు, సాపే దుర్గా మహేశ్వరి, బొంతు పార్వతి, వజ్రపు మల్లేశ్వరి ,గంజా సత్తిబాబు, అడబాల చంద్రశేఖర్, అయితా బత్తుల శ్రీనివాసరావు ,కొడమంచల శ్రీనివాస్, కమిటీ సభ్యులుగా ఎన్నుకోవడం జరిగింది.

## ఆత్మకూరులోని బాలికల గురుకుల పాఠశాలను సందర్శించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి:



**ఆత్మకూరు సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్):** గురుకుల పాఠశాలను, హాస్టల్, భోజనశాలను క్షుణ్ణంగా పరిశీలించిన మంత్రి ఆనం రామనారాయణ రెడ్డి,గురుకుల పాఠశాలలో కల్పిస్తున్న భోజన సౌకర్యాలు, వసతి, మరుగుదొడ్ల పరిశుభ్రత ను స్వయంగా విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. అంతేకాక వైద్య అధికారులను పిల్లల ఆరోగ్య పరిస్థితి, అడిగి తెలుసుకొని, జ్వరాలు రాకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, అంతేకాక పిల్లలకు పౌష్టికాహారం, ఆకుకూరలు,పాలు, కూడా యాడ్ చేసి ఇవ్వాలని, ఇప్పుడు మన ప్రభుత్వం విద్యారంగాన్ని విప్లవాత్మక సంస్కరణలతో ముందుకు తీసుకెళ్తూ, ప్రతి విద్యార్థికి కూడా నాణ్యమైన విద్య, భోజనం, విద్యాసామగ్రి అందించడమే ప్రధాన లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుంది చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో వైద్య అధికారులు, గురుకుల పాఠశాల సిబ్బంది, రెవిన్యూ అధికారులు,మున్సిపల్ అధికారులు మరియు కౌన్సిలర్లు, నాయకులు పాల్గొన్నారు.

# ఆఫీస్ స్పేస్‌లో రీట్స్‌దే హవా

526 మిలియన్ చదరపు అడుగులు సొంతం

విలువ రూ.4.5 లక్షల కోట్లు: వెస్టియన్ తాజా నివేదిక



దేశంలోని 7 ప్రధాన నగరాల్లో రియల్ ఎస్టేట్ ఇన్వెస్ట్‌మెంట్ ట్రస్ట్ (రీట్)లకు చెందిన ఆఫీస్ స్పేస్ 526 మిలియన్ చదరపు అడుగులుగా ఉన్నదని ప్రముఖ రియల్ ఎస్టేట్ కన్సల్టెంట్ వెస్టియన్ మంగళవారం తెలిపింది. 'రీట్స్: రీషేపింగ్ ఇండియాస్ కమర్షియల్ స్పేస్' పేరిట విడుదల చేసిన నివేదికలో ఈ మేరకు వెల్లడించింది. ఈ స్టాక్ విలువ దాదాపు రూ.5 లక్షల కోట్లుగా ప్రకటించింది. హైదరాబాద్, ఢిల్లీ-ఎన్‌సీఆర్, ముంబై, బెంగళూరు, చెన్నై, పుణె, కోల్‌కతా నగరాల్లో మొత్తం 884.1 మిలియన్ చదరపు అడుగుల గ్రేడ్-ఏ కార్యాలయ స్థలాలున్నాయని వెస్టియన్ డాటా చెప్తున్నది. ఇందులో రీట్స్‌కు చెందినదే 526.3 మిలియన్ చదరపు అడుగులని, దీని విలువ రూ.4.5 లక్షల కోట్లు అని స్పష్టం చేసింది. దీనిలో స్టాక్ మార్కెట్లలో నమోదైన రీట్స్‌ల్లో మూడింటికి చెందినదే 110.7 మిలియన్ చదరపు అడుగులుగా ఉందని వివరించింది. హైదరాబాద్ టాప్ ఆయా నగరాలపరంగా చూస్తే.. హైదరాబాద్‌లోని మొత్తం ఆఫీస్ స్పేస్‌లో దాదాపు 74 శాతం రీట్స్ ఆధ్వర్యంలోని ఆఫీస్ స్పేసే కావడం గమనార్హం. అలాగే ముంబై, పుణెల్లోగల ఆఫీస్ స్పేస్‌లో రీట్స్‌కు చెందినదే 50 శాతం. అయితే ఈ విషయంలో 24 శాతంతో కోల్‌కతా ఆఖర్లో ఉన్నట్టు వెస్టియన్ తెలియజేసింది. ఇక ఈ ఏడు ప్రధాన నగరాల్లో రీట్స్‌కున్న ఆఫీస్ స్పేస్‌లో 60 శాతానికిపైగా హైదరాబాద్, బెంగళూరు, చెన్నై, ఢిల్లీ-ఎన్‌సీఆర్‌లలోనే ఉన్నది. ఇదిలావుంటే భారతీయ రీట్ సంస్థల్లో 4 మాత్రమే స్టాక్ మార్కెట్లలో నమోదయ్యాయని, వీటి ఆధ్వర్యంలో అటు రిటైల్, ఇటు ఆఫీస్ మార్కెట్లలోని స్పేస్ 125 మిలియన్ చదరపు అడుగులని వెస్టియన్ ఈ సందర్భంగా తెలిపింది.

# 17 కోట్లకు విమాన ప్రయాణికులు!

ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో చేరుకునే అవకాశం: ఇక్రా అంచనా



దేశీయంగా విమానాలు ఎక్కేవారి సంఖ్య రోజురోజుకు పెరుగుతున్నారు. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం ముగిసేనాటికి దేశీయ విమాన ప్రయాణికుల సంఖ్య 7 శాతం నుంచి 10 శాతం వృద్ధితో 16.4 కోట్ల నుంచి 17 కోట్లకు చేరుకునే అవకాశం ఉన్నదని దేశీయ రేటింగ్ ఏజెన్సీ ఇక్రా అంచనావేస్తున్నది. అలాగే విమానయాన సంస్థల నష్టాలు కూడా రూ.2-3 వేల కోట్ల స్థాయిలో ఉంటాయని వెల్లడించింది. 2024-25 ఆర్థిక సంవత్సరం తొలి ఆరు నెలల్లో విమాన ప్రయాణికులు 5.3 శాతం ఎగబాకి 7.93 కోట్లకు చేరుకున్నారు. అలాగే అంతర్జాతీయ ప్రయాణికులు 16.2 శాతం చొప్పున అధికమయ్యారు.

**ఆశాజనకం విమాన రంగం**

దేశీయ విమానయాన రంగంపై ఇక్రా ఆశాజనక వృద్ధిరేటును ప్రకటించింది. దేశీయ, అంతర్జాతీయ ప్రయాణికుల సంఖ్య పెరుగుతుండటంతో వచ్చే ఏడాది ఈ రంగం నిలకడైన వృద్ధిని నమోదు చేసుకోనున్నదని పేర్కొంది. ఇక్రా సీనియర్ వైస్ ప్రెసిడెంట్ కింజల్ షా మాట్లాడుతూ..ప్రస్తుత, వచ్చే ఆర్థిక సంవత్సరాల్లో విమానయాన రంగం రూ.2 వేల కోట్ల నుంచి రూ.3 వేల కోట్ల స్థాయిలో నష్టాలను నమోదు చేసుకోవచ్చునని పేర్కొన్నారు. అధిక ఇంధన ధరలతో ఇబ్బందులు పడిన విమానయాన సంస్థలు గడిచిన రెండేండ్లగా ధరలు తగ్గడంతో లాభాలు మెరుగుపరుచుకుంటున్నాయని, మరోవైపు నిర్వహణ ఖర్చులు తగ్గించుకోవడానికి అధికప్రాధాన్యతనిస్తున్నాయన్నారు. ఈ ఏడాది తొలి ఎనిమిది నెలల్లో కిలో లీటర్ విమాన ఇంధన ధరలు 6.8 శాతం తగ్గి రూ.96,192గా నమోదయ్యాయి. మొత్తం నిర్వహణ ఖర్చుల్లో ఇంధనకోసం పెట్టే ఖర్చు 30 శాతం నుంచి 40 శాతంగా ఉంటుండగా, మరో నిర్వహణ ఖర్చులు 35-50 శాతం స్థాయిలో ఉంటున్నాయని తెలిపింది. వీటిలో విమానాల నిర్వహణ, చమురు, ఇంజిన్ మెంటనెన్స్ కూడా ఉన్నాయి.

# యు.కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలకు దాతల విరాళం









**డోన్ ప్రతినిధి, సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్) :** డోన్ వివేకానంద సేవా సమితి సౌజన్యంతో మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల , యు. కొత్తపల్లి పాఠశాలకు దాదాపు 25 వేల విలువగల వస్తువుల వితరణ కార్యక్రమం నిర్వహించారు. డోన్ వివేకానంద స్వామి సేవా సమితి ఆధ్వర్యంలో మంగళవారం సమితి కార్యవర్గ సభ్యుడు కొత్తపల్లి శ్రీనివాసులు సౌజన్యంతో 17,000/-రూపాయలు విలువ గల మైక్ సెట్ మరియు వివేకా నందా సేవా సమితి కార్యవర్గ సభ్యుల విరాళ%శీ%తో 6,500/-రూపాయలు విలువ గల ఆటవస్తువులు ఉదయం ప్రార్థన సమయంలో యు.కొత్తపల్లి ప్రాథమిక పాఠశాలకు అందజేశారు. ఈ కార్యక్రమం డోన్ మండల విద్యాశాఖ అధికారి ప్రభాకర్ గారి అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వివేకానంద స్వామి సేవా సమితి ఫౌండర్ మలిశెట్టి జగన్ మోహన్, ప్రధాన కార్యదర్శి జొన్నలగడ్డ శ్రీనివాసులు శెట్టి, ఉపాధ్యక్షులు గంగిరెడ్డి, దలవాయి కుల్లాయప్ప, టీచర్ శ్రీనివాస కుమార్, దాత కొత్తపల్లి శ్రీనివాసులు, మరియు మహిళా సభ్యులు, గ్రామ సర్పంచ్ విద్య, ఇన్నర్ వీల్ క్లబ్ మాజీ అధ్యక్షులు మలిశెట్టి శారదా దేవి, ఆర్యవైశ్య వాసవి మహిళా మండలి ఉపాధ్యక్షులు జొన్నలగడ్డ మాధవి, హెడ్ మాస్టర్ వై. చంద్రశేఖర్ రెడ్డి మరియు ఉపాధ్యాయ బృందం పాల్గొన్నారు. ఈ సందర్భముగా మహిళా సభ్యులకు, మండల విద్యాశాఖ అధికారికి ఉపాధ్యాయ బృందం సన్మానం చేశారు.

# నేను చేయగలను



**సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్) :**ప్రతి మనిషికి నేను చేయగలను అనే సత్తా విశ్వాసమే మనిషిని విజయతీరాలకు చేరుస్తుంది పలానా పనిచేయడానికి నేను పనికిరాను అనేది మనసుకు రానీయవద్దు నేను సమర్థుణ్ని కాదు అందుకు తగిన అర్హతలు అనుభవం నాకు లేవు అవసరమైన నైపుణ్యాలు నాకు లేవు అని చాలామంది పనిచేయడానికి ముందుకు రారు భయంతో పని నుండి వైదొలుగుతారు మనకు మనమే అసమర్థులమని ఒప్పుకోవద్దు పని చేసే ముందు సాకులు వెతుకద్దుపని ప్రారంభిస్తేనే అనుభవం వస్తుంది ఉద్యోగాలు ఇచ్చేటప్పుడు అనుభవం ఎంత అని అడుగుతారు పని ఇస్తేనే కదా అనుభవం వచ్చేది ఉపాధి మార్కెట్లో అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యతజి అని ప్రకటిస్తారు అనుభవం లేదని ఉద్యోగం కోసం ప్రయత్నించడం మానుకోవద్దుజిఏపనైనా నేర్చుకోవాలంటే ఆ పని చేయడమే ఉత్తమం అవకాశాలను అందుపుచ్చుకోవాలి చేసే పనిని అంకిత భావంతో చేయాలి మన సంతోషం మన తెలివితేటలపై ఆధారపడి ఉంటుంది మనం ఎంత ప్రశాంతంగా ఉంటే మన పని అంత ఉత్తమంగా ఉంటుంది వైఫల్యం నిరాశకు కారణం కాకూడదు కొత్త ప్రేరణకు పునాది కావాలి. సమయాన్ని సఫలం చేసుకున్న వారే విజయాలుగా మొదటి స్థానంలో నిలబడతారు నేదునూరి కనకయ్య ఇండిపెండెంట్ జర్నలిస్టు కాలమిస్ట్ రచయిత అధ్యక్షులు తెలంగాణ ఎకనామిక్ ఫోరం కరీంనగర్9440245771

# నూతన బొగ్గు గనులను ప్రారంభించాలి

## ఏఐటీయూసీ కేంద్ర ఉపాధ్యక్షులు మిట్టపల్లి వెంకట్ స్వామి





**బెల్లంపల్లి సెప్టెంబర్ 16(అఖండ భూమి న్యూస్):** మంచిర్యాల జిల్లా బెల్లంపల్లి పట్టణంలో మంగళవారం స్టేషన్ లో గల జెండాను పట్టణ కార్యదర్శి ఆడెపు రాజమౌళి,శాంతిఖనిలో గల జెండాను ఆ శాఖ సీనియర్ కామ్రేడ్ పులిపాక స్వామి దాసు ఎర్రజెండాలను ఎగరవేసారు.ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాష్ట్ర కంట్రోల్ కమిషన్ కార్యదర్శి మిట్టపల్లి వెంకట్ స్వామి మాట్లాడుతూ... రాబోయే కాలంలో కమ్యూనిస్టు పార్టీ ప్రజాసంఘాల నాయకత్వంలో పోరాటాలకు పీడిత ప్రజలు సంసిద్ధం కావాలని ఈ సందర్భంగా విజ్ఞప్తి చేస్తూ ఒక విషయాన్ని మనం అర్థం చేసుకోవాలని,తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 1942 మే ఒకటో తారీకు పురుడు పోసుకున్న సింగరేణి కాలరీస్ వర్కర్స్ యూనియన్ 130 సంవత్సరాల చరిత్రలో ఈ సింగరేణి కంపెనీ తెలంగాణకు సిరుల బంగారంగా కొనసాగుతున్న ఈ కంపెనీని ఒక రెండు రోజుల క్రితం సి అండ్ ఎండి సింగరేణి మనుగడ ప్రశ్నార్థకమవుతుంది.బెల్లంపల్లి మందమరి ఆర్ జి త్రీ నిర్వీర్యం అవుతాయి ఎత్తివేస్తాం ప్రకటించడానికి భారత కమ్యూనిస్టు పార్టీగా సింగరేణి కాలేరేస్ వర్కర్స్ యూనియన్ ఏఐటీయూసీగా మేము దీన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.

1) **68డీప్ బోయపల్లె షాఫ్ట్ బ్లాక్ 1**
2) **క్రాస్ ఇంక్లైన్ 24 డీప్ షాఫ్ట్ బ్లాక్ 2,**
3) **ఎంపీ 2 షాఫ్ట్ బ్లాక్ 3,**
4) **నంబర్ టు ఇంక్లైన్ 65 డీప్ 85 డీప్ షాఫ్ట్ బ్లాక్,4**
5) **శాంతి గని టు సాఫ్ట్ బ్లాక్ 5**

**మొత్తంగా అందులోంచి ఒక 50% ఏ కోల్ తీయడం జరిగిందని ఇంకో 50% కోల్ అలాగే మిగిలిపోయి ఉందని**

మొత్తంగా 1200 మిలియన్ టన్నుల బొగ్గు ఉత్పత్తి ఇక్కడ ఉందని అలాగే 1996 సంవత్సరంలో సుప్రీంకోర్టు పెద్ద పట్టణాలను నిర్వీర్యం చేయొద్దు ఓసీలు చేయకూడదని తీర్పునిచ్చింది,కనుక సింగరేణి యాజమాన్యం రాష్ట్ర ప్రభుత్వం కొత్త బొగ్గు బావులను ప్రారంభించి స్థానికులకు మళ్లీ ఉద్యోగ అవకాశాలు కల్పించాలని వారు డిమాండ్ చేసారు.రాష్ట్ర సమితి సభ్యురాలు బొల్లంపూర్ణిమ మాట్లాడుతూ.. తెలంగాణ రైతన్న సాయుధ పోరాటంలో ఆనాటి అమరులు వారి త్యాగాల వల్లనే ఈరోజు మనం స్వేచ్ఛ జీవితం కొనసాగిస్తున్నామని నిరంకుశ నైజాం పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేసి తెలంగాణను విముక్తి చేసింది కేవలం కమ్యూనిస్టు పార్టీ అని వారన్నారు జిల్లా కార్యవర్గ సభ్యులు చిప్ప నరసయ్య మాట్లాడుతూ..ఈనెల 11 నుంచి 17 వరకు జరిగే తెలంగాణ రైతంగ సాయుధ పోరాటంలో భాగంగా ఈనెల 17వ తారీఖున హైదరాబాదులో రావినారాయణరెడ్డి భవన్లో ముగింపు సభలో ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనాల్సిందిగా వారు కోరినారు బెల్లంపల్లి పట్టణ సహాయ కార్యదర్శి బొల్లం తిలక్ అంబేద్కర్ మాట్లాడుతూ ఆనాటి తెలంగాణ రైతన్న సాయుధ పోరాట అమరుల ఆశయాలను నేటి తరం కమ్యూనిస్టులు సామాజిక ఉద్యమకారులు స్ఫూర్తిదాయకంగా తీసుకొని పోరాటాల నిర్మాణంలో ముందు వరుసలో ఉండాల్సిందిగా వారు కోరారు.ఈ కార్యక్రమంలో బెల్లంపల్లి మండల కార్యదర్శి బొంతల లక్ష్మీనారాయణ,ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్షులు కొంకుల రాజేష్,బికేఎంయు జాతీయ కౌన్సిల్ సభ్యులు అక్కెపల్లి బాపు,జిల్లా కార్యదర్శి గుండా చంద్రమాణిక్యం,డిహెచ్ పిఎస్ జిల్లా అధ్యక్షులు డిఆర్ శ్రీధర్,ఏఐకేఎస్ జిల్లా అధ్యక్షులు మేకల రాజేశం,ఎన్ఎఫ్ఐ డబ్ల్యు జిల్లా అధ్యక్షులు బొల్లం సోని, మహిళా సమైక్య సీనియర్ నాయకురాలు గుండా సరోజ,జిల్లా కౌన్సిల్ సభ్యులు రత్నం రాజం,పట్టణ కౌన్సిల్ సభ్యులు బొంకూరి రామచందర్, బియ్యాల ఉపేందర్,బియ్యాల భవాని,గోలేటి రాయలింగు,సీనియర్ నాయకులు జూపాక కొమరయ్య, నాయకులు మహేందర్ రెడ్డి,ఉప్పులేటి శంకర్,తదితరులు పాల్గొన్నారు...

# అత్యాధునిక బ్యాటరీల తయారీ వాహనాల విద్యుద్ధీకరణపై ఐఐటీలతో హ్యుండాయ్ పార్టనర్ షిప్




పర్యావరణ పరిరక్షణ, పెట్రోల్ లేదా డీజిల్ స్థానే వాహనాలు నడిచేందుకు అవసరమైన ప్రత్యామ్నాయ ఇంధన వనరులపైనే అందరూ దృష్టిని కేంద్రీకరించారు. ఎలక్ట్రిక్, సీఎన్జీతోపాటు హైబ్రీడ్ మోడల్ వాహనాల తయారీకి ఆటోమొబైల్ సంస్థలు మొగ్గు చూపుతున్నాయి. ఈ క్రమంలో ఎలక్ట్రిక్ కార్లలో వాడే బ్యాటరీలు, వాహనాల విద్యుద్ధీకరణ రంగాల్లో సహకారాత్మక పరిశోధనా వ్యవస్థ రూపకల్పన కోసం దేశంలోని మూడు ఐఐటీలతో భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకున్నట్లు హ్యుండాయ్ మోటార్ గ్రూప్ తెలిపింది. ఇందుకోసం వచ్చే ఐదేండ్లలో 70 లక్షల డాలర్ల పెట్టుబడులు పెట్టనున్నది. బహుళ సెగ్మెంట్ల మొబిలిటీ వాహనాలు తయారు చేస్తున్న హ్యుండాయ్ మోటార్ గ్రూప్ ఈ మేరకు ఐఐటీ ఢిల్లీ, ఐఐటీ బాంబే, ఐఐటీ మద్రాస్ సంస్థలతో ఈ భాగస్వామ్య ఒప్పందం కుదుర్చుకున్నది. 2025-2029 మధ్య 70 లక్షల డాలర్ల పెట్టుబడులు పెట్టాలన్నది హ్యుండాయ్ మోటార్ గ్రూప్ సంకల్పం. ఈ సహకార భాగస్వామ్య ఒప్పందంలో భాగంగా ఢిల్లీ ఐఐటీలో 'హ్యుండాయ్ సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ (హెచ్‌ఓఈ)' ఏర్పాటు చేస్తుంది. హ్యుండాయ్ మోటార్ గ్రూప్ నుంచి 'హెచ్‌ఓఈ' స్పాన్సర్ షిప్ లు తీసుకొస్తుంది. భారత్ మార్కెట్‌కనుగుణంగా తయారు చేసే వాహనాల్లో అత్యాధునిక బ్యాటరీలు, విద్యుద్ధీకరణ వ్యవస్థల రూపకల్పనే 'హెచ్‌ఓఈ' ప్రధాన లక్ష్యంగా ఉంది. హ్యుండాయ్ భారత్‌లో ప్రతిభావంతులైన నిపుణులతో కూడిన నెట్ వర్క్ ఏర్పాటు చేస్తుంది. ఈ ఒప్పందంలో భాగంగా దక్షిణ కొరియా, భారత్ మధ్య బ్యాటరీల తయారీకి సాంకేతికతతోపాటు నిపుణుల బదిలీకి చర్యలు తీసుకుంటుందని హ్యుండాయ్ ఆర్ అండ్ డీ ప్లానింగ్, కోఆర్డినేషన్ సెంటర్ హెడ్ నక్సప్ సంగ్ తెలిపారు. ఈ భాగస్వామ్యాలతో భారత్‌లో తన వ్యాపార లావాదేవీలను విస్తరించాలని హ్యుండాయ్ మోటార్ గ్రూప్ భావిస్తున్నది. మొబిలిటీ, స్టీల్, నిర్మాణ రంగం, లాజిస్టిక్, ఫైనాన్స్, ఐటీ, సర్వీస్ రంగాల్లో హ్యుండాయ్ మోటార్ గ్రూప్ సేవలందిస్తున్నది.

# శవ రాజకీయాలు చేసేది వైసిపి ప్రభుత్వమే.... టిడిపి

**వెల్దుర్తి సెప్టెంబర్ 16 (అఖండ భూమి న్యూస్) :** మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నుండి పత్తికొండ ఎమ్మెల్యే కంగాటి శ్రీదేవమ్మ వరకు శవ రాజకీయాలు చేస్తున్నది వైసిపి పార్టీ నాయకులే అని వెల్దుర్తి టిడిపి నాయకులు ముక్తకంఠంతో ఖండించారు. మంగళవారం స్థానిక శంకర్ రెడ్డి టిడిపి కార్యాలయం నందు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైసిపి పార్టీ నాయకులకు పని పాటలు లేని రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. టిడిపి ప్రభుత్వం వచ్చాక ఒకవైపు ప్రజా సంక్షేమం మరొకవైపు అభివృద్ధి రెండు కళ్లుగా అభివృద్ధి పయనంలో నడిపిస్తున్న ఘనత టిడిపి పార్టీకే దక్కుతుందన్నారు. లేనిపోని అబాండాలు వేసి టిడిపి పార్టీ పై బురదజల్లే రాజకీయ వ్యవహారాలను మానుకోవాలని హెచ్చరించారు. ఎక్కడికి వెళ్లినా ప్రజలు టిడిపి ప్రభుత్వంలో సుఖసంతోషాలతో జీవిస్తున్నారని అన్నారు. గడిచిన సంవత్సర కాలంలోనే హామీ ఇచ్చిన సంక్షేమ పథకాలన్నీ అమలుపరిచిన చంద్రబాబు నాయుడు ప్రభుత్వానికి ప్రజలు జై కొడుతున్నారని తెలిపారు. మీ ప్రభుత్వంలో ప్రజలకు చేసింది ఏమీ లేదని అన్నారు. టిడిపి నాయకులను, ప్రభుత్వాన్ని విమర్శించే హక్కు లేదన్నారు. ఈ సమావేశంలో వెల్దుర్తి సింగిల్ విండో చైర్మన్ బొమ్మన రమాకాంతారెడ్డి, టిడిపి మండల అధ్యక్షులు టి బలరాం గౌడ్, టిడిపి యూత్ నాయకులు పుల్లగుమ్మి వెంకటేశ్వరరెడ్డి, టిడిపి నాయకులు రామళ్లకోట రామకృష్ణ ఆచారి, టిడిపి నాయకులు రామచంద్ర నాయుడు తదితరులు పాల్గొన్నారు.



# ఇది గమనించారా..! బంగారం ధర మళ్లీ పెరిగింది తులం ఎంతంటే

తగ్గిందనుకున్న బంగారం ధర.. మళ్లీ భారీగా పెరగడం మొదలుపెట్టింది. నిన్నటితో పోలిస్తే దేశీయంగా బంగారం ధరల్లో హెచ్చుతగ్గులు కనిపిస్తున్నాయి. 24 క్యారెట్ల బంగారం ధర రూ. 430 మేరకు పెరగగా.. 22 క్యారెట్ల గోల్డ్ రేట్ రూ. 400 మేరకు ఎగబాకింది. మరి దేశంలోని ప్రధాన నగరాల్లో బంగారం ధరలు ఎలా ఉన్నాయో ఇప్పుడు తెలుసుకుందామా. ఢిల్లీ బులియన్ మార్కెట్‌లో 24 క్యారెట్ల పది గ్రాముల బంగారం ధర రూ. 77,940కు చేరుకుంది. అలాగే 22 క్యారెట్ల బంగారం ధర రూ. 71,460గా ఉంది. ఇక హైదరాబాద్‌తో పాటు కోల్‌కతా, చెన్నై, బెంగళూరు, ముంబై, కేరళలో 22 క్యారెట్ల 10 గ్రాముల బంగారం ధర రూ. 71,310గా ఉండగా.. 24 క్యారెట్ల 10 గ్రాముల గోల్డ్ రేటు రూ. 77,790గా కొనసాగుతోంది.

**వెండి ధరలు ఇలా..**

బంగారం ధరలు తగ్గినట్టే తగ్గి.. మళ్లీ పెరుగుతుంటే.. వెండి ధరలు మాత్రం తగ్గుముఖం పట్టాయి. గడిచిన రెండు రోజుల్లో సుమారు రూ. 600 మేరకు తగ్గాయి వెండి ధరలు. నిన్న స్థిరంగా కొనసాగిన వెండి ధర.. ఇవాళ రూ. 100 మేరకు తగ్గింది. ఢిల్లీ, కోల్‌కతా, బెంగళూరు, ముంబైలో కిలో వెండి రూ. 90,900గా ఉంది. అలాగే హైదరాబాద్, విశాఖపట్నం, విజయవాడలో కిలో వెండి రూ. 99,400 కాగా, కేరళ, చెన్నైలో కూడా కిలో వెండి రూ. 99,400గా కొనసాగుతోంది. కాగా, ఈ ధరలు బుధవారం ఉదయం ఆరు గంటలకు నమోదైనవిగా గమనించగలరు. బంగారం కొనే ముందు ఒకసారి ధరలు చెక్ చేసుకోవడం బెటర్. ఇక లేటెస్ట్ బంగారం ధరలను తెలుసుకోవడానికి, మీరు 8955664433కు మిస్డ్ కాల్ ఇవ్వవచ్చు.



Editor, Printed, Published and Owned by"MASAPOGU ESWARAIAH ,"H.No - 77/1361-E-2-2-E, Faruk Nagar, (Srinivasa Nagar), Aditya Nagar, Kallur Estate, Kallur(M), Kurnool Dist-518003, Andhra Pradesh, R N I , APTEL 2 0 2 2 / 8 4 0 4 2"Printed at SK PUBLICATIONS, S.NO-46-683-A, BUDHAWARA PETA, KURNOOL DIST-518002, AP. E-mail : akhandabhoomitelugudaily@gmail.com, Cell : +91 9440912389, 9490315559